

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Nineteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 28th June, 1967.

The House met at Half past Eight of Clock.

[*Mr. Speaker in the Chair*]

ORAL ANSWERS TO QUESTIONS.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, తమరు వచ్చే ముందు 'Hon. Speaker' అని యెనౌన్సు చేస్తున్నారు. కాని పార్లమెంటులో 'Hon. Members, Hon. Speaker is coming' అని అనౌన్సు చేస్తారట. ముందు గౌరవ సభ్యులను పిలిచి స్పీకరు గారు వస్తున్నారని తెలియజేస్తారట. ఆ పద్ధతి అనుసరిస్తే బాగుంటుందేమో ఆలోచించవలసినదని నా మనవి.

EXPORT OF COMMERCIAL CROPS

101—

* 501 Q.—Sri N. Penchaliah (Kodur) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

whether the Government propose to impress upon the Central Government and see that facilities are provided to export commercial crops like plantains, mangoes, mosambies, citrons, turmeric and onions to foreign countries (after corresponding with those countries) and also arrange for expeditious transport and cold storage to prevent them from being spoiled, so that the ryots may get a remunerative price for their produce ?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy) :— Yes, Sir.

Action is being taken.

(శ్రీ) బి. సత్యనభావతి (రాజంపేట):— ఇందులో మామిడి పండ్లు, బత్తాయి పండ్లు చాలా నాశనం అవుతున్నాయి. వాటి ప్రిజర్వేషను కోసము

యేమి యాక్షన్ తీసుకున్నారో ఒక్కొక్క అంశమును చెప్పవలసినదని కోరుతున్నాను.

శ్రీ పి తిమ్మారెడ్డి:— మామిడికాయలు కొన్నిపంపినారు. లండనులో డిమాండు ఉన్నది. కాని అవి పెరిషబులు అయినందు వల్లనూ, యెయిరు కండిషన్డు షిప్పు పెాళాల్లు తయారుకాలేనందు వల్లనూ ప్లేయినులో పంపవలసి ఉన్నది. ప్లేయిను ఫ్రెయిటు చాలా యెక్కువగా ఉంది ఇప్పుడు చేయడానికి వీలుండదు. యెయిరిండియా వారిని అడిగితే తక్కువ రేట్లకు పంపడానికి పాధ్యము కాదని అన్నారు.

అరటి పండ్లు కడప జిల్లాలో రాజంపేటలో పండడానికి సూటబులైనవి ఉన్నాయి. దానికి మార్కెటింగు బోర్డు ఒకటి ఉన్నది. అది మొత్తం ఇండియాకు సంబంధించినది. వారు యిది మొట్ట మొదట చేస్తామన్నారు. దానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. మహారాష్ట్ర నుంచి యెక్కువగా జరిగింది. దానిలో సాధక బాధకాలు ఉన్నాయి. పండ్లు చెడిపోతే నష్టం ఎవరు భరించాలి, యెట్లా సర్దుబాటు చేసుకోవాలని బోర్డువారు అన్నారు

మోసంబీ పండుతుంది. కాని పండేది మన దేశానికే సరిపోతుందని అన్నారు.

ఇక నిట్రసు పండ్ల విషయం. మామూలు నిమ్మపండ్లకు పెద్ద డిమాండు లేదు. గజనిమ్మ పళ్లు, వాటిని లెమన్సు అంటారు లెమన్సుకి డిమాండు ఉంది. యెక్సుపోర్టబులు క్వాంటిటీ మన యేరియాలో దొరకటం లేదు.

పనుపు ఉంది. మిడిలీస్టులో మంచి డిమాండు ఉంది. స్పెయినెసు కమిటీ ఉంది. దీని విషయం వారు చూస్తున్నారు.

వారి ప్రశ్నలో తరువాత భాగానికి, హైదరాబాదు సిటీలో 600 టన్ను కెపాసిటీ యెయిరు కండిషను గోడౌన్సు నెట్రలు వేరు హౌసు వారు కట్టినారు. యెట్వాప్ చేయవలసి ఉన్నది. హైదరాబాదు మార్కెటు కమిటీ వారు 200 టన్ను కెపాసిటీ గోడౌను కడుతున్నారు.

శ్రీ ఆర్. మనోహర (దర్శి):— రావూరు, వెంకటగిరి ప్రాంతాలలో చేతకొలది మంచి నిమ్మకాయలు యెగుమతి సౌకర్యాలు లేక బాధపడుతున్నారు. వింజమూరు, పొదిలి ప్రాంతాలలో తమలపాకులకు ప్రసిద్ధి ఉన్నది. యెగుమతికి రెల్వే సౌకర్యాలులేక ఈణిస్తున్నాయి. తగిన ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఆకులు దీనిలో లేవు. మునుపు పాకిస్తానుల డిమాండు ఉంది. అంతేక వ్యవహారాలను బట్టి కొంత కాలం యెగుమతి తగ్గింది. తమలపాకులను నిమ్మకాయలను విదేశాలలో అనుకున్నంత గిరాకీలేదు. మన దేశంలోనే కొంచెం ప్రాపర్ డిస్ట్రిబ్యూషను చేస్తే వాళ్లరను ఇండియను కొమ్ములో గిరాకీ ఉంది. దానికి చేయవలసిన ప్రయత్నం చేస్తారు.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):— అధ్యక్షా, అరటిపళ్లు సోవియట్ యూనియనుకు చాలా కావాలని ఆ మధ్య ప్రకటితమైనది. సోవియట్ యూనియను ఆర్డరు చేసినదని కూడా చదివాము. మన మంత్రిగారు రైతుల మిత్రుడని చెప్పుకుంటారు. అరటి పళ్ల యెగుమతికి తగినంత శ్రద్ధ తీసుకుంటారా? ఆంధ్రలో ఉన్న పొటెన్షియలిటీ గురించి చెప్పగలరా?

శ్రీ పి. తిమ్మారెడ్డి — ఆంధ్ర దేశంనుండి ఉత్తర హిందూస్థానంకు చాలా పండ్లు పోతున్నవి. మన దేశంలో యెగుమతికి సంబంధించిన వరయిటీ కడప జిల్లాలో రాజంపేట తాలూకాలో ఉంది. దీనిగురించి ప్రయత్నం చేసినారు. కొంత పంపినారు. త్వరలోనే సోవియట్ రష్యాకి తక్కిన యూరోపియను దేశాలకి పంపే విషయం పరిశీలిస్తాము. In all European countries, including England, there is good demand for our Banana.

Sri G. Sivaiah (Puttur):— Is there any export of groundnut seeds and also cashewnuts from Andhra Pradesh to foreign countries and if so, what is the quantity?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— గ్రౌండునట్టుసీడు చాలా పోతుంది. గ్రౌండునట్టు కేకు పోతుంది. ఆయిలు ప్రోసెస్డు ఆయిలు పోతుంది. కాష్యూకూడామన రాష్ట్రం నుండి కేరళకుపోయి పోతుందో లేక డైరెక్టుగా పోతుందో తెలియదు.

శ్రీ టి. వి. రాజన్ (పలమనేర్):— ద్రాక్ష యెక్కువ పండుతున్నది. దానికి స్టోరేజి యేర్పాటుచేసే ప్రయత్నం ఉన్నదా? ఇతర దేశాలకు పంపడానికి ప్రయత్నం ఉన్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ద్రాక్ష కూడా పంపవచ్చు. It must be flown.

KEY VILLAGE CENTRES

102—

*481 Q.— Sri A. Eswara Reddi (Tirupathi):— Will the hon. Minister for Ariculture be pleased to state:

(a) the No. of Key village centres in Chittoor District;

(b) whether all the above centres are equipped with refrigerators; and

(c) the No. of Veterinary Dispensaries having refrigerators in Chittoor District?

Sri P. Thimma Reddy:—(a) Four, Sir.

(b) Yes.

(c) Two.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):— రెండు కీ సెంటర్సులో రెఫ్రిజిరేటర్సు లేనట్లు సమాధానం వల్ల తెలుస్తున్నది. ఆ రెండింటికి పెట్టకపోతే ఆ సెంటర్సు యొక్క ఉపయోగం యేమీ ఉండదని ప్రభుత్వం గమనించిందా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:— వాటి అన్నిటికి పెట్టినారు. I said the number of key village centres in Chittor district is four. For the question whether all the above centres are equipped with refrigerators, I said yes and the number of vetarinary dispensaries having refrigerators in Chittor District, I said two.

(శ్రీ) జి. లచ్చన్న: —వెటర్నరీడిస్పెన్సరీ లన్నిటికి రెఫ్రిజిరేటర్సు ఉన్నాయా.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:—ఉన్నాయి. రెండు వెటర్నరీ డిస్పెన్సరీసుకి ఉన్నాయి ఇవి కాక రెండు హాస్పిటల్స్‌కి కూడా రెఫ్రిజిరేటర్సు ఉన్నాయి.

GODOWNS

103—

* 694 Q.—Sri Dhanekula Narasimham (Udayagiri) :—Will the hon. Minister for Agriculture be pleased to state.

(a) the number of godowns functioning under the Andhra Pradesh State Warehousing Corporation by March, 1967; and

(b) the quantity of grains that can be stored in them ?

Sri P. Thimma Reddy :— (a) 37 main Warehouses and 162 branch warehouses.

(b) 85,156 Metric Tonnes.

Sri G. Sivayya:—Is the Government proposing to open a godown at Ariyanar project area which is known to be the grannery of Chittoor district, Sir ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:— అది నా నోటీసుకి రాలేదు. యేదయినా ప్రొపోజలు ఉంటే పరిశీలన చేయిస్తాను.

(శ్రీ) సి. వి. కె. రావు:—గవర్నమెంటుకట్టిన గాదెలక్రింద పందికొక్కులు యెన్ని ఉన్నాయో చెప్పగలరా ?

EXPORT OF GHEE

104—

* 692 Q.—Sri Dhanekula Narasimham:—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the quantity of ghee being exported to other States from our State;

(b) the number of laboratories established by the State Government for grading the ghee; and

(c) the quantity (in quintals) of ghee graded by the Government during 1966-67 ?

Sri P. Thimma Reddy :—(a) The quantity of ghee being exported to other States is estimated at 2,224 quintals per year.

(b) Three Laboratories at Muddanur (Cuddapah District) Vijayawada and Samalkot (East Godavari District) with two sub-stations at Giddalur (Kurnool District) and Tadpatri (Anantapur District.)

(c) 3,222 quintals.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తనపల్లి): — అధ్యక్షా, ఇదిబయటకు export చేయడానికి లేబొరేటరీస్‌లో పని జరుగుతున్నదా? లేక దానిలో పొర బాట్లు దిద్దడానికా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఆగ్‌మార్క్ [లేడింగ్ అంటారు. scientific గా, technical గా నేతిలో ఏమైనా కలిపారేమో చూసి, బాగావుంటే దానికి ఆగ్, మార్క్ వేస్తారు.

PROMOTION OF V. L. Ws. — S. E. Os.

105—

*390 Q.— Sri T. C. Rajan:— Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is any proposal with Government to promote V. L. Ws. as S. E Os. and S. E. Os. as B. D. Os;

(b) if so, the number of persons who got such promotions; and

(c) whether any woman S.E.Os. have been absorbed as B.D.Os. if so, how many?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy):—

(a) From V. L. Ws as S. E. O.s: Yes, Sir
From S. E. Os. as B. D. Os: Yes, Sir

(b) From Special Grade Village Level Workers as S. E. Os. 40
From S. E. Os.as B.D.O's 51

(c) Yes, Sir. Two Mukhya Sevikas were appointed as B.D.Os.

Sri G. Sivayya:—What is the policy of the Government in respect of promotion regarding V. L. Ws. and Extension Officers in Samithis ?

Sri T. Rama Swamy:—From V. L. Ws. they are promoted as S. E. Os. and S. E. Os are promoted as B. D. Os. Proportion also is given.

(శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—అధ్యక్షా, V.L.Ws, ని Group Executive Officers గా వేసే [పతిపాదన ఏమైన వున్నదా? వుంటే ఎప్పుడు అమలులోకి వస్తుంది?

(శ్రీ టి. రామస్వామి:—V. L. Ws. నే కాదు. Group Executive Officers ను appoint చేసే ఆలోచన వుంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి assistance promise చేసిన తరువాత appoint చేస్తాము. ఆ promise ఇంకారాలేదు.

ఒక గౌరవసభ్యుడు:—అధ్యక్షా. రెవెన్యూడిపార్టుమెంటు నుంచి జిల్లా పరిషత్తు సెక్రటరీస్‌గా తీసుకొంటున్నారు. తిరిగి వారు రెవెన్యూడిపార్టు మెంటుకు పోయినపుడు తహశీల్దార్సుగా వేస్తున్నారు. 4, 5 సంవత్సరాలు జిల్లా పరిషత్తులలో వుండి, ఆ రెవెన్యూలో తహశీల్దార్సుగా వేసేటప్పటికి జనరల్‌గా

సాధక బాధకాలు వస్తున్నవి. రెవెన్యూ నుంచి తీసుకోకూడదని ఏమైన ఆలోచన వున్నదా?

(శ్రీ టి. రామస్వామి:—అటువంటి ఆలోచన ఏమీలేదు. వారి డిపార్టుమెంటు ఈ ఉద్యోగులను తీసుకొన్నప్పుడు తిరిగి పంపివేస్తాము.

(శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ):-అధ్యక్షా, B. D. Os. posts చాల vacant గా వున్నవి. S. E. Os. నుంచి తీసుకోవాలని vacant గా వుంచారా. 6, 7 నెలల నుంచి pending గా వున్నవి. ఎంత తొందరలో fill up చేస్తారో చెప్పగలరా?

(శ్రీ టి. రామస్వామి:—తొందరగానే fill up చేయాలని ఆలోచనవుంది. D. P. I దగ్గర నుంచి, Director of Agriculture నుంచి proposals రాలేదు. వచ్చిన వెంటనే fill up చేస్తాము.

(శ్రీ ఎ. మాధవరావు(నెల్లూరు):—అధ్యక్షా, ఈ promotions merit మీద ఇస్తున్నారా? Seniority ని బట్టి ఇస్తున్నారా?

(శ్రీ టి. రామస్వామి:—Merit మీద, seniority మీద promotions ఇస్తున్నాము.

(శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, V.L.Ws. కి పని లేనప్పుడు merit ఎట్లా నిర్ణయిస్తారు?

(శ్రీ సి. ఎర్రన్న చెంచయ్య(మార్కాపూర్):—అధ్యక్షా, S E. Os. ని పబ్లిసిటీ డిపార్టుమెంటుకు తీసుకుంటున్నామని ప్రకటించారు. ఇప్పుడు S E Os. ని B D.O. గా promote చేసే పద్ధతి అవలంబిస్తున్నారా?

(శ్రీ టి. రామస్వామి:—ఆ డిపార్టుమెంటుకు వెళ్లే వరకు మామూలు రిక్రూట్ మెంటు పద్ధతి ప్రకారమే చేస్తాము. వెళ్లిన తరువాత అప్పుడు ఆలోచిస్తాము.

(శ్రీ బి. పెంచ. విజయకుమార్ రాజు (భీమవరం):-Information Department కు transfer చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతము త్రిశంకుస్వర్గములో వున్నారు. S.E.Os. ను పంచాయతీ సమితుల నుంచి తీసివేస్తారా. లేక వారిని B.D.Os. గా promote చేసి అందులోనే వుంచుతారా?

(శ్రీ టి. రామస్వామి:-E. S. O. గాని E. O. (education) గాని ఒకరిని వుంచి వున్న వారిని retrench చేద్దామని అనుకొన్నాము. తరువాత ఒక ప్రపోజలు వచ్చింది. వారిని Information Department కు తీసుకొంటాము అని చెప్పారు. వారికి ఇస్తామని చెప్పాము. వారికి transfer చేస్తాము.

(శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట):—అధ్యక్షా, ఇక్కడ Woman S. E. Os. ఉన్నాము. వీరిని ముఖ్య సేవికలు అంటారు. పంచాయతీ సమితులలో ఈ ముఖ్య సేవికలు వున్నారు కదా. వారి functions ఏమిటి?

(శ్రీ టి. రామస్వామి:—వారికి functions వున్నవి. woman welfare స్త్రీలు మంచి పద్ధతులలో పంట చేయడము, గృహాలంకరణ మొదలైనవి నేర్పు తారు.

(శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్):—అధ్యక్షా, B. D. Os. గా S E. Os. ను Extension Officers ను promote చేయడానికి ప్రభుత్వము ఏదైన నిర్ణయము తీసుకున్నదా? తీసుకొంటే ఇప్పుడు S. E. Os. Extension Officers గా వున్న వారిని B D Os గా promote చేశారా? లేకపోతే ఎంత కాలములో prom te చేస్తారు.

(శ్రీ టి. రామస్వామి:—ఇదివరకే answer చేశాను. Extension Officer నుంచి B. D. Os గా promotion అవుతున్నది. B. D.O. గా work చేస్తున్నారు.

(శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం):—అధ్యక్షా, పంచాయతీరాజ్ డిపార్టు మెంటులో పనిలేని వారికి పెచ్చు ప్రొమోషన్లు దొరుకుతున్నవి. అలాంటి పద్ధతి రద్దుచేసి పని చేస్తున్న వారికి ప్రొమోషనుయిచ్చి, పనిచేయని వారి తగ్గింపు చేయడానికి ప్రతిపాదన వున్నదా?

(శ్రీ టి. రామస్వామి:— అట్లా ఎప్పుడూ చేయరు. బాగా పనిచేసిన వారికే Promotion ఇస్తారు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నల్గొండ):— అధ్యక్షా V. L. W. s కి పని సరిగా లేదనేది అందరికి తెలిసిన విషయమే వారిని గ్రామపంచాయతీలకు executive officers గా వేసే ప్రతిపాదన ఏమైన వున్నదా?

(శ్రీ టి. రామస్వామి:— ప్రత్యేకముగా V. L. W.s ని వేసే ఆలోచన లేదు వారిని కూడా తీసుకొంటాము.

(శ్రీ కె. మునిస్వామి (సత్యవేడు):—అధ్యక్షా, రెవెన్యూ డిపార్టుమెంటు వచ్చి B. D. O గా పనిచేస్తున్నవారికి probation declare చేసి increments ఇస్తున్నారు. అగ్రికల్చర్, వెటరినరీ డిపార్టుమెంట్లునుంచి వచ్చినవారికి Probation declare చేయలేదు. ఇంక్రిమెంట్సు లేవు. 5.6 సంవత్సరాలనుంచి అదే జీతంలో వున్నారు, అది ఏమైన పరిశీలిస్తారా?

(శ్రీ టి. రామస్వామి:—ఇంక్రిమెంట్సు అందరికి ఇస్తున్నారు. ఇంక్రిమెంట్సు ఇవ్వలేదు అనేది సరికాదని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె గోవిందరావు:—అధ్యక్షా, ముఖ్యసేవికలగురించి ఏమి ఆలోచిస్తున్నారో చెబుతారా? వారిని వుంచుతారా? తీసివేస్తున్నారా?

(శ్రీ టి. రామస్వామి:—ఉంచుతాము.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ముఖ్య సేవికలను Information Department కు transfer చేస్తామని అంటున్నారు. ముఖ్య సేవికలు అంతా

Information Department కు వెళ్ళిన తరువాత మగవారిలోనే promote చేద్దామనే ఆలోచనతో promotion కి ఆలస్యము చేస్తున్నారా?

(శ్రీ) టి. రామస్వామి:—ముఖ్యసేవికలను Information Department కు ఇవ్వడంలేదు.

(శ్రీ) జి. సి. వెంకన్న (ఉరవకొండ):— అధ్యక్షా, పంచాయతీరాజ్‌లో బ్లాక్స్ 1st stage, 2nd stage అయిపోయిన తరువాత 3rd stage లో funds వుండవు. ఎక్కువ భాగము contribution ఇస్తేగాని పని జరిగే అవకాశము వుండదు కరువుకాటకాలకు గురిఅవుతున్న అనంతపురం కడపజిల్లాల్లో జీపులుతిరగడం జరుగుతోంది. బొత్తిగా పనిలేదు. అందువలన పరిశీలనచేసి ఇంత మంది V. L. W.S అవసరము అవుతోందో లేదో పరిశీలిస్తారా? Dry package scheme అనిపెట్టారు. వారికి పని ఏమిలేదు. వర్షాలు వస్తేగాని అటువంటి స్కీము వుండదు వాటి పని ఏమీలేదు. ఈ scheme fail అయినదని ప్రభుత్వానికి తెలుసునా?

(శ్రీ) టి. రామస్వామి:—Dry package scheme గురించి ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు(విజయవాడ- ఈస్ట్):—10% cut, as matter of economy services లో apply చేస్తున్నారుకదా. అది B. D O లకు కూడా వర్తిస్తుందా? వర్తిస్తే promotions రావటానికి అవకాశం వుందా?

(శ్రీ) టి. రామస్వామి:—10% cut అనేది ప్రతి ఒక్కరికి కాదు. ఇంచుమించు 10% cut వుండాలి కాని ప్రతి వారిలో 10% వుండనక్కరలేదు.

(శ్రీ) సి. వి. కె. రావు:—మంత్రిగారి ఊరిలో village level worker ని S. E. O గా promote చేశారా, చేయకపోతే ఎప్పుడు చేస్తారు?

(శ్రీ) టి. రామస్వామి:—అది నాకు తెలియదు. ప్రత్యేకప్రశ్న వేస్తేచెప్పుతాను.

(శ్రీ) సి. వి. కె. రావు:— ఆయనను ఉద్యోగంలో వుంచారాలేదా? లేకపోతే Information Department కు ఎప్పుడు పంపిస్తారు?

(No Answer)

(శ్రీ) సి. హెచ్. జంగారెడ్డి (పరకాల):— E. O లను మళ్ళీ సమితులలో నియమించినట్లు పత్రికలో వచ్చింది.

(శ్రీ) టి. రామస్వామి:—G. O ఇచ్చాము. సమితులలో తీసికొంటున్నాము.

FISHERIES CORPORATION

106—

*641 Q.— Sri Ch. Rajeswara Rao (Sircilla):— Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the State Government have proposed to set up a State Fisheries Corporation in Andhra Pradesh ;

(b) whether the Central Fisheries Corporation at Calcutta would collaborate with the State Corporation; and

(c) if so, what are the terms of such collaboration?

Sri T. Ramaswamy:— (a) The proposal has been deferred for the present.

(b) and (c):— Do not arise.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఎందువల్ల defer చేశారు?

(శ్రీ టి. రామస్వామి:— డిఫర్ చేయడానికి కారణం ఫిషరీస్ డిపార్టుమెంటు యొక్క కమ్మర్షియల్ యాక్టివిటి అంత ఎక్కువగా లేదు. Formation of corporation పర్చాటు చేయవలసినంత లేదు. కమ్మర్షియల్ యాక్టివిటీస్ పైదరాబాదు, విజయవాడలో కోపరేటివ్ ఎసెక్స్ సొసైటీలు చేస్తున్నాయి. ఇప్పుడు ఈ డిపార్టుమెంటు యాక్టివిటీస్ నుండి కొన్నితీసి ఇస్తే over heads ఎక్కువయి నష్టం రావచ్చు. తరువాత కోఆర్డినేటెడ్ డెవలప్ మెంటు కూడా వుండదనే ఉద్దేశంలో ఇప్పుడు డిఫర్ చేశాము.

Sri G. Sivayya —Will the Government consider the auctioning of fish in P.W.D. tanks to the villagers themselves for their benefit At present, in the public auction of fish, somebody comes from some other place and bids and sells elsewhere whereas the local people do not have fish to eat. I want to know whether the Government would consider the question of auction for the villagers themselves to utilise the fish in the locality?

(శ్రీ టి. రామస్వామి :— పబ్లిక్ ఆక్షన్ పెట్టినప్పుడు ఫలానావారే పాడాలి. మిగిలినవారు పాడకూడదని చెప్పడం సరైనది కాదు.

Sri G. Sivayya :—What about the right of the local people to eat fish?

(శ్రీ టి. రామస్వామి :— వారు కూడా కొనుక్కోవచ్చు.

(శ్రీ జి. లచ్చన్న :—కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్కీములు ఎజాన్డన్ చేశామన్నారు. ఆ స్కీములు ఏ stage కి వచ్చిన తరువాత చేశారు? దానికి ఎంత ఫైనాన్షియల్ కమిట్ మెంట్ వుంటుందనుకొన్నారు?

(శ్రీ టి. రామస్వామి :— ఎజాడన్ చేయలేదు. డిఫర్ చేశాము.

(శ్రీ జి. లచ్చన్న :— ఏ stage లో చేశారు.

(No answer)

ఒక గౌ. సభ్యుడు :—చేపలు లోకల్ కన్జప్షన్‌కు దొరకటం లేదు. Fish డబ్బువున్నవారికే కాని బీదవారికి దొరకటం లేదు.

(శ్రీ టి. రామస్వామి :—చేపల ఖరీదు పెరిగింది. దూరం export చేసి ఎక్కువడబ్బు రాబట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హైదరాబాదుకు తీసుకువస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది. అందుచేత ఇక్కడకు ఎక్కువగా తీసుకు వస్తూ వుండవచ్చు.

(శ్రీ) టి. నాగిరెడ్డి (అనంతపురం):—స్టేట్ ఫిషరీస్ ఒకటి ఏర్పాటు చేయాలని ఒక ప్రపోజల్ వుంది. దానినిప్పుడు డిఫర్ చేశామన్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంటులో సాధారణంగా ఒక ఫైల్ తీసి కొత్త కొత్త ఫైల్స్ పెట్టె పద్ధతిలోనే ఈ ఫిషరీస్ కార్పొరేషన్ ఫైల్ తీసి ఇంకో ఫైల్ ముందుకు వచ్చిందా? ఏ ఫైల్ ముందుకు రావాలని ఈ ఫైల్ వెనక్కు వెళ్లింది?

(శ్రీ) టి. రామస్వామి:—ఫిషరీస్ డిపార్టుమెంటులో ఒక ఫైల్ తీసి ఇంకో ఫైల్ పెట్టడంలేదు, మొదటి నుండి ఈ ఫైల్ వుంది. ఆలోచించి డిఫర్ చేస్తే మంచిదని అనుకొన్నారు.

(శ్రీ) టి. నాగిరెడ్డి:— నా ప్రశ్నకు, లచ్చన్నగారి ప్రశ్నకు సమాధానం రాలేదు. ఈ ఫైల్ తీసుకొన్నప్పుడు ఎంత ఖర్చు అవుతుందని గవర్నమెంటు అనుకొన్నది అని లచ్చన్నగారు ప్రశ్న వేశారు. నా ప్రశ్న ఈ ఐడియా తలకు ఎప్పుడు ఎక్కింది? ఎన్ని రోజులు దానిమీద ప్రొసీడ్ అయ్యారు? ఏ స్టేజికి వచ్చిన తరువాత డిఫర్ అయ్యారు?

(శ్రీ) టి. రామస్వామి:— ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఏమిటంటే— ఆధరైజ్డ్ షేర్ కాపిటల్ 75 లక్షలు వుండాలని, ఇస్యూడ్ కాపిటల్ 25 లక్షలు వుండాలని అనుకొన్నాము.

(శ్రీ) టి. నాగిరెడ్డి:— ఎప్పుడు అనుకొన్నారు? When did that idea at all occur on paper?

Sri T. Ramaswamy:— I will inform the date of proposal and date of deferring also.

(శ్రీ) కె. బుచ్చినాయుడు (కొవ్వూరు):— పంచాయతి సమితుల్లో గ్రామ పంచాయతీలలో కొన్ని చెరువులు గర్భవతి అయిన స్త్రీలకు చేపలు ఇవ్వడానికి రిజర్వ్ చేశారు. ఎంత మందికి చేపలు పంచిపెట్టారో చెప్పగలరా?

(శ్రీ) టి. రామస్వామి:— ఎప్లయిడ్ న్యూట్రిషన్ ప్రోగ్రాం క్రింద గర్భవతి అయిన స్త్రీలకు పంచిపెడతారు, ఎంతమందికి ఇచ్చారనేది వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

(శ్రీ) కె. బుచ్చినాయుడు:— నేను పంచాయతి బోర్డు ప్రసిడెంటుగా వున్నాను. మా గ్రామంలో ఒక చెరువు వుంది. ఇంతవరకు చేపలు ఇచ్చినట్లు లేదు.

(శ్రీ) టి. రామస్వామి:—వారి గ్రామం గురించి ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే చెబుతాను.

(శ్రీ) కొదరి సత్యనారాయణ (పొందూరు):— పంచాయతీలలో వున్న చెరువులను ఫిషరీస్ డిపార్టుమెంటుకు ఇస్తున్నారు. వ్యవసాయ సైడ్‌కు ముందు గానే వాటర్ రేసెస్ చేపలకు ఇస్తున్నారు, కనుక పంచాయతీలే వేలం వేసేటట్లు పంచాయతీలకే డబ్బు వచ్చేట్లు చూస్తారా?

(శ్రీ) టి. రామస్వామి :—చాలా వరకూ చెరువులు పంచాయతీల క్రిందనే వున్నాయి.

(శ్రీ) బి. లచ్చన్న :— ఈ స్కీమును ఏ స్టేజిలో డిఫర్ చేశారని నేను పదే పదే అడుగుతున్నా సమాధానం లేదు,

(శ్రీ) టి. రామస్వామి :— గవర్నమెంటు దగ్గరకు వచ్చిన తరువాత డిఫర్ చేయాలని ఆర్డర్ వేయడం జరిగింది.

(శ్రీ) చౌదరి సత్యనారాయణ :—ఎన్నో తీర్మానాలు చేసి గవర్నమెంటుకు పంపినా సమాధానం లేదు. అది ఫిషరీస్ డిపార్టుమెంట్ లేక్ చేయడంవల్ల వ్యవసాయానికి ఎన్నో ప్రతిబంధకాలు కలుగుతున్నాయి. కనుక చెరువులన్నీ పంచాయతీలకే దఖలు అయ్యేట్లు ఆర్డర్స్ పంపిస్తారా ?

(శ్రీ) టి. రామస్వామి :— ఏదైనా ఒక చెరువు క్రింద అడిగితే ఆలోచించి తప్పకుండా పంచాయితికి ఇవ్వడానికి ఆలోచిస్తాము.

Fisheries Harbour at Narasapur

107—

*56 (K) Q.— Sri R. Satyanarayana Raju [Put by Sri T. Nagi Reddy]:–Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the construction of Fisheries Harbour at Narasapur in West Godavary District has been sanctioned;

(b) if so, when; and

(c) when the work will be taken up?

Sri T. Ramaswamy:– (a) No, Sir,

(b) Does not arise.

(c) This will be taken up after the estimates are finalised and sanctioned by the Government of India.

Sri T. Nagi Reddy :— When did he ask for the estimates, Sir ? Are they under the state of estimating at all?

(శ్రీ) టి. రామస్వామి :— ఎస్టిమేట్సును అడిగాము.

(శ్రీ) టి. వాగిరెడ్డి :— ఎన్నాళ్లు అయింది ?

(శ్రీ) టి. రామస్వామి :—1966 జూలై నెలలో యన్. ఆర్. భక్త, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వచ్చి, లక్ష్మణేశ్వరం దగ్గర ఒక సైటు సెలక్టు చేశారు. తరువాత స్టేట్ పోర్టు ఆఫీసర్ను ఎస్టిమేట్సు తయారు చేయమని కోరడం జరిగింది.

Sri G. Siviah :— Will the hon. Minister be pleased to say what is meant by fisheries harbour ?

(No answer)

(శ్రీ) టి. వాగిరెడ్డి :—Dry land నుంచి వచ్చారు, wet land వారికిబాగా తెలుసును, అని అడిగాము చెప్పండి.

(శ్రీ) టి. రామస్వామి:—Fisheries harbour అంటే, పడవలలో తెచ్చిన fish ను land చేయడానికి fisheries harbour అంటారు.

(శ్రీ) విజయకుమార రాజు :—స్టేటిస్టిక్సు తీసుకొనే చేశారా? పశ్చిమ గోదావరి జిల్లాలో యింతకన్న ముఖ్యమైన ప్రదేశాలు ఉన్నాయి.

(శ్రీ) టి. రామస్వామి :—తీసుకొనే చేశాము. Government of India Fisheries Deputy Director వచ్చే సైటు సెలక్టు చేశారు.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—ఎంత ఖర్చు పెట్టారు?

(శ్రీ) టి. రామస్వామి :—పైలట్ ఆఫీసర్ను appoint చేశాము.

(శ్రీ) టి. నాగిరెడ్డి:—ఎంత ఖర్చు అయిందీఅని అడుగుతే, పైలట్ ఆఫీసర్ను అప్పాయింటు చేశామంటే ఎలాగ?

(శ్రీ) టి. రామస్వామి:—ఆ ఆఫీసరుకు అయ్యేజీతం తప్ప యితర ఖర్చులు ఏమీ లేవు.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—ఖర్చు చేయకపోతే ఏమి చేస్తున్నాడు?

(శ్రీ) టి. రామస్వామి :—ఆయన కావలసిన డేటా కలెక్టుచేస్తున్నాడు భూమి acquire చేస్తున్నాడు.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఆ ఆఫీసరుగారి జీతం ఎంత? ఆయనకు చేపలు తినడం వచ్చునా?

(శ్రీ) టి. రామస్వామి ;—ఆయన తినేది లేనిది నాకు తెలియదు. ఆయన Asst. Director of Fisheries.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్లు):—Estimates ఎప్పుడు వస్తుంది? 4th Five Year Plan ఆఖరులో అయినా వస్తుందిా

(శ్రీ) టి. రామస్వామి :—ఎంత త్వరలోవస్తే, అంత త్వరలో ప్రారంభం చేస్తాము.

Cold Storage Plant at Narasapur

108—

*56 (L) Q.— Sri R. Satyanarayana Raju [Put by Sri T. Nagi Reddy]:— Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether construction of cold storage plant at Narasapur, West Godavari District, has been sanctioned; and

(b) if so, when the work will be taken up?

Sri T. Ramaswamy:— (a) Yes, Sir,

(b) It is proposed to take up the work during 1967–68.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—Cold Storage Plant వచ్చిందా?

(శ్రీ టి. రామస్వామి:—ఇంకా రాలేదు. U.N.E.C E.F. మనకు free గా యిస్తామన్నారు. ఇంకా రాలేదు.

(శ్రీ జి. లచ్చన్న :—విశాఖపట్టణంలో Cold Storage Plant పని చేయడంలేదు. పనిచేసే ఏర్పాటు చేయిస్తారా ?

(శ్రీ టి. రామస్వామి:—ఇది నరసాపురం గురించి ప్రశ్న. వేరే ప్రశ్న వేస్తే దానిగురించి సమాధానం తెప్పిస్తాము.

(శ్రీ జి. లచ్చన్న:—పోనీ ఆ Plant ను నర్సాపురంలో పెట్టే ఏర్పాట్లు చేస్తారా ?

(శ్రీ టి. రామస్వామి:—ఆ Plant ను తేనక్కర్లేదండి. నరసాపురానికి UNECEF వారు present చేస్తున్నారు.

(శ్రీ టి. నాగిరెడ్డి:—Cold Storage Construction ప్రారంభం అయిందా? అంచనాలు తయారు చేశారు?

(శ్రీ టి. రామస్వామి:—Plant ఇంకా రాలేదు. Construction యింకా ప్రారంభంకాలేదు. Sketch కూడ రాలేదు. అదికూడ UNECEF దగ్గరినుంచే రావాలి.

MASTER-PLAN FOR FISHERIES IN KOLLERU LAKE

109—

*417 Q.— Sri Ch. Panduranga Rao [Put by Sri G. Latchanna] Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

whether the Government have accepted the master-plan for the development of inland fisheries in Kolleru lake?

Sri T. Ramaswamy:— The matter is under consideration of the Government.

(శ్రీ సి. వి. కె. రావు :—Master Plan అంటే వివరించి చెప్పగలరా ?

(No answer.)

(శ్రీ సి. హెచ్.పాండురంగారావు(కైకలూరు):కొల్లేరు సరస్సు 76 మైళ్ళు విశాలమైనది. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లావాసులు అందులో చేపలు పట్టుకొని జీవిస్తున్నారు. అందుచేత అక్కడ ఉన్న గ్రామాలను కలిపి సొసైటీలను ఏర్పాటుచేసి, గ్రాంటులు యిచ్చి ప్రోత్సహిస్తారా ?

(శ్రీ టి. రామస్వామి:—అదే Master Plan యొక్క ఉద్దేశ్యం. సొసైటీలు పెట్టి, వారి పరిస్థితులను చక్కబరచుటకే ఉద్దేశింపబడింది.

WATER SUPPLY TO MADANNAPETA

110—

*875 Q.— Sri Vasudeo Krishnaji Naik (Gagana Mahal):— Will the hon. Minister for Communications be pleased to state :

(a) what steps were taken on the joint application submitted by the residents of Madannapeta on 28-2-1964 to the Executive Engineer Water Works for augmentation of water supply to Madannapeta.

(b) is there any such proposal for laying a big main line upto Indira Sevasadan, by the Water Works authorities; and if so whether it will connect Madannapeta main line with it to improve the pressure of water supply; and

(c) how many residents of Madannapeta locality have asked for water supply to residential quarters and what steps have been taken to meet their demand?

The Minister for Communications (Sri J. V. Narsing Rao) :—

(a) The existing 2" Galavanized Iron pipe main is proposed to be replaced by a 4" hume pipe main.

(b) No, Sir, as the necessary improvements have already been made.

(c) None, Sir.

Sri C. V. K. Rao:–Sir, Can the Deputy Speaker put a question?

Mr, Speaker :—The moment he has become Deputy Speaker, does the hon. member mean to say he has forfeited all the rights? Sri. Naik may put any supplementary question if he so likes.

Sri Vasudeo Krishnaji Naik :— I have no supplementaries to put because since after tabling my question necessary implementation has been made.

(శ్రీ) చావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక institution కొరకు చాలా దూరంనుంచి main line వేసి నీరు తీసుకొని వస్తున్నారు. దాని ఖర్చు ప్రభుత్వం భరిస్తోందా? వారే భరిస్తున్నారా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—ఇందిరా సేవా సదన్ అక్కడ ఉంది అంతే. దానికొరకు main line వేయలేదు.

(శ్రీ) చావిలాల గోపాలకృష్ణయ్య :—అక్కడ ఉన్న గ్రామాలకు ఆ నీరు యిస్తారా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—ప్రత్యేకంగా వేయలేదు. ఒక point అక్కడ వుంది. ఆ point దగ్గరే ఇందిరా సేవా సదన్ ఉంది.

Leakages from Public Stand Pipes

111—

* 722 Q.—Sri K. Rajamallu (Chinnur):– Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether the Government are aware of the complaints brought to the notice of the Water Works Department from Public of the leakages from public stand pipes and the damages to the under ground pipes for immediate repairs before the water gets polluted;

(b) is it also a fact that waste of chlorinated water and the pools of polluted water percolating into the pipes was not attended to in spite of bringing to the notice of the city water works engineers; and

(c) if so, what are the reasons therefor?

Sri J. V. Narasing Rao:— (a) Yes, Sir.

(b) No, Sir. Small leakages are attended to immediately but the big leakages take some time.

(c) Does not arise in view of answer to (b) above.

డాక్టర్ టి. యస్. మూర్తి :—ఈ Problem యిక్కడేగాక వరంగల్ సిటీలోకూడ ఉంది. వరంగల్ సిటీలో గొతులు త్రవ్వి నీళ్లు తీసుకొంటున్నారు, అ Pipe Cocks తీసివేయడంవల్ల పైన ఉన్న నీళ్లు లోపలకుపోయి Pollute అయి infection spread అవుతున్నది. ఎంత ప్రయత్నించినా water supply సరిగా జరగడంలేదు. పూర్తి water supply జరుగుటకు, water pollute కాకుండా చేయుటకు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—వరంగల్లు గురించి ప్రత్యేక ప్రశ్నవేస్తే, దానికి సంబంధించిన మంత్రిగారు, సమాధానం చెబుతారు.

(శ్రీ) ఎ. మాధవరావు :—ఈ leakages construction లో లోపంవల్లనా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—అనేక కారణాలు ఉంటాయి. వేర్ అండ్ టేర్ ఒక కారణం. Public co-operation లేకపోవడం Public ఆ cock తీసి చేస్తూ ఉంటారు. ఇంకా ఆ civic sense ప్రజలలో పూర్తిగా రాలేదు. దాని వలన కూడ యిబ్బంది ఉంటుంది.

(శ్రీ) ఎ. మాధవరావు :—Constructionsజరిగిన వెంటనే ఏమైనా లోపాలు ఉన్నట్లు మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—రాలేదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—Water flow అయి పైప్పు చెడిపోయి, pollute అవుతున్నది, అన్నది ప్రధాన అంశం వుంది major issue polluted water Percolate అవుతున్నది. అడికాకుండా చేయాలి. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ప్రధాన విషయం.

(శ్రీ) జె. వి. నరసింగరావు :—వెంటనే అటువంటిది బాగు చేస్తూఉంటారు. సి. సి. రోడ్డు ఉన్నట్లయితే కొద్ది ఆలస్యం జరుగుతుంది, రోడ్డు త్రవ్వడంలో; తక్షణమే బాగుచేస్తున్నారు.

(శ్రీ) వి. విజయకుమారరాజు :—కుళాయిలలో పురుగులు వస్తూఉంటాయి. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—అలా రావడానికే అవకాశం లేదు.

(శ్రీ) ఎం. ఎ. రామచంద్రారెడ్డి (మెదక్) :—బేగంపేట లో కాలిటీలో కాలిమడ్డి వాటర్ వస్తున్నది. దానిగురించి తగు చర్య తీసుకొంటారా ?

(శ్రీ) జె. వి. నరసింగరావు :—ప్రత్యేకంగా ప్రశ్నవేస్తే purified water వచ్చేటట్లు చేస్తాము.

STARTING OF ONE UNIVERSITY FOR THE ENTIRE STATE

112—

* 55-(M) Sri Ch. Rajeswara Rao:— Will the hon. Minister for education be pleased to state :

(a) whether the Government consider to start one University to the entire state for purpose of affiliation and conducting examinations etc., so that there may not be any variations in the matter of examinations, marking system etc., as admissions to all the professional colleges etc., are done under one set of Rules; and

(b) if not, the reasons therefor?

The Minister for Education (Sri T. V. Raghavulu):— (a) & (b): In view of the different sets of rules in the matter of admissions, affiliation system etc. existing in the two different regions of the State, it is not possible to have one University in the entire State.

తెలంగాణాకు, తదితర ప్రాంతాలకు అడ్మిషన్సు విషయంలో దరఖాస్తు విషయంలో రూల్సు వేరువేరుగా ఉన్నాయి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మూడు యూనివర్సిటీలను కలపడానికి వీలులేకనా ? రూల్సులో ఎందువల్ల యిబ్బంది వచ్చింది ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—University Vice Chancellor, Chief Minister, Education Minister, ఆ తరువాత అనేకమంది ఈ విషయంలో ఆలోచిస్తున్నారు. affiliate చేసుకోడానికి ఒకే ఒక University గా వుండాలని అటువంటి proposals ను వారు ఆలోచిస్తున్నారు. మొత్తంమీద ఇది కుదరలేదు.

డాక్టర్ టి. యస్. మూర్తి :—Rules కు వ్యతిరేకంగా వున్నాయని మనవి చేస్తున్నారుకదా. University లో ఒకే ఒకటి పెట్టడానికి వీలువుంటుందా ? Text Books different లేకుండా? Tranafers వల్ల కష్టం పొతోంది. వాటన్నిటిని coordinate చెయ్యడానికి వీలువుంటుందా.

(శ్రీ) టి. వి. రాఘవులు :—అప్పుడప్పుడు వైస్ ఛాన్సులర్సు అందరూ కలసి సమావేశమైనప్పుడు అటువంటిది ఆలోచిస్తారండి. సాధ్యమైనంతవరకు అటువంటి కష్టం రాకుండా వుండేట్టు ఆలోచిస్తాం.

(శ్రీ) సి వి. కె. రావు :—మూడు Universites కలిపి ఒకే విధంగా వుంచితే rules అడ్డు వస్తున్నాయి అంటున్నారు. మళ్ళీ మూడు Universities కలపడానికి ఒక సమగ్రమైనటువంటిదిగా వుండే విధంగా Examination విధానం వుండాలని ఆట్లా జరపాలని అంటున్నారు. నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే మూడు Universities కలుపుదామని, నిజంగా ముగ్గురు Vice-Chancellors ను గవర్నమెంటు తమ యిష్టం వచ్చిన వాళ్ళను వెయ్యడానికి అవకాశం లేదని, కలపడానికి సాహసించడం లేదా అవి అడుగుతున్నాను. అది ఔనాకాదాఅని వారిప్రశ్న.

(శ్రీ) టి. వి. రాఘవులు :—కాదని.

(శ్రీ) ఎ. మాధవరావు :—ఒక University లో యింకొక University లో Valuation లో వాటిల్లో strict గా వున్నందువల్ల Marks variation వల్ల Medical Colleges, Engineering Colleges లో seatsవచ్చినప్పుడు యిబ్బంది ఔతుంది. ఆ విషయం మంత్రిగారికి తెలుసునా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—Valuation లో కొన్ని యిబ్బందులు ఉన్నా యన్నది యదార్థం.

(శ్రీ) మాధవరావు :—Venkateswara University, Andhra University Osmaniya University వేరుగా వున్నందువల్ల seats వచ్చేటప్పటికి మార్కు లలో తేడావల్ల seats రాకుండా వున్నందువల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలుసునా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—Seats విషయంలో యిబ్బంది రావడంలో Marks award చేసే system లో తప్పు వుందండి.

IMPLEMENTATION OF THE RECOMMENDATIONS OF THE KOTHARI COMMISSION

113—

* 467 Q.— Sarvasri Y. Venkata Rao (Vemur) and A. Bhagavanta Rao (Kuchinapudi):— will the hon. Minister for Education be pleased to state :

(a) whether the State Government has received the Kothari Commission Report; and

(b) if so, what are the recommendations of the Commission that were accepted by this Government for implementation?

Sri T. Raghavulu :—(a) It is presumed, the member is referring to the Education Commission Report 1964–66. Sir, .It has been received Sir.

(b) The State Government have taken steps and tenattive decisions on the recommendations of the Education Commission, 64–66 the recommendations have been communicated to the Government of India. The matter has still to be considered after the views of Government of India are know and after it is discussed by the Central Advisory Board of Educatoin. The views of the State Government are only tentative views and hence it is premature to consider them now.

(శ్రీ) కె. గోవింద రావు :—కోఠారి కమీషన్‌లో వున్నటువంటి Main recommendation చెప్పగలరా ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—It is a bulky Volume Sir. దాని recommendations :- (1) ఉపాధ్యాయ వృత్తిపట్ల గౌరవ ప్రపత్తులు పెంచడానికి. వారి వేతనాలు పెంచుటకు సంస్కరణలు, బోధనా స్థాయి పెంచడానికి కావలసిన సంస్కరణలు కొన్ని విద్యార్థికి ఉపాధ్యాయునికి వుండవలసిన సత్సంబంధాలు

పెంచడానికి ఏ ఏ చర్యలు తీసుకోవాలి అనే విషయాలు. జాతీయ స్థాయిలో మన విద్యకుగాను మన దేశంలో పునర్నిర్మాణ కార్యక్రమాల అవసరాలకు కావలసిన సమైక్యభావం పెంచడానికి, ఇటువంటివి వారు ఆలోచిస్తున్నారు.

(శ్రీ) ఎ భగవంతరావు:—రిపోర్టు కాపీ కాక పోయినా substance అయినా సభ్యులకు అందచేస్తారా ?

(శ్రీ) టి. వి. రాఘవులు:—ఆలోచిస్తాను.

Mr. Speaker:— He may do one thing.

Sri T. V. Raghavulu:—It is a valuable document, Sir. చాలా బాగుంది.

Mr. Speaker:— చాలా బాగుంది అంటే—Is it the getup or contents.

Sri T. V. Raghavulu:—Contents, Sir, సాహితీ విలువ వుందండి. సమగ్రమైన నివేదిక వుందండి.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు:—అధ్యక్షా, రాష్ట్రంలో దేశంలో ముఖ్యంగా బ్రతకలేక బడి పంతులు అనే నానుడిని మార్చడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ) టి. వి. రాఘవులు:—సాధ్యమైనంత వరకు ఉపాధ్యాయ వృత్తిని చాలా గౌరవ ప్రదమైన వృత్తిగా రూపొందించాలని ప్రభుత్వం చూస్తోంది,

(శ్రీ) టి. సి. రాజన్:— అధ్యక్షా, Valuable documents అని చెపుతున్నారు. ఆ recommendations ను ప్రభుత్వం అమలు జరపడానికి పూనుకుంటుందా ?

(శ్రీ) టి. వి. రాఘవులు:—అన్ని ఆలోచించే పంపించామండి. Govt. of India వారు—ఆర్థికంగా వుండేటటువంటి వ్యవహారంలో మనకు సహాయపడితే తప్ప—మన పరిస్థితి తమకు తెలుసునుగదా !

(శ్రీ) బి. నరసింహారెడ్డి (కొల్లాపూరు):—కొఠారి కమీషన్ నివేదికలో three language policy గురించి అది సరిగాలేదని అది మార్చాలని సూచించారు. దానికి ప్రతిగుణ్ నేస్, కేంద్ర విద్యా మంత్రిగారు కూడా భారమైంది అన్నారు. దానిపై ఆంధ్ర ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయానికి వచ్చిందా! వస్తే అమలు జరుపుతుందా? ఇది ముఖ్యమైన అంశం, దాని మీద ఆంధ్ర ప్రభుత్వం ఒక విధ్యం తీసుకుంటుందని ఆశిస్తున్నాం.

(శ్రీ) టి. వి. రాఘవులు:—Three languages కు సంబంధించినటువంటిది ఇటీవల డిల్లీలో విద్యా మంత్రుల సమావేశంలో చర్చకు వచ్చింది. దాన్ని గురించి ఏ రాష్ట్రం అభిప్రాయాలు వారు చెప్పారు. కానీ ఒకే ఒక ఏకగ్రీవమైనటువంటి తీర్మానం రూపొందించని కారణంచేత ఒక sub-Committee ని వేశారు. ఆ Sub-Committee ఈ విషయంలో ఆలోచిస్తోంది.

(శ్రీ) బి. నరసింహారెడ్డి :—నా ప్రశ్న అది కాదండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఏమిటని.

(శ్రీ) టి. వి. రాఘవులు :— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిది వరకటి ప్రభుత్వమునకు ఏ అభిప్రాయం వుందో దీని అభిప్రాయం అట్లాగే వుంటుంది.

(శ్రీ) జి. లచ్చన్న :—మంత్రిగారు కలవు యిస్తూ కొఠారి కమీషన్ recommendations చాలా యోగ్యమైనటువంటివి మంచివి, సమర్థనీయమైనవి అన్నారు. దాన్ని బట్టి వారి పిఛార్సులను అన్నింటిని మన ప్రభుత్వం బలపరుస్తుందా—కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లుగా భావించవచ్చునా ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—బలపరుస్తాం, బలపరుస్తూనే వ్రాశాం.

(శ్రీ) సి. జంగారెడ్డి :—అధ్యక్షా ! కోఠారి కమీషన్‌లో వుండే Teachers work load ప్రస్తుతం వుండే teachers work కు difference వుందా ?

(శ్రీ) టి. వి. రాఘవులు :— Teacher's work load గురించి మైన్యూటుగా చెప్పలేదండి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—కొఠారి కమీషన్‌లో బోధనా భాష విషయంలో Uuiversity లో ఏది వుండాలనేది suggestion చేశారో గుర్తు ఉందా ? గవర్నమెంటు ఏమి చేస్తోంది. వారు ఏమి చెప్పారు ?

(శ్రీ) టి. వి. రాఘవులు:—వారు చెప్పింది మనం చెప్పింది ఒకటేనండి. ప్రాంతీయ భాషలో వుండాలనే దాన్ని స్థూలంగా అంగీకరించారు. దానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నాం.

(శ్రీ) సి. వి. కె. రావు :—కొఠారి కమీషన్‌లో ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని సూచించారని మంత్రిగారు చెప్పారు. ఉపాధ్యాయుల జీతాలు పెంచడానికి వీలుపౌతుందా ? ప్రభుత్వం అంగీకరిస్తుందా ? Central Govt. ఆమోదం లేక పోయినప్పటికి ఉపాధ్యాయుల పరిస్థితి బాగుపరచడానికి చొరవ తీసుకొని పెంపుదల చేస్తుందాలేదా అని అడుగు తున్నాను.

(శ్రీ) టి. వి. రాఘవులు :—ఉపాధ్యాయులు అంటే—wages అనే మాట వుంది. అంటే remuneration అన్నమాట వాడారు. D. A. కలపాలని చెప్పారు. కలపకుండా చెప్పాలనేది ఒకటి. 4th plan లో యింతవరకు డబ్బు యివ్వలేదు. వారు ఎంత యిస్తారో మనకు అవే దాని గురించి corrspondence జరుగుతోంది.

(శ్రీ) కె. గోవిందరావు:— బోధనా భాషగా—త్రి భాషా సూత్రానికి విరుద్ధంగా మూడవ తరగతిలోనే యింగ్లీషును ప్రవేశ పెట్టి ఇప్పుడు 1967-68 బడ్జెట్టులో provide చేసిన మొత్తం అనుకున్న దానికి కాక counter గా వాడు తున్నారు. అది భావ్యమా ?

(శ్రీ) టి. వి. రామవులు :—Counter గా ఏమీ లేదండి.

శ్రీ కె. గోవిందరావు :— త్రిభాషా సూత్రం—మొదట ప్రాంతీయ భాష, మాతృ భాష, దేశ భాష, తరువాత విదేశ భాష, యింగ్లీషును మూడవ క్లాసులో పెట్టి, 5 వ క్లాసులో హిందిని పెట్టడం తప్పకదా అని అడుగుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :— తెలుగు భాష 'ఒ' 'న' 'మః' అక్షరాలతో మొదలు పెడతాముకదండి.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా! వారు బాగానే చెప్పారుకాని అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు ఎందుకు? 3 వ తరగతిలో ఇంగ్లీషు ప్రారంభిస్తున్నారు. 5 వ తరగతిలో హిందీ ప్రారంభం చేస్తున్నారు. ఈనాటికి ఇంగ్లీషుకే ప్రాధాన్యం వున్నది. దేశం. దేశం అంటున్నాముకదా దేశభాష ఎందుకు లేకపోయింది 5 వ తరగతి వరకును అని ప్రశ్న.

శ్రీ టి. వి. రాఘవులు :—మాతృభాష ఒకటవ తరగతివారు, 5 వ తరగతి వారు హిందీ. 3 వ తరగతి నుంచి అక్కడక్కడ చెదురుగా మాత్రం ఇంగ్లీషు వెలుతున్నాడు.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :— అధ్యక్షా! కొఠారీ Commission సిఫార్సులలో Science Graduates కు, Arts Graduates కు వేతనాల్లో వ్యత్యాసం వున్నదని చెప్పారండి. అది యదార్థమేనాండి?

శ్రీ టి. వి. రాఘవులు :— ఆ రకంగా నాకు ఎన్నట్లు జ్ఞాపకం లేదండి ఆ విషయం.

Sri G. Siviah :— There is no specific answer for the supplementary question put by Sri K. Govinda Rao. He has specifically asked, "what is the policy of the Government when they have introduced English in the Third Class, whereas they have introduced Hindi in Fifth Class". It is a policy matter.

Mr. Speaker :—Is he giving preference to English or Telugu?

Sri T. Nagi Reddy :—We are giving preference to Telugu, Sir.

మిస్టర్ స్పీకర్ :— గోవిందరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదని మీరు ఇంగ్లీషులో మాట్లాడితే ఎట్లా?

ఒక గౌరవ సభ్యుడు :—మిగతావారికైనా బాగుపడనీయండి.

Sri T. V. Raghavulu :—No Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు వారు చెదురుగా ఇంగ్లీషు చెబుతున్నారని చెప్పారండి. చెదురుగా అన్నదానికి అర్థం సరిగా చేసుకుంటే ఎక్కడనో పొతపాటున చెబుతున్నారని అర్థం అవుతుంది. అసలు ముందు మాతృ భాషలో తక్కిన education పోవాలన్నప్పుడు యిక్కడనుంచి ఆ ప్రయత్నం చేస్తేస్తుంది, ఇతరత్రా లేకుండా. తెలుగుకే ప్రాధాన్యం యిచ్చేటటువంటి ప్రయత్నం ఈ సంవత్సరంనుంచి చేయడానికి ఆలోచిస్తారా? ఇప్పుడు ప్రాధాన్యత యింగ్లీషుకు, హిందీకి యిస్తున్నాం.

(శ్రీ) టి. వి. రాఘవులు :— మాతృభాష చెబుతున్నారండి—దేశభాష అని పదం వాడితే నేను మాతృభాష అనుకుంటూ, మాతృభాషలో ఒకటవ తరగతి నుంచి చెబుతున్నారుకదా అని అన్నానండి. తరువాత విడదీసి గౌరవ సభ్యులు నాగిరెడ్డిగారు చెప్పింది ఏమంటే 4 వ క్లాసులో మీరు ఇంగ్లీషు చెబుతున్నారు, 5 వ class లో హిందీ చెబుతున్నారు. హిందీకి, ఇంగ్లీషుకు ఎందుకు ప్రాముఖ్యత యివ్వాలి, అది విరుద్ధం కాదా అన్నారు. అయితే మేము సమన్వయ దృష్టితో చూస్తున్నాముగాని, ఈ రెండింటికి పోటీ లేదని నేను చెబుతున్నాను.

College at Venkatagiri

114

* 549 Q.— Sri A. Easwara Reddy (Put by Sri G. Latchanna):— Will the hon. Minister for Education be pleased to state :

Whether it is a fact that a College is going to be started at Venkatagiri in Nellore District in June, 1967 ?

Sri T. V. Raghavulu :— No, Sir.

Sri G. Siviah :—Whether the Government will consider opening the Arts and Scienee College in the area that has been transferred from Madras State to Andhra State on 1-5-60 that is, Satyavedu.

Sri T. V. Raghavulu :—I require notice, Sir.

SUPERS ESSION OF THE NELLORE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK

115—

*270 Q:—Sarvasri S: Vemayya (Sarvepalli) and O. Venkatasubbaiah (Venkata giri) :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that Nellore Co-operative Central Bank has been superseded recently ; and

(b) if answer to clause (a) is in affirmative, the circumstances under which the Badk has been supersded ?

The Minister for Co-operation (Sri K. Vijaya Bhaskara Reddy:

(a) No, Sir.

(b) Does not arise.

Sri G. Siviah :— Whether the Government is aware that serious irregularities have been committed by the Board of Directors in that Central Bank? If so, what action has been taken against the Directors both on criminal and civil liabilities ?

Sri K. Vijayabhaskara Reddy :— A separate question has to be asked. This question is about the supersession.

(శ్రీ) కె. గోవిందరావు :— Supersession జరగలేదు కాని, serious irregularities జరుగుతున్నాయని ప్రభుత్వదృష్టికి వచ్చిందా? వస్తే దానిపైన తీసుకున్న చర్య ఏమిటి?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— Special Officer ను వేశామండి. వారు అన్నీ చూస్తున్నారు. వారినుంచి వచ్చిన తరువాత ఏమి action తీసుకున్నది చెబుతానండి.

(శ్రీ) పి. సుబ్బయ్య :— ఈ బ్యాంకుకు రావలసిన బకాయిలు ఎంత ? వాటిని సరిగా వసూలు చేస్తున్నారా? అని అడుగుతున్నాను.

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— అధ్యక్షా ! అదే విషయం వుంది. దాని కొరకు ఈ మధ్య ఒక Senior Officer ను వేశామండి. బకాయిలు చాల వున్నాయి. బకాయిలు వసూలుచేసి ఆ బ్యాంకును restore చేసి ఆ రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో Senior Officer ను వేసి steps తీసుకుంటున్నామండి.

Sri G. Sivaiah :- There is a contradiction in the statement given by the Hon'ble Minister. The Government was pleased to appoint a person to investigate the matter in the Central Bank. Unless there is some serious irregularity, why should the Government appoint a Special Officer ? Whether the Government has placed this fact before us ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— మేము మొట్టమొదటనే చెప్పామండి. Supersede చేస్తారా అంటే supersede చేయలేదని. Term అయిపోయింది. Section 81(1) క్రింద Regional Joint Registrar Special Officer ను వేశారు- అటువంటి ప్రత్యేకమైన ప్రశ్నకు నేను information ఏమైనా ఉంటే యిస్తాను. కాని ఈ ప్రశ్నకు సంబంధించినంతవరకు information లేదు.

(శ్రీ) సి. జంగారెడ్డి :—అధ్యక్షా ! ఎప్పుడైతే complaints ప్రభుత్వ దృష్టికి వచ్చినాయో అప్పుడు supersede చేయకుండా Special Officers ను వేసి enquiry చేస్తే బయటపడదు కనుక supersede చేసి enquiry కి మనం officer ను వేస్తే బాగుంటుంది కదా.

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :- Time అయిపోయినందువల్ల Special Officer ను వేశామండి. మరల election జరగలేదు. జరిగేవరకు Special Officer వుంటారు.

(శ్రీ) జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— త్వరలో దానికి election conduct చేస్తారా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి .- చాలా, తొందరగా conduct చేయాలనే ఉద్దేశంతో వున్నామండి.

(శ్రీ) పి. వి. కె. రావు :— Special Officer ను ఎందుకు వేసారు? ఆ కారణాలు స్పష్టంగా వివరింపగలరా ? దానినుంచి తప్పుకోవద్దని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :- తప్పుకోవాలనే ఉద్దేశం మాకు లేదండి. ఉన్న యదార్థం చెప్పవలసిందే. కాని ప్రశ్న మీరు ఒకసారి చూస్తే తెలుస్తుంది. ఇందులో supersede చేశారా అని అడిగారు. Supersede చేయలేదండి. ఆ Board of Directors term అయిపోయింది. Extend చేయమని R. D. R. కి petition పెడితే R. D. R. extend చేయకుండా ఒక Special Officer ను వేశారు. ఇంతకుముందువున్న పాలకవర్గంవారు extension యివ్వాలని High Court కు వెడితే extension యివ్వాలా లేదా అనే అధికారం Registrar కు వున్నది ఆ అధికారాన్ని ఉపయోగించారు కాబట్టి అది సరైనదే అన్నారు. అందువల్ల Special Officer ను వేశారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా ! వారి term అయిపోతే election జరగాలి గాని, extension ఎక్కడ వస్తుందండి. Term అయిపోయిందని చెప్పారు. ఎందుకు election జరపలేదు.

(శ్రీ) కె విజయభాస్కరరెడ్డి :- అధ్యక్షా ! రామచంద్రపురం bank లో election విషయంలో High Court వారు ఒక ruling యిచ్చారు. ఇప్పుడువున్న Bye laws ను కొంత change చేస్తే తప్ప అది election జరిపితే valid కాదని. దీనివల్ల Actను amend చేయవలసివచ్చింది. Act ను amend చేసి అన్ని బ్యాంకులకు అదే లోపం వున్నది కాబట్టి- Bye laws ను amend చేయమని అన్ని బ్యాంకులకు చెప్పాం. Bye Laws ను amend చేయడానికి యింకా కొంత time యివ్వవలసి వచ్చింది.

CHITTOOR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK

116—

*483 Q.—Sri A. Easwara Reddy (Put by Sri G. Latchanna) :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that when the President of the Chittoor District Central Co-operative Bank, Chittoor (Andhra Pradesh) called for the General Body to elect the Board of Directors, for a triennium (three year period) the Government interfered ; and

( ) if so, the reasons therefor ?

Sri K. Vijaya Bhaskara Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ) టి. సి. రాజన్ :- చిత్తూరు బ్యాంకు సంబంధించి ప్రతి పర్యాయం ప్రభుత్వం ఈ direction ను యిలా చేస్తూ వచ్చింది. దానికి కారణం వారి మనుషులు కాకపోవడమేనా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :- అధ్యక్షా! అది పరిష్కారమైనదికాదు. సభ్యులు రాజన్‌గారికికూడా తెలుసు. చిత్తూరు బ్యాంకువారికి రెండుసార్లు extension యిచ్చారు. కాని Bye laws ను amend చేసేవరకు election జరపడానికి వీలు లేదు. మరి ఆ bye laws ను amend చేసినతరువాత తప్పకుండా election

తొందరగా జరుపుతారు. అంతేగాని banks లో ఒకరికి ప్రత్యేకత అంటూ ఏమీ చూపించడంలేదండి.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— Bye-law ను amend చేసేవరకు elections జరపడానికి వీలులేదంటున్నారు. అదే విధంగా ఆంధ్రరాష్ట్రంలో అన్ని బ్యాంకులకుకూడా అది amend చేసేవరకు elections జరపకూడదని, వీలులేదని ప్రభుత్వం ఏమైన circular issue చేస్తున్నదా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— బహుళ సభ్యులకు తెలియదేమోనండి. చాలవరకు బ్యాంకులు అన్నీ అదే విధంగా వున్నాయండి.

SECOND GHAT ROAD TO TIRUMALA

117–*555 Q.—Sri A. Easwara Reddy (Put by Sri T. C. Rajan):– Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that the construction of the Second Ghat Road to Tirumala was put off by the Tirupathi Devasthanam on a directive from the State Covernment ;

(b) whether a ropeway was planned by the Japanese experts as an alternative to the proposed Ghat Road ; and

(c) if so, the present position of the ropeway scheme ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :— (a) Yes, Sir. But subequently, Government on reconsideration, Permitted the Tirumala Tirupathi Devasthanams in May, 1967, to construct the second ghat road from Tirupathi to Tirumala.

(b) & (c). An aerial ropeway from the Chandragiri side was also planned by the Japanese experts and it was sanctioned by Government in September, 1966. The proposed ropeway is neither an alternative to, not a substitute for, the second ghat road. The Government of India, when a reference was made for the release of the requisite foreign exchange, has asked for certain particulars. They are being obtained from the E. O., T. T. D.

(ఎ) వాస్తవమే. కాని రాష్ట్రప్రభుత్వం తరువాత ఆ విషయాన్ని తిరిగి పరిశీలించి తిరుపతి, తిరుమల రెండో ఘాట్‌రోడ్డును నిర్మించడానికి 1967 May నెలలో తిరుమల–తిరుపతి దేవస్థానంవారికి అనుమతి యిచ్చింది.

(బి) చంద్రగిరివైపునుంచి ఒక aerial rope way పథకాన్ని Japan నిపుణుల బృందం రూపొందించింది. దానిని 1966 September లో ప్రభుత్వం మంజూరుచేసింది. సంకల్పించిన ఈ rope way పథకం రెండవ ఘాట్‌రోడ్‌కు ప్రత్యామ్నాయంగాగాని, దానికి మరోగా గాని రూపొందించబడలేదు. ఈ పథకానికి అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదలచేయవలసిందిగా భారత ప్రభుత్వాన్నికోరగా వారు కొన్ని వివరాలు అడిగారు. ఆ వివరాలను తిరుమల–తిరుపతి దేవస్థానం Executive Officer నుంచి సేకరించడం జరుగుతున్నది.

(శ్రీ) సి. వి. కె. రావు :—జపాన్ నిపుణులు మన తిరుపతి దేవునియనదు ఎమ్మకమున్నవారేవా ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు : —వారి నమ్మకం, అపనమ్మకంతో నిమిత్తం లేదు. మనకు కావలసినది ఎక్స్పీరియన్ కార్యక్రమం. అందులో వారు నిపుణులు కనుక వారిచేత నిర్వింపదలచినాము.

(శ్రీ) టి సి. రాజన్ :—రెండవ ఘాట్ రోడ్డు, రోప్-వే రెండును కొద్ది సంవత్సరములలో పూర్తి చేయబడగలవా ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు:—రోప్-వే గురించికూడా ప్రభుత్వం మంజూరు చేసిన.. సమయం వచ్చినప్పుడు దానిని వేయాలని ప్రభుత్వ సంకల్పం.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారు ప్రమాణ స్వీకారం ఇంగ్లీషులో చేశారు కనుక ఇంగ్లీషులో అడుగదలచారు. రెండవ ఘాట్ రోడ్ వేయడానికి అవసరం లేదని ప్రభుత్వం ఆపుటకు కారణమేమిటి ? మరల అంగీకరించుటకుగల కారణమేమిటి ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :— అత్యవసర పరిస్థితి ఉన్నందువలన ఆలోచించడం జరిగింది. ఆ రోడ్డుకంటే ఈ రోడ్డు మంచిదేమో అని దీనిని వేయడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—ఈ ఘాట్ రోడ్, రోప్-వే నిర్మాణాలకు ఖర్చు ఎంతవుతుంది ? వీటియొక్క ఉపయోగమేమిటో తెలివివ్వగలరా ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు:—రోప్-వేకు సుమారు 8 లక్షల రూపాయలు అంచనా వేశారు. ఘాట్ రోడ్డుకు కూడా 15 లక్షలు అవుతుందని అంచనా వేయడం జరిగింది. అదే విధంగా జరుగుతుందని మేము భావించాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ తీర్మానం రి నెలల క్రిందట చేసినట్లు పత్రికలలో చూశాము. తరువాత ప్రభుత్వానికి వెళ్ళినట్లు, ప్రభుత్వం ఆపుచేసినట్లు తెలిసినది. అలా ఆపుచేయడానికి ఇపుడు అంగీకరించుటకుగల కారణమేమిటి ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—1961 సంవత్సరంనుండి వేయాలనే కుతూహలం బోర్డువారు కనబరిచారు. అప్పట్లో ఆపుచేసి మొన్న మే నెలలో sanction యివ్వడం జరిగింది.

Sri G. Sivaiah :—Has the Government received any deputation or memorandum from the people of Tirupathi opposing the ropeway in preference to the Second Ghat Road in view of the economy? What action has been taken ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—దానికి ఖర్చు ఎక్కువైనప్పటికీ దానివలన ప్రజలకు తక్కువ ఖర్చుతో, తేలికగా వెళ్ళుటకు వీలుగా వుంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు. ఆ కారణంవలన కూడా దానిని అంగీకరించడం జరిగింది.

Sri G. Sivaiah :—Is the existing Ghat road a public road or a private road, and since the Tirupathi Devasthauam is administered by a Special Act, can the public be allowed to use without any taxation on that road ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—తిరుపతి దేవస్థానం రోడ్ గానే చలామణి అవుతున్నది.

(శ్రీ) జి. లచ్చన్న :—మొదటి రోడ్ పైన రాకపోకలు జరుగుతున్నందు వలన accident యెక్కువవుతున్నాయి. రెండవ ఘాట్ రోడ్డు వచ్చినతరువాత one-way traffic చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి వున్నదా ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—అదికూడా మంచిపద్ధతే. దానినికూడా ఆలోచన చేస్తాం.

KOMURAVALI MALLANNA DEVASTHNAM CHERYALA BLOCK

118—

*452 Q.—Sri B. Abraham (Cheriyal):—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) the annual income of the Komuravalli Mallanna Devasthanam in Cheryala Block, Jangaon taluk, Warangal district ;

(b) the purposes for which the income is being utilised ;

(c) whether any amount is being paid to Harijan hostels from the temple funds ; and

(d) if so, the names of the receipient hostels ?

Sri R. Ramalinga Raju :—(a) During 1966–67, the annual income of the Devasthanams was Rs. 22,643/.

(b) The income is being utilised mainly for repairs, reconstruction, annual festivals and functions, salaries and establishment, educational and boarding grants for school pupils, etc.

(c) & (d) During the years 1964–65, and 1965-66, contribution at Rs. 1,000 per year had been made from the Devasthanam funds to the Harijans Sevak Sangh Hostal, Jangaon.

(ఎ) 1966–67 సంవత్సరంలో దేవస్థానంయొక్క సాలుసరి ఆదాయం 22,643 రూ. లు

(బి) ఈ ఆదాయం మరమ్మతులకు, పునర్నిర్మాణాలకు, వార్షికోత్సవములకు, వేడుకలు, సిబ్బంది జీతాలు, విద్యార్థులకు విద్యా వసతి గ్రాంటులు మొదలగు వాటికి వినియోగించడం జరుగుతున్నది.

(సి) 1764–65, 65–66 సం. రాలలో జనగాంలోని హరిజన సేవా సంఘ వసతి గృహమునకు దేవస్థానంనుండి సంవత్సరమునకు 1,000 రూ. ల చొప్పున విరాళంగా యివ్వబడింది.

(డి) వసతి గృహము పేరు "హరిజన సేవా సంఘ వసతి గృహం"—జనగాం.

ATHUMUR ANICUT

119–

*34 Q.–Sri P. Gunnayya :–Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Athumur Anicut in Cheepurupalli taluk of Srikakulam district was destroyed due to heavy rains in the year 1966–67 ;

(b) if so, when the Anicut will be repaired ;

(c) the estimated expenditure therefor ; and

(d) the extent of ayacut under the said anicut ?

The Minister for Irrigation. (Sri S. Siddha Reddy):–(a) Yes, Sir.

(b) The repairs to the Anicut have been completed.

(c) Rs. 3,450 out of which Rs. 3,184 only was actually incurred spent.

(d) 1,300 acres.

NEREDI BARRAGE

120—

*9 Q.—Sri P, Gunnayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the construction of Neredi barrage on Vamsadhara river in Srikakulam district is stopped and if so, the reasons therefor;

(b) the estimated expenditure for the scheme and the amount of expenditure incurred so far;

(c) whether quarters have been constructed for the officers if so, the amount of expenditure incurred therefor; and

(d) the extent of ayacut land under the said barrage ?

Sri Sri S. Siddha Reddy :—(a) Yes, Sir. For want of clearance of Planning Commission, the work on Neredi Barrage Scheme, on Vamsadhara river has been stopped.

(b) Rs. 194.90 lakhs at 1962–63 rates. Expenditure of Rs. 11.17 lakhs has been incurred.

(c) Yes, Sir, An expenditure of Rs. 3,68,500 has been incurred so far.

(d) 24,990 acres on right side of Neredi Barrage 11870 acres on left side of Neredi Barrage.

(ఎ) అవునండి. (బి) ప్లానింగు కమిషన్ మంజూరు లేనందున పని నిలుపు దల చేయబడింది. (సి) ఇప్పటివరకు 94 లక్షల 95 వేల రూ. లకు estimates వేయబడినవి. 11 లక్షల 17 వేల రూ.లు ఖర్చు అయినది. 3,68,500 ఖర్చు అయినది. (డి) నేరెడు బ్యారేజి కుడిప్రక్కన 24,990 ఎకరములు, ఎడమ ప్రక్కన 11,870 ఎకరములు నీ వ్యానికి వస్తుంది.

(శ్రీ పి. గున్నయ్య :— సుమారు 5, 6 సం. ల నుంచీ ప్రారంభించడం జరిగిందంటున్నారు. 3 లక్షలు ఖర్చు అయినదంటున్నారు. వంశధార రోడ్డున గ్రామాలున్నాయికనుక 3 లక్షలు పెట్టి గృహాలు కట్టించారు. అక్కడ మంత్రులు వుండడంలేదు. కుక్కలు, పందులు అందు ప్రవేశిస్తున్నాయి కనుక వాటిని బాగుచేసి, ఆ పని ప్రారంభించుటకు పూనుకొంటారా ?

(శ్రీ ఎస్. సిద్దారెడ్డి : — ఒక సబ్-డివిజన్ వుంది. పరిశీలన చేస్తున్నది ప్లానింగు కమిషన్ నుండి మంజూరు రాలేదు కనుక ఖర్చుచేసే పరిస్థితిలో లేమండి.

(శ్రీ పి. గున్నయ్య :—ప్లానింగు కమిషన్ నుండి మంజూరు చేయించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ జి. లచ్చన్న :—వంశధార ప్రాజెక్టును రెండు ఛీలికలుచేసి ఒక స్టేజి మాత్రమే తీసుకొనుటకు రెండు కోట్ల రూపాయలు అంచనా వేసినమాట నిజమేనా ? నిజమైనచో కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకొనే అవకాశం లేదా ?

(శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— లేదండి. రెండు కోట్లయినప్పటికీ మీడియం ఇరిగేషన్ క్రిందకు వస్తుంది. అదికూడా ప్లానింగు కమిషన్‌కు పోవలసి వుంటుంది. వారు అనేక ప్రశ్నలు వేశారు. వాటికి సమాధానం 12-3-67 న పంపించడం జరిగింది. త్వరగా వస్తుందని ఆశిస్తున్నాం.

SHORT NOICE QUESTIONS AND ANSWERS

Expenditure on Family Planning

120 A—

S. N. Q. No. 1476 K –Sri P. Gunnayya:—Will the the hon. Mininster for Health and Medical be pleased to state :

(a) the amount of expenditure incurred by the Government towards Family Planning in the State, during the years 1966–67 and proposed to be incurred during 1967–68;

(b) the number of persons operated;

(c) the number of vasectomy operations;

(d) the number of persons to whom loops have been inserved;

(e) the number of additional staff proposed to be appointed; and

(f) the additional amount proposed to be spent for the complete equipment for the purpose of Family Planning ?

The Minister for Health and Medical (Sri P.V. Narasimha Rao): (a) Expenditure incurred during 1966–67, Rs. 99.51 lakhs. Proposed to be incurred during 67–68, Rs. 380.42 lakhs.

(b) 1,04,379 (both male and female) (since inception upto March, 196 .)

(c) 78,096 " " " " "

(d) 61,733 " " " " "

(e) State Level :

Administrative Officers	1
Health Education Officer	1
Superintendents	2
Computor	1
Peons	6

District Level :

Mass Education & Information Officers	20
Adminitrative Officers	20
Accountants	20
Upper Division Clerks	20
Cashiers	20
Artists	20
Family Planning Evalution Workers	40
Auxiliary Nurse Midwives	20
Drivers	20
Ayahs	10

(f) Rs. 15.00 lakhs.

(ఎ) 1966–67 సం.లో ఖర్చు 99 లక్షల 51 వేలు. 1967–68 లో ఖర్చు పెట్టదలచింది 38 లక్షల 42 వేల రూ.లు.

(బి) 1,04,879 operations జరిగాయి.

(సి) 78.096.

(డి) 61,733.

(ఇ) రాష్ట్ర స్థాయిలో అదనంగా నియమించబడిన సిబ్బంది :—

ఎడ్మినిస్ట్రేషన్ ఆఫీసరు	1
హెల్తు ఎడ్యుకేషన్ ఆఫీసరు	1
సూపరెంట్సు	2
కంప్యూటర్	1
ప్యూన్సు	6
జిల్లాకు ఒకరు చొప్పున Mass Information Officers	20
ఎడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్సు	20
అకౌంటెంట్సు	20
యు. డి. సి. లు	20
క్యాషీర్సు	20
ఆర్టిస్టులు	20
ఫామిలీ ప్లానింగు ఎవాల్యుయేషన్ వర్కర్సు	40
ఆక్సిలరీ నర్సులు, మిడ్ వైవ్సు	20
డ్రయివర్సు	20
ఆయాలు	10

ఎఫ్) 15 లక్షల రూపాయలు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :- ఇప్పుడు మంత్రిగారు సెలవిస్తూ 1966-67 కు 99 లక్షలు చిల్లర అన్నారు, 1967-68 కు 330 లక్షలు చిల్లర అన్నారు. ఈ operations సంఖ్య ఇచ్చారు. లక్ష, 40 వేలు అని. అవి ఆ సంవత్సరంలో జరిగిన ఆపరేషన్ల సంఖ్యనా లేక మొత్తం ప్రణాళికా కాల మంతటికి సంబంధించిన సంఖ్యనా ?

(శ్రీ) పి. వి. నరసింహారావు :- 1,04,879 since inception upto March 1967. సాధారణంగా, గత సంవత్సరము, 2 సంవత్సరాలలో ఎక్కువగా జరిగినాయండి.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :- ఈ family planning కోసం, Central Government నుంచి క్రిందటి సంవత్సరం 6 లక్షలో ఎంతో grant వచ్చిందని అన్నారు. దానిని ఏవిధంగా వినియోగించారో చెప్పుతారా ?

(శ్రీ) పి. వి. నరసింహారావు :- ఈ family planning programme అంతా, so far as recurring is concerned, 90 per cent comes from the centre. So far as non-recurring is concerned, 100 per cent. అందుకని, దీంట్లో జరిగేటటువంటి recurring ఖర్చులో 90 per cent అక్కడ నుంచి వస్తుంది. 10 per cent మన దగ్గర నుంచి పెట్టుకొంటాము. Non-recurring, buildings అవన్నీ ఏమో వారే ఇస్తారండి.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :- Central Government పంపించిన ఆ డబ్బు ఉపయోగించారా ?

(శ్రీ) పి వి. నరసింహారావు :- ఉపయోగించారండి.

(శ్రీ) పి. గున్నయ్య :- ఈ operations కు బహుమతులు చాలా తక్కువగా ఉన్నాయి. వాళ్ళు తిండికి చాలదంటున్నారు. operations చేయించుకొంటె బాగా తినాలి. కనుక ఆ బహుమతులు ఇప్పించడానికి ప్రభుత్వము ఏదైనా ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ) పి. వి. నరసింహారావు :- లేదండి; అవి తక్కువలేదండి. A self employed poor person who undergoes sterilization operation is paid, by way of compensation for loss of wages, Rs 12/- per head. 12 రూపాయలు ఇస్తున్నారు.

(శ్రీ) జి. లచ్చన్న :- ఈ operations అయిన కేసులలో కూడా తిరిగి సంతానోత్పత్తి జరుగుతుందని రిపోర్టు ఉన్నాయి. వాటిని గురించి ప్రభుత్వము ప్రత్యేకంగా పరిశీలన చేసి అందులో ఉన్న defects తొలగించడానికి ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ) పి వి. నరసింహారావు :- Medical experts చెప్పేది ఏమిటంటె, ఎక్కడో freak cases ఉంటాయి. ఇప్పుడు ఆ tubes మళ్ళీ కలిసిపోవడంవల్ల, ఇటువంటివి జరగడంవల్ల సంతానోత్పత్తి కలుగుతుంది గాని సాధారణంగా అవి జరగడానికి వీలులేదు. It is almost fool-proof, Sir. కాని freaks మరి nature లో ఉంటాయి.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :- فیملی پلاننگ فیملی پلاننگ بولتے رہتے ہیں۔ کتنے منسٹرس آج تک فیملی پلاننگ کیلئے آپریشن کروائے ہیں اسکی تعداد تو بتلائیں آخر۔ اس سے پبلک پر اثر پڑتا ہے اگر آپ لوگ خود زیادہ سے زیادہ تعداد میں کروائیں۔

شری پی۔ وی۔ نرسمہا راؤ :— فیملی پلاننگ اگر صرف منسٹرس کیلئے محدود ہو تو اس پر اتنا پیسہ خرچ کرنے کی ضرورت ہی نہیں۔

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— Planning లో డబ్బు తగ్గించి Family Planning లో పెట్టడమేనా అండి ఇప్పుడు పాలసీ అంతా కూడాను? Planning లో చూస్తే, డబ్బు లేదు, లేదు అంటున్నారు, family planning కు వచ్చేటప్పటికల్లా 3 కోట్లు, 6 కోట్లు, 8 కోట్లు అవుతున్నది. అంటె, final policy ఏమిటంటె, planning లో డబ్బు తగ్గించి family planning లో పెట్టడమేనా?

(శ్రీ) పి. వి. కె. రావు :— గోపాలకృష్ణయ్య గారికి family planning లో ఎట్లా interest ఉన్నదండి?

Sri P. V. Narasimha Rao :- He has got purely academic interest, Sir. అదేమీ లేదండి. Family planning is high priority programme.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— Central Government ఇచ్చినటువంటి non recurring grant క్రింద క్రిందటి సంవత్సరం ఎంత ఉన్నది. ఎంత ఉపయోగించారో చెప్పుతారా? ఈ మధ్య Union Minister గారు ఇక్కడికి వచ్చినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ అసలు ఏమీ ఉపయోగించడం లేదు, అన్నిటిలోకి చాలా Worst State అని వారు declare చేసి పోయారు. ఇక్కడ హైద్రాబాదులో మాట్లాడుతూ కనుక non-recurring grant ఇచ్చింది ఎంత, అందులో ఖర్చు పెట్టింది ఎంత క్రిందటి సంవత్సరంలో?

Sri P. V. Narsimha Rao : --I am sorry to say that the statement made by the Union Minister for Health soon after assuming office at the time of his Visit to Hyderabad was not correct. We have since represented to him the facts and the figures of expenditure and also represented the need for increasing ihe grants from the Centre because the grants which they have given and the funds they have released are grossly inadequate and we have not been able to comply the commitment of last year. We have addressed the Union Government in this regard. It is not correct that we are lagging behind. In fact, we are among the top three States in the matter of Family Planning programmes.

(శ్రీ) పి. నరసింగరావు (వరంగల్) :— అధ్యక్ష, అత, ఈ వేలు చిల్లరో ఎంతో vasectomy operations అయినాయని అన్నారు, అందులో Hindus ఎంత మంది, Muslims ఎంత మంది, Christians ఎంత మంది, Parsies ఎంత మంది, figures ఉన్నయా? ఎందుకంటె వారు

vasectomy operations చేసేటప్పుడు, ఆ figures కూడా తీసుకొంటారు. ఆ figures ఉంచు సెలవిస్తారా ?

Sri P. V. Narasimha Rao :- Sir, in this very sitting of the Assembly, I believe another question is coming. I have approved the answer. Within a few days that question will come giving communitywise figures and I may answer it.

(శ్రీ జి. సి. వెంకన్న :- అధ్యక్షా, మద్రాసు గవర్నమెంటు Vasectomy operations చేయించుకొంచె 50 రూపాయలు ఇస్తుంది. మన మంత్రిగారు ఏమో 12 రూపాయలు ఇస్తామని చెప్పుతున్నారు. ఇది చాలా కష్టమైన పని. కాబట్టి వీదవాళ్లు చేయించుకోవాలంచె, 50 రూపాయలు ఇస్తే వారికి encouragement ఉంటుంది. కనుక ఆ విధంగా ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తారా ! రెండవది గోపాలకృష్ణయ్యగారు ఉన్నట్లు అటువంటి వాళ్లకు ప్రత్యేకమైనటు వంటి ఉద్యోగాలు ఇచ్చి అటువంటి వాళ్లను ప్రబోధం చేయిస్తే కొన్ని ఏళ్లు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉంచే ఏమైన ఇదంతా తగ్గించేదానికి అవకాశం ఉంటుంది. అటువంటిది ప్రభుత్వము ఆలోచన చేస్తుందా ?

(శ్రీ పి. వి. నరసింహారావు :- 12 రూపాయలు ఇవ్వడం చాలు. అనుకొంటున్నాము. దానివల్ల సరియైన response వస్తున్నది. మరి 50 రూపాయలుకు దానిని పెంచి దానివల్ల కొన్ని కొత్త సమస్యలు తెచ్చుకోవాలని లేదు. అంతే గాక, 12 రూపాయలు Government of India నుంచి ఇచ్చినటువంటి ఆ pattern ప్రకారంగా అన్ని states follow చేస్తున్నాయి. మరి మద్రాసువారు 50 ఎందుకు ఇస్తున్నారో తెలియదు. అంత ఇవ్వడం సమంజసం కాదు. వాంఛనీయం కూడా కాదని పెద్దలు చెప్పుతున్నారు. ఇప్పటికైతే 12 రూ.లు చాలని ప్రభుత్వము యొక్క అభిప్రాయము.

(శ్రీ సి. హెచ్. వెంగయ్య (మార్కాపూర్) :- Family planning extension educators ను ప్రతి జిల్లాలో 3, 4, 5 పంచాయితీ సమితులలో మాత్రం వేశాటు చేసినారు. ఈ పథకం రాష్ట్రములో అన్ని పంచాయితీ సమితులలోను వేశాటు చేసేదానికి ప్రభుత్వము పూనుకొంటున్నదా ? అట్లా అయినట్లయితే ఎన్ని రోజులలో అన్ని పంచాయితీ సమితులలోను ఈ Extensions Educators ను నియమిస్తారు ?

(శ్రీ పి. వి. నరసింహారావు :- ఈ Family Planning కు సంబంధించిన నిబ్బందిని గురించి ఆలోచిస్తూవే ఉన్నాము. ఎక్కడెక్కడ ఇంతవరకు నియమించడం జరిగింది. ఎక్కడెక్కడ వేయలేదు అని, posts ఏమో ఉన్నాయి. కాని appointments జరగలేదు. అక్కడ నుంచి డబ్బు కూడా రావలసిన అవసరం ఉంటుంది. ఇవన్నీ చూచుకొని ఒక uniform system లో వీరందరిని నియమించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. వి. కె. రావు :- మూడు రకాల systems ఉన్నాయని చెప్పారు. operation, vasectomy తరువాత loop ఉండులో కూడా, ఏది best system

అనేది మంత్రిగారు చెప్పగలరా, ఇందులో వారు స్వయంగా ప్రయోగం చేయించారా ఎక్కడైన?

(శ్రీ పి. వి. నరసింహారావు :– ఇప్పుడు చేయించే ప్రయోగం అంతా చేయిస్తూనే ఉన్నామండి. లక్షల కొలది. అయితే దాని purposes ను బట్టి. loop is useful for better spacing, Sir. అంతే కాకుండా, అది permanent కాదు. కాబట్టి మొదటి నుంచి దానిని ప్రయోగించడానికి అవకాశం ఉంటుంది. తరువాత vasectomy.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:– మన స్టేటులో రిప్రొడక్షన్ ఏజ్‌లో 80 లక్షల మంది ఉన్నారు. ఇప్పటికి 1 లక్ష మంది మాత్రమే ఆపరేషన్ చేయించుకున్నారు. వేసెక్టమీ, టుబర్టమీ కంపల్సరీగా చేయుటకు సూత్ర ప్రాయంగా వప్పుకున్నారని గతసారి ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఆప్రకారం లెజిస్లేషన్ యీ సెషన్‌లోగాని వచ్చే సెషన్‌లోగాని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారా?

Sri P. V. Narasimha Rao :– I do not think we can do it at this time. This should be examined in all its aspects.

RIAYATHI SCHOLARSHIPS

120-B—

S.N.Q. No. 1477 D—Sri Vavilala Gopalakrishnayya:—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government consider extending the Riayathi Scholarship to the prospective students in Andhra area also as it is being given in Telangana area now; and

(b) if not, the reasons therefor ?

Sri T. V. Raghavulu :—(a) No, Sir.

(b) Financial stringency.

(శ్రీ టి. వి. రాఘవులు:— ఈ విద్యార్థి వేతనాలు ఆంధ్రప్రాంతానికి వర్తించేట్లు చేయడంలేదు— ధనాభావం వల్ల.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ 'రియాయతీ' ఏమిటో, అది తెలంగాణావారికే యివ్వడానికి కారణం ఏమిటో చెబుతారా?

(శ్రీ టి. వి. రాఘవులు:— తెలంగాణా ప్రాంతానికే యిది యింతవరకు వర్తిస్తూ వస్తోంది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ 'రియాయతీ' ఏమిటో అర్థం కావడంలేదు.

(శ్రీ టి. వి. రాఘవులు:— నేను తెలుసుకున్నాను— 'రియాయతీ'అంటే help — సహాయం అని చెబుతున్నారు. నాకు చెప్పిన పండితులు కూడ బాగా వచ్చినవారుకాదు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆంధ్రకు కూడ ఆమాదిరి help ఎందుకు extend చేయకూడదు? ఆంధ్రప్రాంతం helpless గా ఉండాలా?

(శ్రీ) టి. వి. రాఘవులు:— 'ధనాభావం' అని చెప్పాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ 'రియాయతీ' character ఏమిటో, అది ఎవరికి యిస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:— ఆంధ్రలో ఉన్నవారికి ఎందుకు యివ్వడం లేదని.

(శ్రీ) టి. వి. రాఘవులు:— Discrimination చేయుడం లేదు. అది ఇదివరకు తెలంగాణా ప్రాంతంలో ఉన్నది. నెలకు రు. 225 లకంటె తక్కువ రాబడి వచ్చేవారి బిడ్డలకు యిస్తున్నారు— ఇద్దరు ముగ్గురు ఒకే కుటుంబములోని వారు అడిగితే స్త్రీలకు preference యివ్వాలని దానికి సంబంధించి రూల్సు ఉన్నవి.

(శ్రీ) సి. వి. కె. రావు:— ఇప్పుడు తెలంగాణాలో ఉన్నదన్నారు. మన ఆంధ్ర మంత్రిగారు ఆంధ్రకు కూడ వర్తింపజేసినట్లయితే మంచిపేరు వస్తుంది. అది గమనించి ఆంధ్రకు కూడ వర్తింపజేయడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— ఇక్కడ ఆంధ్రకు మంత్రులు లేరు. ఆంధ్ర ప్రదేశ్ మంత్రులు ఉన్నారు.

Sri C. V. K. Rao :—A play on the words is being exercised by the hon. Chief Minister. I wanted to know whether the Minister can take steps and get good name as Minister for Education in Andhra Pradesh by applying it to Andhra area as well.

Mr. Speaker :—The Minister hails from the Andhra area.

Sri C. V. K. Rao :—That is accidental, Sir. I did not mean it.

(శ్రీ) టి. వి. రాఘవులు:— వారు చెప్పింది రైటే. విద్యా మంత్రిగా పేరు తెచ్చుకోవాలన్న ఆశ ఉన్నది. కాని ధనాభావం ఉన్నదని చెప్పాను - పాను భూతిలోగాని, సిద్ధాంతంలోగాని ఎవరికీ తీసిపోనండి.

(శ్రీ) జి. లచ్చన్న :— ధనాభావం సమస్యమీద, ఒకే స్టేటులో ఒక చోటు జరుగుతున్న న్యాయాన్ని మరొకచోట అమలు పరచకుండ ఉండటంలో - జరుగుతున్న నష్టం ప్రజలకు కలుగుతున్న యిబ్బందిని పురస్కరించుకొని దానిని గురించి పునరాలోచించి రాష్ట్రం అంతటా వ్యాప్తంచేయడానికి తగిన ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా ?

(శ్రీ) టి. వి. రాఘవులు:— గౌ. సభ్యులు చెప్పిన ఆ సూచన దృష్ట్యా మరొకసారి దీనిని పునరాలోచన పునఃపరిశీలన చేయిస్తాను.

(శ్రీ) జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ):— తెలంగాణా ఏరియాలో రియాయతీ యిస్తారంటున్నారు. ఆ మొత్తం ఎంత?—the amount and the number-

(శ్రీ) టి. వి. రాఘవులు:— సాలీనా మారుతూ ఉంటుంది. ఆ అంకె వావద్ద లేదు— no figures.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:— ఆ స్కాలర్‌షిప్స్ యిచ్చినందు వల్ల వచ్చిన వత్యతిశాలు మంత్రిగారు సెలవిస్తారా?

(శ్రీ టి. వి. రాఘవులు:— ఈ విద్యార్థి వేతనాలు— బీదరికం వల్ల విద్య కుంటుపడకుండ ఉండటానికి బీద విద్యార్థులు యీ అవకాశం తీసుకొని చదువుకొనుటకు పనికివస్తుంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:— ఇది ఎవరికి— హైస్కూల్సులో వారికా, అగ్రికల్చరుకా.

Sri K. Brahmanandareddy:- I think, if I remember right, these are for some children of some deceased Government servants. It is not for all people.

(శ్రీ టి. వి. రాఘవులు:— సర్వీసులో ఉండగా చనిపోయినవారి బిడ్డల విషయం— తెలంగాణా ప్రాంతానికి వర్తిస్తుంది.

CONDOLENCE MOTION

re : DEMISE OF SRI MEHDI NAWAZ JUNG, FORMER M.L.A

Mr. Speaker :—I am sorry to inform the House the demise of Sri Mehdi Nawaz Jung, former Member of the Andhra Pradesh Legislative Assembly, this morning due to heart failure. I request the Leader of the House to move the Condolence resolution.

Sri K. Brahamanada Reddy :—Sir, I beg to move the following resolution.

> "That this House places on record its deep sense of sorrow on the demise of Sri Mehdi Nawaz Jung, former Member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, (శ్రీ మెహదీ నవాజ్ జంగ్ గారు భారతదేశంలో - అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో—ముఖ్యంగా హైదరాబాదు తెలంగాణ ప్రాంతంలో చాల ప్రఖ్యాతిచెందిన పెద్దలన్నసంగతి తమకందరకు తెలిసిన విషయమే. వారికి వయస్సు 73 సంవత్సరములు. మొట్టమొదటనుంచి హైదరాబాదు స్టేటులో అనేక ఉన్నత పదవులను చక్కగా నిర్వహించి ప్రజలకు ఎక్కువగా సేవచేసినారు. వారు మొదట 1918 లో హైదరాబాదు సివిల్ సర్వీస్‌లో చేరినారు, కేబినెట్ సెక్రటరీగా 1926 నుంచి 37 వరకు ఉండినారు. Municipal Commissioner Hyderabad, Secretary, Industries&Commerce (1942—46) ఉండినారు. నాగపూర్‌లో హైదరాబాదు స్టేటుకు ఏజంటుగా ఉండినారు - ఒకసంవత్సరం 1952 నుంచి 60 వరకు హైదరాబాదు స్టేటులోగాని, ఆంధ్రప్రదేశ్ అయిన తరువాతగాని వారు మంత్రిగా పని చేసినారు. తరువాత అనేక సంస్థలకు— సాలార్ జంగ్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ కమిటీకి అధ్యక్షులుగా Bharat Scouts and Guidesకు ప్రెసిడెంటుగా, Conference of Social Workకు ప్రెసిడెంటుగాను; ముఖ్యంగా అనేక philanthropic activities— కెన్సర్

హాస్పిటల్ స్థాపన చేయడంలోగాని, నిలోఫర్ హాస్పిటల్ స్థాపితం చేయడంలో గాని ప్రత్యేక పాత్రషహించి అటువంటి పెద్ద institutions కు స్థాపకులై వాటిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి కారకులై నటువంటి సంగతి మీకందరకూ తెలుసు. ఎక్కువగా వారికి సోషల్ వర్క్ అంటే, కో ఆపరేషన్ అంటే చాల అభిమానం. తరువాత వారు హైదరాబాదు కమ్మర్షల్ కార్పొరేషన్‌కు ఫౌండర్ గా, అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీకి ఫౌండర్‌గాను ఉండినారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత మనలో చాలమందికి సహచరులుగా ఉండినారు. నాకు కూడ సుమారు 4 సం.ల పాటు వారి సహచరుడుగా మంత్రిగా ఉండి వారితో పనిచేసిన భాగ్యం లభించింది. He was a very good-hearted man. He was a very healthy active man. బ్రాడ్ వ్యూస్ ఉన్న మనిషి. వారు పేద సాదలకు సహాయం చేయటంలో ఎంతో ఆసక్తి చూపించి, స్వంత డబ్బు ఎక్కువగా వెచ్చించి చాలా సహాయపడుతూవచ్చినారు. ఐదు సంవత్సరాలపాటు వారిని గుజరాత్ గవర్నరుగా అపాయింట్ చేసినారు. వారు ఎపుడు ఇక్కడకు వచ్చినప్పటికీ హైదరాబాదులో ఉన్నటువంటి పేదసాదలు వందలకొలది వారివద్దకుపోయి సహాయం తీసుకొన్నటువంటి పరిస్థితులు నేను చూశాను. ఆయన మంచి కల్చర్డు పర్సన్. నాకు ఒక సంఘటన బాగా జ్ఞాపకం. 1965 వ సం.లో వారిని మంత్రిగా తీసుకోలేదు. అయినప్పటికీ, అప్పటి స్వేరింగ్ సెర్మనీకి వచ్చి, ఆయన స్థానంలో వచ్చిన సభ్యుల్ని అభినందించి వెళ్ళారు. అంటే— నేను ఆ మనిషి యొక్క మెగ్నానిమిటీని మనవిచేస్తున్నాను. వారియొక్క ఉదాత్తమైనభావాలు కల్చర్‌ను తెలియజెప్పటానికి ఇది మనవి చేస్తున్నాను. ఇక్కడ కేన్సర్ హాస్పటల్, నిలోఫర్ హాస్పటల్ మొదలైనవాటి కొరకు సహాయం చేసినట్లుగా వారు గుజరాత్‌లో కూడ అక్కడి పెద్దల నుండి అనేక లక్షలరూలు వసూలు చేసి అక్కడ కూడ కొన్ని సంస్థలకు సహాయం చేసి ఏర్పాటు చేశారు. కొద్ది సంవత్సరాల క్రితం వారికి కొంచెం హార్టుఎటాక్ రావటం, ఇక్కడే ట్రీట్‌మెంట్ తీసుకోవటం, బాగా నయమైన తర్వాత వెళ్లటం మనకు తెలుసు. గవర్నర్ పదవి నుండి వారు రిటైర్ అయినప్పటికీ ఇక్కడ అనేకమైన కార్యక్రమాలలో ఎంతో శ్రద్ధ తీసుకొని ఒక యాక్టివ్ మేన్‌గా చివరి నిమిషం వరకు ఉన్నారని మనవి చేస్తున్నాను. ఈమధ్య వారు తమ ఆరోగ్యం కూడ లెక్కచేయకుండా మన హెల్తుమినిస్టర్ గారితో బంజారాహిల్స్ ప్రాంతాలకు ఎగువ దిగువ ప్రాంతాలకు వెళ్లి చూపించి, ఎంతో శ్రద్ధ తీసుకొన్నారు. పదిరోజుల క్రితమే, మన గాంధీభవన్ ట్రస్టీబోర్డు మీటింగ్‌కు హాజరైనారు. వారు అకస్మాత్తుగా ఇవాళ ఉదయం మరణించటం అందరికీ చాలా విచారం కలిగించింది. ముఖ్యంగా యీ హైదరాబాద్ పట్టణంలో కొన్ని వందల వేలమంది వారి సహాయం పొందినవారు ఉన్నారు. అన్ని కుల్లాలవారు, అన్ని మతాలవారు ఉన్నారు. వారి భావాలు చాలా ఉదాత్తమైనవి, చాలా విశాలమైనవి. హృదయం కూడ చాలా పెద్దది. He was a true friend and good philanthropist and a perfect gentleman. వారు గవర్నర్ గా రిటైర్ అయి ఇక్కడకు వచ్చిన తరువాత— We requested him to serve as Pro-Chancellor of the Osmania University; he was kind enough to agree to serve as Pro-Chancellor of the Osmania

University. We are grateful to him for accepting to serve like that. He is a great man. ఇవాళ మన భారత ప్రభుత్వ బిల్డింగ్స్‌లో ఫ్లాగ్స్ సగం దించమని చెప్పాను. 1956 సం. నుండి యీ 11 సం.లు నాకు వ్యక్తిగతంగా ఎంతో సన్నిహిత సంబంధం వారితో ఉన్నది. నేను అనేకసార్లు వారి దగ్గరకు వెళ్లి కలిశాను. వారూ వచ్చారు. వారు ప్రజలకు సంబంధించిన విషయాలలో పేదసాదలకు సహాయం చేసే విషయంలో ఎంతో శ్రద్ధతీసుకొనేవారు. నాకు కూడ సలహాలు ఇస్తుండేవారు. అకస్మాత్తుగా వారు చనిపోవటం అందరికి చాలా దుఃఖంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రానికి తీరని లోటని మనవి చేస్తున్నాను. నేను యీ మోషన్ ప్రతిపాదిస్తున్నాను. వారు మన మధ్య లేకపోవటం – అనేక కార్యక్రమాలకు, అందులో సోషల్ వర్క్, కోపరేటివ్ వర్క్‌కు చాలా అంతరాయం కలిగిందని నా భావము. ఆయన చనిపోవటం దురదృష్టం అనుకుంటున్నాను. ఈ శాసనసభవారు యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, తమరు కొంతకాలం యీ హవుస్‌ను ఎడ్‌జర్న్ చేయవలసిందిగా కోరుతున్నాను. బహుశా ఒంటిగంటన్నరకు మూసీ నదికి వారి బాడీని తీసుకువెడతారు. చాలా మంది గౌ. సభ్యులు అక్కడకు దయచేయవలసిందిగా నేను మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో స్వతంత్రపార్టీ ఏకీభవిస్తున్నది. మెహదీనవాజ్‌జంగ్ గారి ఉదాత్త గురించి, విశాలభావాలు గురించి సభానాయకులు ప్రకటించిన భావాలను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. వారితో పరిచయం—వారు పూర్వం హైదరాబాదు మినిస్టరుగా ఉన్నప్పుడే ఏర్పడింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు—వారు చాలా సహృదయులు, స్నేహపాత్రులు. వారిని సాంఘికసంస్కర్తగా చెప్పవలసిన అగత్యం ఉంది. అటువంటి ఆదర్శ పురుషులు నేటి సమాజంలో మన మధ్య లేకపోవటం విచారకరము. వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మెహిదీనవాజ్‌జంగ్ గారి మరణవార్తను హైదరాబాద్ పట్టణంలో, తెలంగాణా ప్రాంతంలో, ఆంధ్ర దేశంలో పెద్ద పిడుగులాంటి వార్తగా వింటారు. సాంఘిక కార్యక్రమాలలో నేమి, ఇతర కార్యక్రమాలలోనేమి వారితో సంబంధం కలిగిన వారికి చాలా కష్టతరమైన వార్తగానే ఉంటుంది. ముఖ్యమంత్రిగారు యీ సందర్భంలో వాస్తవమైన సెంటిమెంట్స్—అందరి హృదయాలలో వచ్చిన సెంటిమెంట్స్ వ్యక్తం చేశారు. హైదరాబాదులో అనేకమంది నవాబులు వచ్చారు, చాలా మంది గతించారు. ఈ నవాబులకు ప్రత్యేకమైన లిబరల్ అవుట్‌లుక్, ఉంటుంది. అది చాలా చరిత్ర ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. దానికి వీరు మూర్తీభవించిన మూర్తి అనిచెప్పుకోవచ్చును. ఒక విధంగా హైదరాబాదువానికి మరో పేరే శ్రీ మెహదీనవాజ్‌జంగ్ గారు—అని చెప్పుకోవచ్చును. ఒకసారి వారి సహాయం తీసుకొన్నవాళ్లు చిరకాలం, జన్మాంతరం వారిని మరచిపోకుండా ఉంటారు, వారి

స్మృతి మిగిలిపోతుంది. వారు చాలా పుణ్యజీవి, ధన్యజీవి, చాలా కీర్తి సంపాదించుకొన్న మహానీయుడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారు కరిగేషన్ మంత్రిగా, హెల్త్ మినిస్టరుగా చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేసి ప్రజలకు తోడ్పడ్డారు. వారి మరణం—నిజానికి—ఆంధ్ర దేశానికి తీరనిలోటు. ఈ సందర్భంలో—ముఖ్యమంత్రిగారు సెలవిచ్చిన సెంటిమెంట్స్‌తో మా పార్టీ తరఫున ఏకీభవిస్తున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో నా తరఫున, మా పార్టీ తరఫున పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మెహది నవాజ్ జంగ్ గారి పేరు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఎవరికి తెలియనటువంటిది కాదు. చాలా సాంస్కృతికమైనటువంటి, చాలా ఉదారబుద్ధి కలిగినటువంటివ్యక్తి. ఎప్పుడో ఒకమారు Health Minister గా ఉండగా వరంగల్ లో T. B. Hospital open చేసిన సందర్భంలో వారిని కలిసినాను. తరువాత ఎప్పుడు కలిసినప్పటికి వారు వెంటనే మా బోటి వారిని గుర్తించి ఆప్యాయంగా పలకరించిన ఘట్టాలు నాకు తెలుసు. సాంస్కృతిక విషయంలో ఈ రోజు వరకు వారికి ఉన్న అభిమానం ఎటువంటిది అంటే—ఎవరైనా వారి యింటికి వెళ్ళినట్లయితే, రవీంద్రనాథ టాగూరు వచ్చినప్పుడు ఈ యింట్లో ఫలానా చోట ఉన్నాడు యిప్పటికీ నేను ప్రత్యేకించి యిట్లా అట్టేపెట్టాను, దీనిలోనే వారు ఒక పద్యం వ్రాశారు అని సగర్వంగా చెప్పిన వ్యక్తి. అటువంటి సంస్కృతి, అటువంటి ఉదారమైన బుద్ధి కలిగిన మెహదినవాజ్ జంగ్ గారి మరణానికి నేను సంతాపం వెలిబుచ్చుతూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను కూడ బలపరుస్తున్నాను. వారి ఆత్మకుశాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ) బి. రత్నసభాపతి :— అధ్యక్షా, 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత మెహదినవాజ్ జంగ్ గారితో నాకు పరిచయం జరిగింది. వారు అప్పట్లో కో ఆపరేషన్ మంత్రిగా ఉంటూ వచ్చారు. ప్రత్యేకంగా కో ఆపరేటివ్ సంస్థలతో collective farming schemes లో వారు ఎంత ఉత్సాహం అభిరుచి చూపించినది. మరచిపోవాలన్నా మరచిపోలేనటువంటి పనులు చేశారు. నిజంగా వారిని అర్థం చేసుకొన్న వారికే వారియొక్క గొప్పతనం, ఘనత తెలుస్తుంది. అర్థం చేసుకోగలము గాని చెప్పడానికి సాధ్యంకాదు అని నేను అనుకుంటున్నాను. ఈ పరిస్థితులలో అలాంటివారు మన సంఘంలో కనబడడం అరుదుగా ఉన్నప్పుడు ఉన్నవాళ్ళు గతించిపోవడం, అది సహజం అయినప్పటికీ, తీరని కొరతగా నేను భావిస్తున్నాను. మా జన కాంగ్రెసు పార్టి తరఫున, వ్యక్తిగతంగాను వారి మరణానికి నా సంతాపాన్ని తెలుపుతూ ముఖ్యమంత్రిగారి తీర్మానంతో ఏకీభవిస్తున్నాను.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, నాకు వారితో పరిచయం చాలా తక్కువ. లేదు అనలు. కాని పేరు మాత్రము చాలాసార్లు విన్నాము. హైదరాబాద్ చరిత్ర చాల క్లిష్ట సందర్భాలలో ఉన్న దశలోకూడా వారికి ఒక రకంగా మాసిపోని పేరే వస్తూ ఉండేది. ఏదో liberal landlords, నవాబులు అంటారే

అలాంటి తోవకు చెందినవారు అని అంతకు ముందు వింటూ ఉండేవాళ్ళము. ఇలాంటి సందర్భంలో అన్ని పార్టీలవారు చూపించిన సంతాపాన్ని మా పార్టీ తరఫున కూడ తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—అధ్యక్షా, మెహిదినవాజ్ జంగ్ గారి మరణానికి నేను చాలా కష్టపడుతున్నాను. ప్రాయంలో పెద్దవారు అయినా మా అందరితో పాటు social work చేశారు. I. C. S. W. President గా ఉండి ఆయన చేసిన పనులు, ఆయన చనిపోయినా ఎప్పటికీ ఈ ప్రదేశంలో ప్రాణంతో ఉంటాయని చెపుతున్నాను. బీదవారు ఎవరైనా పని కావాలని వెడితే ఆయన యింటిలో వారికి అన్నము పెట్టి వారికి ఎన్నో విధాల సహాయంచేసి ఏ విధంగానైనా ఆ పనివారికి దొరికేలాగా recommendation letters యిచ్చేవారు. నీలోఫర్ హాస్పటల్‌కి కూడ ఆయన ఎంతగానో కృషిచేసి యివ్వాళ్టి దినం ఆ హాస్పటల్‌ను నిలబెట్టారు. బంజారాహిల్స్ ఒకప్పుడు పెద్ద అడవిగా ఉండేది చానిని తీసి సొసైటీ చేసి ఈనాడు యింత పెద్దగా చేశారు. అటువంటి వ్యక్తి ఈ నాడు మన మధ్యనుండి వెళ్ళిపోయినందుకు పార్టీ లీడరుగారి resolution తో ఏకీభవిస్తూ స్వయంగా నా తరఫున, మా పార్టీ తరఫున నేను వారి family కి సానుభూతి వెలిబుచ్చుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) — مسٹر اسپیکر سر - نواب مہدی نواز جنگ کی موت افسوسناک ہے - حیدرآباد کا قدیم وضعدار اور شریف آدمی اٹھ گیا - نواب صاحب نے حیدرآباد کیلئے اور ملک کیلئے بیش بہا خدمات انجام دی ہیں - وہ ناظم بلدیہ رہے - معتمد صنعت و حرفت رہے - منسٹر رہے - اور بڑی بڑی خدمات انجام دیں - عوام کو فائدہ پہنچانے والے اور فیض پہنچانے والوں میں رہے ہیں - بے فیض لوگوں میں نہیں رہے - انہوں نے خاموش کارکن کی حیثیت سے زندگی گذاری - ملک کو کانگریس پارٹی کو اچھے لوگوں کی ضرورت ہے - ایسے وقت میں ان سے اچھے آدمی کا جدا ہوجانا بڑا نقصان ہے -

میں خدا سے دعا کرتا ہوں کہ نواب مرحوم کو وہ اپنے جوار رحمت میں جگہ دے -

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు మెహిదినవాజ్ జంగ్ గారు చనిపోయినందుకు సంతాపం వెలిబుచ్చారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. మా పార్టీ తరఫున కూడ సంతాపం తెలుపుతున్నాను. నవాబ్ గారు సహృదయులు, ప్రజానీకం కోసం ఉపయోగపడే జీవితాన్ని గడిపినారు. ఈ రోజులలో ఆదర్శప్రాయంగా జీవితాన్ని నడపడం దుర్భరంగా ఉండే పరిస్థితులలో వారు ఆ మాదిరిగా జీవితాన్ని ఆదర్శప్రాయంగా నడిపినారు అంటే

వారికి మనమందరము దాపోహం చేయ వలసియున్నది. వారికి మా పార్టి తరపున, నేను వ్యక్తిగతంగాను సంతాపం తెలిబుచ్చుతున్నాను.

(శ్రీ) కె. బుచ్చిరాయిడు (కొవ్వూరు) :—అధ్యక్షా, మెహిదినవాజ్ జంగ్ గారిని నేను ఎప్పుడూ చూచి ఉండలేదు. వారితో నాకు పరిచయము లేదు. అయినా వారియొక్క జీవిత విశేషాల్ని రాజకీయ జీవితాన్ని papers ద్వారా తెలుసుకోవడం జరిగింది. వారు చాల మంచివారు, సహృదయులు అని కూడ చెప్పడం జరిగింది. వారు నవాజ్ జంగ్ అన్నమాటే గాని వేద ప్రజలకు సంబంధించిన వారు అని చెప్పడం కూడ నేను చాలా సార్లు విన్నాను. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవడం ముందు వారికి ముఖ్యం అని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబమునకు మా పార్టి తరపున సంతాపం తెలియపరుస్తున్నాను.

Sri V. B. Raju:—Mr. Speaker, Sir, I was knowing Nawab Mehdi Nawaz Jung for the last 31 years. In 1936, when I made a contribution in a local newspaper on the development of Hyderabadcity, he as Municipal Commissioner acknowledged it, contacted me by phone and invited me for a discussion. I was a young fellow at that time. He was mindful of even details of the subjects in which he was interested. He was one of the very few persons in this State who had the knowledege of the past and the present. He was, I could say, one among the two or three persons in Hyderabad who knew the inside things of the Nizam's Government and who was able to keep himself detached from the confusion prevalent at that time and who when the new Andhra Pradesh State was formed was able to help in the process of integration and consolidation of the two regions. It is very difficult to find another person who has got such sweet manners. I never found him ever ill-tempered. We were colleagues in a Cabinet. He had imagination and he was a great builder. Friends who did not know him very intimately could appreciate his taste for culture, art, sculpture, architecture, etc,. It was his idea that shaped itself in the formation of the great colony of Banjara hills today. Even for Horsely Hills, he was responsible. In politics, though not a poor politician, he was a great tactician. He was the Cabinet Secretary when Maharaja Bahadur was the President of the Executive Council, i.e., Babe Hukumath and he so intelligently and cleverly managed the affairs in such times when there was so much commotion and heat. It is very difficull to fill the void created by his demise. Andhra Pradesh and particularly Hyderabad owe a lot of gratitude to this great personality and I join the Chief Minister in conveying the condolences of this House the bereaved family.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, నేను ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభమైనప్పటినుంచి మెహ్దీ నవాజ్ జంగ్ గారిని చాల సన్నిహితంగా ఎరుగుదును. వారు అనేకమైన సంస్థలలో సేవచేయడమే కాకుండా, మిత్రులు ఇందాక చెప్పినట్లు ఒకపారి వారిని కలిస్తే వారిలో కలిగే సన్నిహితము, వారి మీద కలిగే ఉన్నతమైన అభిప్రాయం చెప్పుకొదగ్గవు. వారు కొన్నాళ్లు మంత్రిగా

వున్నారు. కొన్నాళ్లు విడిగా వున్నారు. వారికి భాషమీద, సంస్కృతిమీద ఎంత ప్రేమో ప్రత్యేకంగా అగ్రికల్చర్ మీద అంత మహోన్నతమైన ప్రేమ వుందని చెప్పడానికి వారి యిల్లు ఒకసారి చూస్తే సరిపోతుంది. అన్నీ గులక రాళ్ళతో కట్టినది—లోపల అంతా హార్మ్యంగా కనిపిస్తుంది. సంస్కృతి అనే పదానికి నిర్వచనం ఆయన జీవితంలోవున్న సౌమ్యత, ఇతరుల ఎడల ఆదరణ, సమానత కలిగినవారు ఆయన. ఆర్ద్రత కలిగిన హృదయం వారిది. వారు మరణించారని తెలిసేటప్పటికి నాకు చాల బాధ కలిగింది. వారు గుజరాత్ గవర్నరుగా వున్నప్పుడు గుజరాత్ రండి, అన్నీ చూపిస్తాము అన్నారు. గవర్నరు వద్ద ఆతిథ్యం తీసుకోవడం అంత యిష్టం లేదు. కాని, వారు ఎంతో ఆప్యాయత కలిగిన మనిషి. ఆంధ్రదేశంలో ఒక పెద్ద కుటుంబానికి చెందినవారు మాత్రమే కాకుండా చిన్న కుటుంబాలవారికికూడ వారు ఆప్తులుగా వున్నారు. వారు చనిపోవడం తీరనిలోటు. వారినుంచి మనం నేర్చుకోవలసింది చాల వుంది. ఆయన ఏ ఉన్నత గుణాలలో జీవితం గడిపారో అవన్నీ మనం అలవర్చుకుంటే గొప్పవారమవుతాము. కొన్నిటిని అలవర్చుకుంటే దేశానికి ఉపయోగపడిన వారము అవుతాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో సంకీభవిస్తున్నాను.

Sri V. K. Naik :—Mr. Speaker, Sir, we have been knowing Mehdi Nawaz Jung for a long time. Even as small children, in Hyderabad, we could remember the help extended to us by two great souls, one was Raja Bahadur Venkat Rama Reddy and another was Mehdi Nawaz Jung. In educational or social fields, even in those days when we were associated with the State Congress, if any difficulty were to arise, we used to approach these two souls and you could imagine what help and encouragement they used to give us even while holding responsible posts. History would write tomorrow, but today we could not describe it. As President of the Indian Conference of Social Work, I know, what labour he had put to collect necesssary finances and also how he had made the Cancer Hospital and Niloufer Hospital a memory of his own. During the time when Congress session was in Gujarat, I remember, we had a short stay at his place. Then, he gave us a full picture of what social work he had been doing and how philanthropists had been coming forward in response to his requests. We could well appreciate the strength and resolve that he had to carry out and further any objective that he had in view. Such a great man we have lost today : Only last week, I had an opportunity to meet him and we were together for some time discussing certain things. Suddenly, this morning, news came to me and I was surprised to learn his demise. Any way, he has lived long and he wants us to live long seeing all those good things which he has left for us.

I fully associate myself with the resolution moved by the Chief Minister and I pray Almighty that peace may reign in his soul.

శ్రీ పి. శివ్మారెడ్డి :—అధ్యక్షా. మెహ్దీ నవాజ్ గారిని తెలిసిన వారెవ్వరూ కూడ మరచిపోవడం కష్టం. మనిషికి కొంచెం

అహం పోవాలంటే ఆయనతో పరిచయం ఏర్పడడం చాల అవసరం. అర్తులకు, ఆపదలకు సేవచేయాలనుకునేవారికి మెహ్దీసాబ్‌గారి జీవితం, సాన్నిహిత్యం చాల మందికి ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పినట్లు ఆ కొండలోని రాళ్లకు అన్నిటికికూడ ఒక రూపమిచ్చారు ఆయన. ఇళ్ళు కట్టుకోడానికి ఒక ఆదర్శవంతమైన పద్ధతి చూపించారు వారు. హైదరాబాదుకు మేము కొత్తగా వచ్చినప్పుడు యీ పట్టణంలో పెద్దలను గురించి విచారిస్తే నాయక్ గారన్నట్లు వెంకటరామారెడ్డిగారు, మెహ్దీ సాబ్‌గారు—వీరిద్దరి మాటే ఎక్కడ చూచినా వినిపించింది. ఆస్పత్రులు, స్కూలర్‌షిప్పులు, పేదవారికి చదువులు, స్త్రీలకు చదువులు—దేనిని గురించి ఎవరినోట విన్నా మెహ్దీ సాబ్‌గారి మాట వినబడేది. వారు ఆదర్శపురుషులు, ధన్యజీవి. వారి ఆత్మకు శాంతి ప్రసాదించవలెనని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో ఏకీభవిస్తున్నాను.

కార్మికశాఖ మంత్రి (శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ):—అధ్యక్షా, మెహ్దీ నవాజ్ జంగ్‌గారితో కలిసి పనిచేసే అవకాశం నాకు అనేక రంగాలలో కలిగింది. వారు మొదటినుంచీ నేషనలిస్టుగా వున్నారు. ఉద్యోగంలోవున్న కాలంలోను, తరువాత కూడ. వారి అప్రోచ్ ఎప్పుడుకూడ కన్‌స్ట్రక్టివ్ అప్రోచ్‌గా వుండేది. పబ్లిక్ సర్వీసులోవుండే మావంటివారికి యువకులైనా, వృద్ధులైనా—వారినుంచి ఇన్‌స్పిరేషను దొరికేది. వారి మరణం చాల దుఃఖకరంగా వుందని, వారి ఆత్మకు శాంతికలగాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—అధ్యక్షా, ప్రజాహిత కార్యకలాపాలలో బహుముఖ సేవకు యావజ్జీవితం అంకితం చేసిన మహాపురుషులు శ్రీ నవాబుగారు. వారు ఆగర్భశ్రీమంతులై పుట్టినప్పటికీ, నవాబుగా పుట్టినప్పటికీ పరిబుల గురించి దర్శించే హృదయం కలగడం మన పుణ్యమే కాకుండా, వారి పూర్వజన్మ పుణ్యమనికూడ నేను అనుకుంటున్నాను. సౌమ్యత, దయార్ద్ర హృదయం కలిగి అనుపమాన కార్యక్షమతకోసం వారి ద్రవ్యం పూర్తిగా ఉపయోగించారనడం, ప్రభుత్వానికి ఇంతకంచె పార్థకంచేసే పద్ధతి లేదని వారు ఒక వరవడి దిద్దిపోయారా అన్నట్లు వుంది. వారి జీవితంలో వారు పెట్టకున్న లక్ష్యాలు సిద్ధించడం, వారు అనుకున్న ఆదర్శశిఖరాలు అందుకోగలగడం కూడ అదృష్టమే. ధన్యజీవి, అనేక రంగాలలో సంపన్నరణ అఖిలపించిన మహానీయులుపోవడం హృదయవిదారకము, శోకతప్తము. మన నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంలో నేనుకూడ పాల్గొంటూ, వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయుచున్నాను.

Mrs.—M. Godfrey (Nominated) :—Mr. Speaker, Sir, Mehdi Nawaz Jung was one of the very few Nawabs in Hyderabad who had done so much good and help to the poor, not only in Hyderabad but in the whole of India. On behalf of my people and myself, I offer my sincerest condolences to the bereaved family and pray that his soul rest in peace.

(శ్రీ) కె. అచ్యుతరెడ్డి (కొడంగలు):—అధ్యక్షా, నాకు మెహ్దీ నవాజ్ జంగ్‌గారితో చాలాకాలం 50 ఏండ్ల పరిచయం. వారినిగురించి కొంత మంది తెలియక నవాబు ఫామిలీతో సంబంధమని చెప్పారు. అది సరికాదు. వాళ్ళకి జాగీరులుగాని, గ్రామాలుగాని ఏమీ లేవు. సర్వీసెస్‌నుంచి వచ్చినవ్యక్తి కనుక వారికి మెహ్దీ నవాజ్ జంగ్ అని టైటిల్ వచ్చింది. వారు సోషల్ ఫీల్డులో, ఇటువంటి ఇతర రంగాలలో ప్రముఖపాత్ర వుందనే విషయం చాల కొద్ది మందికి మాత్రమే తెలుసు. రాజబహదూర్ వెంకటరామారెడ్డిగారు రాజకీయరంగంలో అప్పటి కఠినకాలంలో పనిచేసి అందరికీ ఏ విధంగా అడ్వయిజరుగా వున్నారో అట్లాగే మెహ్దీ నవాజ్ జంగ్‌గారుకూడ సర్వీసెస్‌లోవుండి ఆ విధంగా అడ్వయిజ్ యిచ్చుకంటూ వచ్చారు.

నాచిన్నతనం— 9వరి; అప్పుడు స్టేటు కాంగ్రెస్‌లో మాకు క్రొత్తగా ప్రవేశము, చదువుకుంటూ ప్రవేశమైనాము. మేము వారి ఇంటికి పోయినపుడు మాకు సలహా చెప్పేవారు. చాలా కఠినమైన పరిస్థితులలో డబ్బు సహాయానికి పోయినపుడు ఆయన తన శక్తికంటె మించి contribution ఇచ్చారు. అయిదు వందలనుంచి వెయ్యి వరకు ఎంత శక్తి ఉంటే అంతా ఇచ్చేవారు. జీతం దొరికిన మొదటి రోజులలో పోతే శక్తికంటె మించి contribution ఇచ్చేవారు, ఆయనకు ఈ రోజు జీతం దొరికితే అయిదు రోజులలో పూర్తి అయిపోతుంది, అయిదు సంవత్సరాలు గవర్నరుగా పని చేసిన తరువాత ఈ రోజున వారు penniless అనేది చాలా కొంతమందికే తెలుసు, చాలా Philanthropic views గలవాడు; గొప్పవాడు, చాలా మందికి సహాయం చేసినాడు, సహాయంచేసినవారు లోకంలో చాలామంది ఉన్నారు, కుడిచేయి ఏదైనా మేలు చేస్తే ఎడమ చేయికి తెలియకుండా ఆయన చేసేవాడు, ఆయన భార్యకు కూడా తెలియకుండా అయన సహాయం చేసేవాడు. Envelopes లో రూపాయలు పెట్టి ఇంటి మధ్యకు వచ్చి బైటకు వెళ్లేటప్పుడు ఇచ్చేవారు, ఇది మాకు బాగా తెలుసు. ఆయన కుటుంబంతోను పిల్లలతోను మాకు పరిచయం ఉండి వెంబడి చదువుకున్నవారము, కనుక ఆయన జీవిత చరిత్ర బాగా తెలుసు, అటువంటి గొప్పవాడు పోయినాడంటే వాళ్ళకి వ్యక్తిగతంగాను హైదరాబాదులో వారి వెంబడి పని చేసిన వారందరికీ దుఃఖము గలిగింది, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన శీర్షికనమున్న వారు వెల్లడించిన sentiments తోను ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

(శ్రీ) జె. చొక్కారావు (కరీంనగర్):—అధ్యక్షా, మెహెదీ నవాజ్ జంగ్ గారి మరణవార్త హైదరాబాదు పట్టణ నివాసులను తెలంగాణా ప్రజలను దుఃఖ సముద్రములో ముంచింది, ఆంధ్రప్రదేశ్ కే కాక మొత్తం భారత దేశానికే ఎంతో నష్టం కలిగింది. ఒక మహోన్నతవ్యక్తిని కోల్పోయినాము. యావద్భారత ప్రజలు విచారంతో మునిగారు. మెహిదీ నవాజ్ జంగ్ గారు తమ జీవితాన్ని ప్రజాహిత కార్యక్రమాలకే అంకితం చేశారు. స్వరాజ్యం మనం పొందక పూర్వం బ్రిటిష్ ప్రభుత్వంలో వారు పరిపాలనలో ఉంటూకూడా ప్రతి నిముషము ప్రజా

హిత కార్యక్రమానికే అంకితం చేసారు. నైజాం పరిపాలనలో ప్రజల మేలుకోరే కార్యక్రమాలు చేపట్టడానికి వారు చేసిన కృషి ఎంతో అమోఘమైనది, ఆనాడు ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి కొరకు తన్‌జీమ్ మేదహి, సహకారరంగంలో ఎంతో వారు శ్రద్ధ తీసుకుని తెలంగాణా ప్రజలకు మేలు అయేటట్లు చేయగలిగినారు శ్రీ అచ్యుత రెడ్డిగారు మనవి చేసినట్లు, స్టేటు కాంగ్రెసులో పనిచేసే కార్యకర్తలకు ప్రభుత్వం వల్ల ఇబ్బందులు, నిర్బంధాలు ఉన్నప్పటికి వారు సహకార రంగంలో ఇటువంటి కార్యక్రమాలలో అందరితో సహకారం పెట్టుకుని వారందరికి కొంతవరకు ప్రోత్సాహం కలిగిస్తూ వచ్చారు, నావయస్సు అప్పుడు చిన్నదైనా ఆయన నాతో సహకారం ఇచ్చి సలహాలు ఇచ్చి సహకారరంగంలో ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికి మరువరానిది అని మనవిచేస్తున్నాను, మా ఒక్కరితోనే కాదు, తెలంగాణాలో రాజకీయ రంగంలో పని చేస్తున్న వారందరితోను వారికి ఒక విధమైన ప్రేమ ఉంటూ వచ్చింది కాని ఇతరులు చూచినట్లు ద్వేషభావంతో ఎప్పుడూ చూడలేదు, తమ స్వంత డబ్బును ఖర్చుచేసి చదివించిన పేదవారు ఎంతోమంది ఉన్నారు. హిందువులకు ఉద్యోగాలు దొరకడమే కష్టంగా ఉండే రోజులలో తమ స్వంత డబ్బుతో చదువు చెప్పించి ఉద్యోగాలు ఇప్పించబడిన వారున్నారు, ఆ విధంగా ఉపకారం పొందిన వారు ఇప్పుడు I. A. S. ఆఫీసర్సుగా కూడా ఉన్నారు, సాంఘిక సేవకు ఎంతో తమ జీవితాన్ని అంకితం చేసారనడంలో ఏమీ సందేహంలేదు, అందుకు నిదర్శనాలుగా నీలోఫర్ హాస్పటల్, కాన్సర్ హాస్పటల్ ఇట్లా ఎన్నో ఉన్నాయి, మరుపురానివి, శాశ్వతంగా ఉండేవి ఎన్నో institutions అభివృద్ధిచేసారు, మంత్రిగాను గవర్నరుగా ఉంటూ అనేక సాంఘిక శాఖలకు అధ్యక్షులుగా ఉంటూ వారు చేసిన సేవ మరుపురానిది, వారి జీవితాన్ని ఆదర్శముగా తీసుకోవలసిన అవసరం ఉన్నది, వారి మరణం ఎల్లదేశానికి ఎంతో నష్టం కలిగిందని మనవిచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతికలుగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

Sri M. Bhoota Raja Rao (Madakasira) :—Sir, Sri Mehdi Nawaz Jung was not merely a politician and a public worker, but he was a Government servant as well. He was a great source of encouragement for all Government servants that they too could enter public life and serve the country and get appreciation. Generally, there are certain handicaps and there is a certain amount of prejudice also against Government servants; but somehow he could get over them by dint of merit and became a great Public worker and agreat Politician. It is a matter of great encouragement to all Government servants, and as an ex-Governments-servant, I join with the hon. Chief Minister in the sentiments he expressed.

శ్రీ వి. పిచ్చయ్య (పాలకుంచ) :—అధ్యక్షా, మెహెదీ నవాజ్‌జంగ్ గారితో నాకు వ్యక్తిగతంగా చాలా పరిచయం ఉన్నది, వారితో కలిసి ఒకసారి నేను గ్రామం పోయినాను, అప్పుడు మహాత్మా గాంధీ సాఫ్ కరో అంటే ఆయనే పోయి సాఫ్ చేసేవారు, తరువాత చెప్పులు జతుకు పోయి తెచ్చేవారు,

తరువాత ఎక్కడైనా సాఫ్ చేయాలన్నా ఆయనే పచ్చేవారు, అటువంటి సేవా భావాలు కలిగిన మహానుభావుడు, అటువంటి మనుష్యులు పుడుతూంటారు. చనిపోతూంటారు. పుట్టలలో చెదలు పుడుతూంటాయి; చస్తూంటాయి, అట్లాగే మనుష్యులు పుడుతూంటారు; చస్తూంటారు. వారి భావాలను అనుసరించి వారు చేసిన పనులు అనుసరించి ప్రతి మానవుడు ఒకటో, అరో చేయాలి కాని ఊరికే మాటలు చెప్పినంత మాత్రంచేత ఆత్మకు శాంతి కలుగదు. వారు పట్టు దలతో చేసినటువంటి పనులు చేసి చూపిస్తేనే తప్ప వారి ఆత్మకుశాంతి కలుగదు. అట్లాంటి మహానుభావుడు పుట్టి బీదవిద్యార్థులను చదివించి మంచిమంచి పనులు చేసిన మహానీయుడు కనుక వారిని గురించి ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమర్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:—గౌరవసభ్యులందరూ, ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, యితర గౌరవసభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా యేకీభవిస్తున్నాను. మెహ్దినవాజ్ జంగు గారితో నేనుసన్నిహితంగా ఉంటూ వారిని తెలుసుకొనేటటువంటి అవకాశం నాకు ఉండలేదు. వారు మంత్రిగా ఉన్నటువంటి కారణంచేత నాకు బాగా తెలుసును. కాని నేను యెవరైనదీ వారికి తెలియదని నేను యిప్పటికీ అనుకుంటున్నాను. వారు గుజరాతు గవర్నరు పదవి అయిపోయిన తరువాత హైదరాబాదుకి వచ్చిన తరువాత ఒకటి రెండు సందర్భములలో నేనూ వారూ ఒకటి రెండు సమావేశాలలో మాత్రమే కలుసుకొనే అవకాశం కలిగింది. వారు చాలా సహృదయులు. మంచి వివిధ హోదాలలో వివిధ రంగాలలో గణనీయమైన ప్రజా సేవ చేసినటువంటి వారిలో కొద్దిమందిలో వారు ఒకరిని నేను భావిస్తున్నాను. నన్ను గురించి వారికి తెలియకపోయినా వారిని గురించి కొంతవరకు నేను కొంత మంది మిత్రుల ద్వారా తెలుసుకుంటూ వచ్చాను. He is one of the finest gentlemen that I have come to know. I learnt he is a man of aesthetic sense. ఇంటికి పోయినటువంటి అతిథులను చాలా బాగా గౌరవించి సత్కరించే వారు అని వింటూ వచ్చాను. People say he is a very good host. నేను వారి ఇంటికి యెప్పుడూ పోలేదుగాని వారిని బాగా తెలిసినటువంటివారు బాగా చెబుతూ వచ్చారు. మెహ్దినవాజ్ జంగు గారు నేను ఒక నెల రోజుల క్రితం సమావేశంలో కలుసుకొనడం తటస్థించింది. నేను ప్రస్తుతం స్పీకరుగా ఉన్న కారణంచేత నన్నుగురించి వారికి కూడా కొంతవరకు తెలుసుకొని ఉంటారనుకుంటాను.

Mr.Subba Reddy, you must come and spend sometime with me. Please come to my house once, అట్లా అని చెప్పి ఆహ్వానించారు. నెల రోజుల క్రిందట ఆహ్వానించారు. వాకు ఆ అదృష్టం పట్టలేదు. ఇంతలో వారు మరణించడం చాలా విచారకరమైన విషయం. ఉదయం నేను అందులో వార్తలు వింటున్నప్పుడు మెహ్దినవాజ్ జంగు గారు కాలధర్మం చెందారని విన్నప్పుడు చాలా బాధపడ్డాను. నిజంగా ఆయన సుప్రసిద్ధ దేశ భక్తుడు, దైవభక్తుడు.

ప్రజా సేవకుడని చెప్పేదానిలో యే మాత్రం అతిశయోక్తికాదు. వారు ధన్య జీవులని నేను భావిస్తున్నాను. పలువురు సభ్యులు చెప్పినట్లు అన్ని సుగుణాలు కూడా వారిలో మూర్తీభవించి ఉన్నాయని అంటే అది అతిశయోక్తి కాదని అనుకుంటాను. అటువంటి మహానీయుడు మరణించడంవలన రాష్ట్రానికి కాకుండా దేశానికి తీరని కొరత యేర్పడిందని అనుకుంటున్నాను. భగవానుడు వారి ఆత్మకు శాంతినొసంగుగాక అని ప్రార్థిస్తూ గౌరవసభ్యులు ఒక నిమిషము లేచి నిలుచుని మౌనం పాటించవలసినదని కోరుతున్నాను.

The question is : "That this Houseplaces on record its deep sense of sorrow at the demise of Sri Mehdi Nawaz jung, a former member of the Andra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the member of the bereaved family".

The motion was adopted nem con, all members standing in silence for a minute.

Mr. Speaker:— Now, the House stands adjourned for halfan-hour as a mark of respect to the memory of late Mehdi Nawaz jung. The House will meet again at 11. 15 AM

The House then adjourned till Fifteen minutes past Eleven of the clock.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటు చూసినట్లయితే నాకొక చిన్న విషయం జ్ఞాపకంవస్తోంది. పరీక్షలలో fail అయితే విద్యార్థిని ఏకారణంవల్ల fail అయినావని అడిగితే—నేను చదువుకోకకాదు, మేష్టరుగారికి నామీద కోపంవచ్చి మార్కుల తక్కువ వేశాడని చెబుతాడు. అట్లాగే యీ బడ్జెటుకూడ, ప్రభుత్వంయొక్క లోపంవల్లకాదు, వర్షాలు కురవక పంటలు పండకపోవుటవల్ల—సరైన బడ్జెటు వేయలేక పోయామని చెప్పడం జరుగుతోంది. ఇది వాస్తవంకాదు. ప్రభుత్వం, ప్రకృతిమీద ఆధారపడి సరిగా వర్షాలు కురిస్తేనే సరైన పంథా చూపిస్తామని కాకుండా ముందుగానే, కష్టాలువస్తే తట్టుకునే పంథాలో ఉండాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నది అనేకరకాలుగా యింతవరకు డబ్బు ఖర్చుపెట్టుతూ వచ్చింది. సుమారు 150 కోట్ల రూపాయలు వరకు ఖర్చు అయినా అది పూర్తికాలేదు. ఆ ప్రాజెక్టు కట్టటడంలో delay వల్ల ఎక్కువ ఖర్చుఅవుతోంది. అలాకాకుండ అనుకున్న ప్లాను ప్రకారం ఆ ప్రాజెక్టు పని పూర్తిచేస్తే దానికి డబ్బు ఎక్కువ కాదని మనవిచేస్తున్నాను. అదేవిధంగా అన్ని విషయాలలోను కనబడుతుంది. మనదేశం యీనాడు వ్యవసాయంమీద ఆధారపడియుంటే, స్వతంత్రం వచ్చిన 20 సంవత్సరాల తరువాత కూడా దేశంలో ప్రజలు తిండిలేక బాధపడుతున్నారు అంటే, ఇతర దేశాలమీద ఆహారానికి ఆధారపడుతున్నాము అంటే—మన అసమర్థత తెలుపుతోంది గాని అభివృద్ధి చూపించడంలేదు. దీనికి యీ ప్రభుత్వ పరిపాలనావిధానమే కారణమని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు చేపట్టడానికి మన రాష్ట్రంలో చాల ప్రాంతాలు ఉన్నవి. కోవ్వూరు తాలూకాలో గూటాల పంపింగ్ స్కీము 15 సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. 1½ సంవత్సరం క్రితం దానికి 4 చిన్న స్కీమ్సుగా విడదీసి గూటాల స్కీముచేసి పట్టారు. కాని యింతవరకు పూర్తికాలేదు. ఆర్కిమెడీస్సు రాలేదు. డిపార్టుమెంటు పనిలేక ఖాళీగా ఉన్నది. వేగేశ్వరపురం కోవ్వూరు, మరొక ప్రాంతంలో మూడు స్కీమ్సు పెట్టారు—ఎన్నికలముందు మంత్రిగారు శంఖుస్థాపన చేశారు; కాని యీ బడ్జెటులో ఏమీ వాటికి ఆల్లాట్‌మెంట్ చూపలేదు. ఆ స్కీమ్సు పూర్తి అయితే 60 వేల ఎకరాలు కోవ్వూరు తాలూకాలో ఎటువంటి ఖర్చు లేకుండ సువాయాసంగా వరి పండుతుంది. ఇవి చేయకుండ పెద్దవాటికి ఖర్చు

పెట్టుతూ, అదికూడ సరైన పైమ్‌లో పూర్తిచేయపోవడంవల్ల బడ్జెటు అంచనాలు పెరుగుతున్నాయి.

నిరుద్యోగ సమస్య గురించి చూస్తే—ప్రభుత్వం ఎన్. బి. టి. సమ్మె సందర్భంలో జీతాలు పెంచామనిచెప్పి తరువాత నూటికి 10 మందిని యిప్పుడు ఉద్యోగాలనుంచి తీసివేస్తామని చెబుతున్నారు.—యిది చాల అన్యాయం. భార్యా పిల్లలతో ఉన్న ఉద్యోగికి అనుకోకుండా ఉద్యోగంపోతే అతని పరిస్థితి ఏమి కావాలి? వారి సంసార బాధలు అర్థం చేసుకొని ఏదో విధంగా ఉద్యోగ వసతి కలుగజేయాలి. మన రాష్ట్రంలో సెంట్రల్ గవర్నమెంటు పరిశ్రమలు పెట్టలేదు. ఎలెక్షన్సుకు ముందు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ కొరకు విద్యార్థులు ఆందోళన చేశారు. రాజకీయ నాయకులు కూడా దోహదం యిచ్చారు. ఆంధ్రలో దేనికైనా ఆందోళన చేయడంతప్ప ఆ కార్యక్రమం పూర్తి కాదు. ఏ పని ఆంధ్రులకు జరగడంలేదు. ఆనాడు విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ వస్తుందని చెప్పి, నమ్మించి, ఆ ఉద్యమానికి తీరని నష్టం కలుగజేశారు. ఆ విషయంలో ప్రభుత్వం గట్టిగా నిలబడి మన రాష్ట్రానికి కావలసిన పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకుపచ్చి చదువుకొన్నవారికి అందులో ఉద్యోగాలు ఇచ్చేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎక్కడా ఉద్యోగాలు లేవని ప్రభుత్వం చెబుతున్నది. అటువంటప్పుడు ఈ చదువు వల్ల ఉపయోగం ఏమిటి? ఇంజనీరింగ్ మొదలైనవి చదువుకొన్నవారు ఏమి కావాలి? చదువుకొన్నవారికి ఉద్యోగాలు ఇవ్వలేకపోతే యీ కళాశాలలు మూసివేయమని కోరుతున్నాను. అనేక వేల రూ.లు ఖర్చుపెట్టి చదువుకొన్న విద్యార్థులకు ఉద్యోగాలు చూపించవలసిన బాధ్యత యీ ప్రభుత్వంమీద ఉంది. కలక్టరేట్, తాలూకా ఆఫీసు, పంచాయితీ సమితులలో చిన్న చిన్న ఉద్యోగాలు ఉన్నవి. వాటికి పెద్ద క్వాలిఫికేషన్స్, మెరిట్ అవసరం లేదు. దానికి డిగ్రీ ఉంటే సరిపోతుంది. ఎటువంటి ఆర్థిక స్థోమతగాని, ఆదాయంగాని, పొలంగాని లేనటువంటి విద్యార్థులకు చదువుకొన్నవారికి అటువంటి ఉద్యోగాలు ఇస్తే బాగుంటుంది. ఆర్.టి.సి.కి సంబంధించి, పాసింజర్స్ కూర్చోనటానికి ప్రభుత్వం కొన్ని షెడ్స్ కట్టింది. కాని ఆ షెడ్స్‌లో పాసింజర్స్ కూర్చోవటంలేదు. అవి కేవలం కంట్రాక్టర్స్ డబ్బు సంపాదించటంకోరకే కట్టబడివని. ఈ విధంగా ఈ బడ్జెట్‌లో అనేక కోట్ల రూ.లు ప్రజలకు ఉపయోగం లేకుండా ఖర్చుపెట్టబడుతున్నది. పంచాయితీ సమితులలో బి. డి. ఓలు పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్ టీచర్స్‌ను అదేపనిగా ట్రాన్స్‌ఫర్స్ చేస్తూ తమ అధికారం చెలాయించటంతప్ప ఆక్కడి ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కలుగజేయటంలేదు. ఈ పంచాయితీ సమితులు పొలిటికల్ ఆర్గనైజేషన్స్‌గా అధికారంలో ఉండే కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ—అందుకు ఉపయోగపడటమే వాటినిని తప్ప మరొకటి లేదు. 1962 జనరల్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు తక్కువ వేశారనే కారణంచేత కొవ్వూరుకు 4 మైళ్ళ దూరాన ఉన్న చిన్న గ్రామాలు రెండింటిని కొవ్వూరు మునిసిపాలిటీలో కలిపేశారు. కొవ్వూరుకుగాని, కొవ్వూరు పంచాయితీకిగాని ఆ రెండు గ్రామాలు—

నంగనూరు, వేమూరు గ్రామాలు ఏమీ సంబంధం లేదని మనవి చేస్తున్నాను. ఆ కొవ్వూరు పట్టణానికి సుమారు 4 మైళ్ల దూరంగా ఆ రెండు పల్లెటూళ్లు ఉన్నవి. అవి వెయ్యి, 500 జనాభా గల పల్లెటూళ్లు. ఆ రెండు గ్రామాలు కలిపి కొవ్వూరు మునిసిపాలిటీక్రింద ప్రభుత్వం ప్రకటించింది. మొన్న జనరల్ ఎలక్షన్స్ ముందర మంత్రిగారు అక్కడకు వచ్చి యీ రెండు గ్రామాలు మళ్లీ తీసివేస్తామని, అట్లా కలపటం అన్యాయమని అక్కడి ప్రజలకు వాగ్దానం ఇవ్వటం జరిగింది. తర్వాత గెజిట్ పబ్లికేషన్ కూడ చేశారు. నిన్న మేము మంత్రిగారు చెంచురామా నాయుడుగారి వద్దకు వెడితే—వారు చెప్పింది ఏమిటంటే—డిపార్ట్‌మెంట్ తప్పు ప్రకటన చేశారు; ఇప్పుడు దీనికి టైమ్ చాలదు; ఎలక్షన్స్ టైమ్‌లో ఇపుడు చేయటానికి వీలు లేదు. ఎలక్షన్స్ జరగవలసిఉన్నది అని మునిసిపల్ మంత్రిగారు చెప్పటం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం అధికారాన్ని తమ స్వార్థంకోసం ఉపయోగించుకొంటున్నారు. వారు ప్రజలకు చేస్తున్న వాగ్దానాలు వేరు. చేస్తున్న పనులు వేరు. ఆ కొవ్వూరు మునిసిపాలిటీనుండి ఆ రెండు గ్రామాలు తీసివేయటం గురించి ఇంతవరకు ఎటువంటి ఆర్డర్ రాలేదు. ప్రభుత్వం లాండ్‌మీద పన్ను వేస్తామంటున్నారు. అది అన్యాయమని మనవి చేస్తున్నాను ఇవాళ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం లాండ్ రెవిన్యూ పూర్తిగా తీసివేస్తామని ప్రకటించారు. మనప్రభుత్వం కూడ లాండ్ రెవిన్యూ తీసివేయాలని మనవిచేస్తున్నాను. ప్రొహిబిషన్ ఎత్తివేసి, తద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వంయొక్క పనులకు ఉపయోగించి లాండ్ రెవిన్యూ రైతులమీద రుద్దకుండా చేయాలని మనవిచేస్తూ యీ అవకాశం ఇచ్చి నందులకు అధ్యక్షులకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

(శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, మన అపోజిషన్ పార్టీవారు అసలు భూమిశిస్తు వద్దు అంటున్నారు. మన పార్టీ నాయకులు పూజ్యులు (శ్రీ) బ్రహ్మానంద రెడ్డిగారు ప్రజలయొక్క అభ్యుదయ కార్యక్రమాలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ ప్రతిపాదించినటువంటి ఘనమైన బడ్జెట్ ఇది. ఇంతకు ముందు చాలా బడ్జెట్స్ చూశాము. ఇంత ఘనంతో కూడిన బడ్జెట్ మరొకటి లేదని మనవి చేస్తున్నాను. పది రూ.లు శిస్తుకట్టే ప్రతి బీదరైతుకు భూమిశిస్తు రద్దు చేశామని ప్రకటించారు.

మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలలో భూమిశిస్తు పూర్తిగా తీసివేస్తామంటున్నారని అపోజిషన్ పార్టీ నాయకులు అంటున్నారు. వివాహం ఆడినపుడు భార్యకు పుస్తెకూడ లేకుండా చేస్తామని ఏవో కబుర్లు చెబుతున్నారు. నేను ఒరిస్సా బోర్డర్‌లో ఉన్నాను. అక్కడ కాంగ్రెసేతర ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడి ప్రజలకు రక్షణ లేకుండా పోతున్నది. ఇపుడు ప్రభుత్వం 10 రు. శిస్తు కడుతున్న రైతులకు శిస్తు రద్దు చేసినందువల్ల 100 కి 70 మంది రైతులకు ఉపకారం కలిగింది వాకు 3 ఎకరాల భూమి ఉంది. మేము ముగ్గురు అన్నదమ్ములము. నాకుకూడ భూమిశిస్తు పోవచ్చును. అట్లాంటి గొప్ప కార్యాన్ని, ప్రజాహిత కార్యమున మన ప్రియతమ నాయకులైన (శ్రీ) బ్రహ్మానందరెడ్డిగారు చేతలలో చూపించారు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఇంకా చేస్తామని ప్రజలకు ఆశ చూపిస్తున్నారు మోసం చేస్తున్నారు. ఇంత ఘనకార్యం చేసినటువంటి యీ ప్రభుత్వాన్ని నేన

అభినందించకుండా ఉండలేను. అపోజిషన్ లీడర్ గారైన అన్నన్నగారు భూమిశిస్తు వద్దని చెప్పారు. నేను యీ మధ్య హరిజన కాంగ్రెస్ ఆర్గనైజేషన్ పైన చిత్తూరు జిల్లానుండి మొదలుకొని సర్కారు జిల్లాలన్నీ పర్యటించి వచ్చాను. అక్కడి ప్రతి రైతు భూమిమీద శిస్తు ఉండాలని అంటున్నారు. భూమిమీద పన్ను లేకపోతే రైతుకు అప్పు దొరకదు; రైతులకు అప్పు దొరకకుండా చేయటానికి దురుద్దేశంతో పొలిటికల్ పార్టీలు యీ పని చేస్తున్నారు; తప్పకుండా భూమిమీద శిస్తు విధించండి; తరంవారి శిస్తు వేయండి; కావలసిన శిస్తు ఇస్తాము; 10 కోట్లు కాదు, 30 కోట్లు రు. భూమిశిస్తు వేయండి, కాని మాకు కావలసిన నీరు, ఎరువులు ఇవ్వండి—అని రైతులు ఓపెన్ ప్లాట్‌ఫారమ్‌మీద చెబుతున్నారు.

ఏదో ఒక నిర్ధారణ చేసి భూమిశిస్తు వేయండి అని చిన్నరైతులు, పెద్ద రైతులుకూడ చెబుతున్నారు. కాని ఇక్కడ అపోజిషన్‌వారు భూమిశిస్తు వద్దని అంటున్నారు పేదవారికి శిస్తు తీసివేస్తామని అంటే, అది ఎందుకు తీసివేస్తారని అడుగుతున్నారు. ఇది ఏమి ధర్మమో ఆలోచించండి. పేదవారికి ఏమి ఉపయోగం చేయనిస్తారు. భూమిపై వారికి అప్పు దొరికే విధం లేకుండా చేస్తున్నారు. అసలు వివాహం చేసుకొంటే, కొన్ని లక్షల రు. ల ఆభరణాలు ఇచ్చినా—ఒక రూపాయి చెరుమానం ఇస్తేగాని—శాస్త్రయుక్తమైన భార్య కాదు. అట్లాగే భూమిపై గవర్నమెంట్‌కు శిస్తు కడితేనేకదా, రైతుకు ఆ భూమిపై హక్కు కలిగేది. ఇపుడు భూమిశిస్తు వద్దనిచెప్పి, వారికి భూమిపై ఉన్న హక్కు తీసివేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. భూమి తరంబట్టి, బ్రిటీష్ కాలంలో వేసిన పన్నుకంటె పెచ్చు వేయండి కాని మాకు కావలసిన సౌకర్యాలు చేయండని రైతులు అంటున్నారు. ఈ ప్రభుత్వం మంచిపనులు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి మంచి ఘనత ఉన్నది, మంచి బలం ఉన్నది ఈ ప్రభుత్వంయెడల నూటికి 90 మంది ప్రజలకు విశ్వాసం ఉన్నది. ప్రజాహితమైన పనులు మా పార్టీ నాయకులు చేస్తుంటే ప్రజలు హర్షధ్వానాలు చేస్తున్నారు. కీర్తిశేషులైన ప్రకాశంపంతులుగారు 10రు.లలోపు శిస్తు రద్దు చేయాలన్నారు. వారి జ్ఞాపకార్థమైనా—యావత్ ఆంధ్రదేశానికి ఇది ముఖ్యమైనది. నూటికి నూరుమంది ప్రజలు హర్షిస్తున్నారు భూమిశిస్తు తప్పకుండా ఉండాలి ప్రతిపక్ష సభ్యులు ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదంటున్నారు. ఏ శాసనసభ్యుడైనా—వ్యవసాయరంగంలోగాని—తదితర రంగాలలోగాని గత పది సంవత్సరాలకు, ఇప్పటికి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవో చూడండి. Electricity ఉన్నచోట ఎకరానికి 30 బస్తాలు వరకు పండించే అవకాశం మా జిల్లాలో కలుగుతున్నది. రాయలసీమలో యింకా పెచ్చు పండిస్తున్నారు. బావి ఉన్న చోట్లకూ electricity యిస్తున్నారు. Lift irrigation ఉన్న రెండువందలు, మూడువందలు ఎకరాలలో మూడు పంటలు పండే అవకాశం కల్పిస్తున్నారు ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఎరువులు కావలసివచ్చి వస్తున్నాయి. Supply అవుతున్నాయి, కొంతమంది బ్లాక్ మార్కెటు దారులు ఉన్నారు. మా పార్టీలో ఉన్నాడు. వారి పార్టీలో పెచ్చు మంది. ఇలాంటి వారివల్ల దుర్వినియోగం జరుగుతున్నది. కాని వ్యవసాయ రంగంలో

అనేక హైన ప్రోత్సాహములు ఈ ప్రభుత్వం కలిగిస్తున్నందుకు నేను గర్విస్తున్నాను. విద్యారంగంలో ఏ గ్రామం చూసినా 10 యిళ్ళు ఉన్నచోట ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడు. మా జిల్లాలో 1952 వ సంవత్సరంలో 11 high schools ఉండేవి. యిప్పుడు 165 high schools ఉన్నాయి. మూడు కాలేజీలు పెట్టారు. ఇంకా Polytechnic Schools ఉన్నాయి. విద్యారంగంలో ఒక జిల్లాలోనే 165 high schools ఉన్నప్పుడు దేశం మొత్తం మీద ఎన్ని high schools ఉన్నాయి. ఎంత development అయింది ఎంత ప్రజాహితమైన కార్యక్రమాలు జరుగుతున్నాయో చెప్పడానికి నేను గర్విస్తున్నాను, సంతోషిస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఏదో ఒ ఆశపడి పోతున్నారు. నిజంగా హృదయ పూర్వకంగా నేను చెపుతున్నాను. ధరలు పెచ్చు అయినాయని, వారి బీతాలు చాలవని elections లో ప్రభుత్వానికి పూర్తిగా against చేశారు అని చెప్పక తప్పదు. ఏ డిపార్టుమెంటు వారు అయినా సరే కాంగ్రెసు వారికి against గానే చేశారు. Officers ఏమో కాంగ్రెసు పార్టి వారికి చేస్తున్నారు అని opposition party వారు చెపుతున్నారు. నా election లో అందరు స్వతంత్ర పార్టి officers వచ్చారు ఎద్దుకు వేయము అని చుక్కకు వేసేవారు. ఈ వేళ ఎన్ని polling stations చూసినా గాని చుక్క చుక్కే అని చెప్పేవారు. మరి వారి కోపము నాయందో లేక గవర్నమెంటు యందో తెలియదు. వారు నపనాగరికతంలో ఉన్నారు. ప్రతి ఆఫీసరుకు కూడ కోపం తప్పకుండా ఉన్నది. ఈ విషయంలో మటుకు ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలి. కమ్యూనిస్టు ప్రభుత్వం అయినా ప్రభుత్వాన్నే బలపరచాలి. ప్రతి ఆఫీసరు కూడ group system లో పార్టి system లో పనిచేస్తున్నారు. మా జిల్లాలో నాకు తెలుసు. ఆలాంటి పార్టి భేదం లేకుండా ఏ ప్రభుత్వం వచ్చినా ఒకటే అనే రస్తాలో ఆఫీసరులు చేయడానికి తగిన ఏర్పాటు చేయాలి. ఈనాడు ప్రభుత్వం పలుతున్నటువంటి యింత గట్టి వాయక త్వాన్నే పడగొట్టడానికి చూసిన officers రేపు పాకిస్తాన్ ఏజంటులుగా ఎందుకు ఉండరు. ఇక్కడ పాకిస్తాన్ ఏజంటులు కూడ ఉండవచ్చు. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగస్తుల మీద గట్టి చర్య తీసుకోవాలి. ఎందుకు వాళ్ళకు పార్టి? కాంగ్రెసు పార్టి వచ్చినా, ఒకటే, స్వతంత్ర పార్టి వచ్చినా ఒకటే

[Mr. Speaker in the Chair]

ధరలు విపరీతంగా ఉన్నాయి. బెజవాడలో ఒక కిలో చింతపండు 4½ రూపాయలు అమ్ముతున్నది. ఇక్కడ అయిదు రూపాయలు అమ్ముతున్నది. ఆలాగే బస్తా కందిపప్పు 250 రూపాయలు అమ్ముతున్నది. గవర్నమెంటు control rate 90 రూపాయలు అయితే 125 రూపాయలు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఇదంతా పోలీసు అధికారులకు ఏందుకు తెలియదు వారు అవినీతిని చూపిస్తున్నారు. మన కళ్ళముందే అమ్ముతున్నారు. M.L.A. Quarters canteen లో ఈ దినం బియ్యం 90 రూపాయల ఏనో ఇస్తిక్ మాలిన బియ్యం, ఇవ్వాళ శాసనసభ్యులు తిండికూడా తినలేరు. 130 రూపాయలు యిస్తే మంచి బియ్యం అక్కడే యిస్తున్నారు. అలాగే కందిపప్పు 190

రూపాయలది 250 రూపాయలకు అమ్ముతున్నారు. ఆ చుట్ట పంచిపెట్టు కూడ సరిగా పెట్టలేడు. శాసనసభ్యులకే దొరకనప్పుడు ఊరులో సామాన్య జనానికి ఎలా దొరుకుతుంది? ఇక్కడ Police I. G. ఏమి చేస్తున్నాడు? C. I. D. లు ఏమి చేస్తున్నారు. గవర్నమెంటు ఏమి చేస్తున్నారు. ఇదంతా ప్రభుత్వ ఉద్యోగస్థుల తాలుకు కుట్ర ప్రభుత్వం మీద అసంతృప్తి తెచ్చి ఏదో నాటకం బూటకం చేయాలనుకుంటున్నారు. కాని బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం సుస్థిరంగా యింకో 2½ సంవత్సరాలు ఏకగ్రీవంగా జరుగుతుంది ఆయన ఈ అరాజకాన్ని పోగొడుతున్నాడు. నిజమైన రామరాజ్యం చేస్తాడు అని వినయపూర్వకంగా ఆ ఫీసరులకు నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ యిదిగో అదిగో అంటాడు, 100 రూపాయలు జేబులో వేసుకొని case తప్పించేస్తున్నాడు. ఇంక అన్యాయం ఎందుకు జరగదు? ఎంత మంచి నాయకుడైనా యివన్నీ ఎవరు చూసుకుంటారు? గవర్నమెంటు అధికారులంతా చూసుకోవాలి. దయచేసి ఈ విషయంలో గట్టి చర్య ఫుడ్ మినిస్టర్ గారు తీసుకోవాలి. ఫుడ్ మినిస్టర్ గారు అన్ని విధాల తలివి తేటలుగల మనిషి. దొంగలు ఎక్కడ ఉన్నారో పట్టుకోవాలి. దొంగ నిలువలు తీయించాలి. చౌక ధరకు అమ్మించాలి. మద్రాసు గవర్నమెంటు రూపాయికి 1½ సేరు అమ్ముతూ ఉన్నదని అంటారు మన ఊరు నుంచి తిసుకపోయి, వారు ఊరికనే paper లో ప్రకటన చేస్తున్నారు. మన ఊరిలో వారికి ప్రభుత్వం మీద అసంతృప్తి తేవడానికి తగిన ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగస్తులు చేస్తున్నట్టువంటిది. దీనికి ప్రభుత్వ C.I.D. ద్వారా మంచి గట్టి ఏర్పాటుచేసి ఉద్యోగుల యొక్క దృక్పథాన్ని మార్చితే రామరాజ్యం తప్పకుండా అవుతుందని నాయొక్క నమ్మకం. ఉద్యోగుల ధోరణి మారి ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించి ప్రజాహిత కార్యక్రమాలలో నేనే ప్రభుత్వం అన్న ఉద్దేశ్యంతో Officers అంతా చేసి ఈ నాయకత్వాన్ని సుస్థిరం చేయవలెనని వినయపూర్వకంగా ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, ఈ budget పై విమర్శ నిన్నటినుంచి సాగుతున్నది. ఈ budget లో తుదముట్ట తేలింది ఏమిటంటే-అభివృద్ధి ప్రణాళికలు, అవసరమైన సమస్యలు వచ్చినప్పుడు డబ్బులేదు అనే మాట ప్రతి మంత్రిగారు చెపుతూ escape అవుతున్నారు. ప్రభుత్వం అన్ని రంగాలలో ఏ పని చేయాల్సన్నప్పటికినీ అన్ని హక్కులు ఉండి ప్రభుత్వం బాధ్యతతో చేయవలసిన స్థితి ఉన్నప్పుడు, ఈనాడు ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి ప్రణాళికలు అవసరమో, తెలుసుకొని ఆ అభివృద్ధిని సాధించడము కోసము ఏవేవి ముందు చేయాలో ఏవేవి ప్రజలకు అవసరము అనే విషయాన్ని గుర్తించుకొని budget తయారు చేసిఉంటే ఈ సమస్య వచ్చి ఉండేదికాదు. ఒక్కసారి ఆలోచించండి. గతించిన 20 సంవత్సరాలలో మన ప్రభుత్వం ఏర్పాటుచేసిన budget, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రణాళికలు, ఈ కార్యక్రమం అంతా చూస్తూ ఉంటే-ఖర్చుపెట్టిన డబ్బు ఎంత, మనకు జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయాన్ని ఎవరికి

వారు తరని చూసుకున్నట్లయితే అర్థం అవుతుంది. ఈ రోజు మాట్లాడిన ప్రథమ సభ్యులు చెప్పారు. ఎక్కడైతే అధికార బలం ఉన్నదో అక్కడ మాత్రం సక్రమంగా పనులు జరుగుతున్నాయి. సరైన representation లేనటువంటి చోట పనులు జరగడంలేదు అనే విషయం నగ్న సత్యం అని నేను ఒప్పుకుంటున్నాను. ఈనాడు గ్రామాభివృద్ధి ప్రణాళిక ఎత్తుకున్నా డబ్బు లేదు అంటున్నారు. డబ్బు సంపాదించే మార్గం ఎలా? డబ్బు చేకూర్చుకునే పథకాలు ఏమిటి అనేది ఎందుకు ఆలోచించుకోలేకుండా పోతోందనే విషయాన్ని మనం విమర్శించాలి. మద్రాసు ప్రభుత్వం ఈనాడు ఆహార సమస్యలో వెనుకబడి ఉన్నాము అనే విషయాన్ని గుర్తించి అన్ని శాఖలు ఏకమై, ఏకదీక్షతో ఆహారాన్ని ఎలా సంపాదించాలి, ఎన్నికలకు పూర్వం ప్రజలకు యిచ్చిన మాట ప్రకారం రూపాయికి 1½ సేరు బియ్యం వేస్తేనేగాని మేము జీతాలు తీసుకోము అని శాసనసభ్యులు మంత్రులు దీక్షబూని ఈనాడు అన్ని కార్యక్రమాలు అట్టే పెట్టి ఆహార సమస్యను పరిష్కారం చేయడముకోసం కష్టపడి ప్రజలను మెప్పించి అనేక రకాల కట్టు దిట్టాలతో procurement చేసి రూపాయికి సేరున్నర బియ్యం వేయడానికి తయారు అయినారు. వారు వేసిన పథకాలన్నిటికీకూడ అనేక రకాల అడ్డు వెట్టారు. ప్రొక్యూర్ మెంట్ గట్టిగా పండిస్తే చేస్తాము లేకపోతే నిలివేస్తాము అన్నారు. పండించకపోతే పండించని రైతుయొక్క భూమి తీసుకొని దున్ని పండించేవారికి యిస్తామని గట్టి నినాదాలు యిచ్చారు. ఈనాడు దేశంలో ప్రజలకు వున్న సమస్యలు ఏమిటి అని వాటినిగురించి పరిష్కారం చేయడానికి ఎందుకు వూనుకోవడంలేదోనని వింతగా వుంది. డబ్బు వచ్చే విషయం ప్రభుత్వానికి తెలియదా? మంత్రులను, ముఖ్యమంత్రిగారిని, ఇతర సభ్యుల నందరినీకూడ ఒకసారి మర్యాద రామన్న సినిమా చూడమని కోరుతున్నాను. అందులో మూడు మాసాలు రాజుగా చేసి ప్రజల కష్టనష్టాలు తీర్చి ప్రజలు సంతృప్తివడేటట్లుగా పరిపాలన సాగిస్తానని ఆ మర్యాద రామన్న చేసినట్లయినా-అతనిని అనుకరించినా మనం మన దేశాన్ని బాగుపరుచుతామని చెబుతున్నాను. డబ్బు వచ్చే పథకాలు గుర్తించి సక్రమమైన రీతిలో ఆచరిస్తే బోలెడు డబ్బు రావడానికి అవకాశాలున్నాయి. సెంట్రలు గవర్నమెంటు డబుల్ లైను వేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన క్వారీలనుంచి తెల్లరాయి తీసుకు వెడుతున్నది. మన ప్రభుత్వం దానిని గమనించినట్లు లేదు. ఒక సత్యవీడు తాలూకాలో రోజుకు 150 లారీల రాయి తీసుకువెడుతున్నారు. దానికి డ్యూటీ వేస్తే కొన్ని వేల రూపాయలు మనకు లభిస్తాయి. రెవిన్యూ డిపార్ట్ మెంటు, పంచాయతి సమితి, జిల్లాపరిషత్తుకూడ అది చూడడం లేదు. రెవన్యూ ఇన్ స్పెక్టరు, కరణం, మునసబు-వారు తినేస్తున్నారు గాని ప్రభుత్వానికి రావడం లేదు. డబ్బు వచ్చే విషయాలు ఎందుకు గమనించడం లేదు? సూళ్లూరుపేట ప్రాంతములో జిప్సం, గుల్లసున్నపురాళ్లు ఇలాంటివి కొన్ని వేల ఎకరాలలో వున్నాయి. వాటిని వైకి తీసి, సరిగా డ్యూటీలు వేసినట్లయితే ప్రభుత్వానికి డబ్బు వస్తుంది. ఎప్పుడోకాని పూర్తికాని ప్రణాళికలు తీసుకొని ఇతర దేశాలనుంచి అప్పుతెచ్చి, లాటరీ టికెట్స్ వలెగాని, 4 పర్సంటు లోను

యివ్వండి, బాండ్స్ యివ్వండి అని ప్రజలను పీక్కు తింటున్నారు. బడ్జటులో వుండే డబ్బు కంటె ఎక్కువ ఖర్చుచేసి బడ్జటు లోటు అని చెప్పడానికి అవకాశం వుండే డిమాండు ఏదైనా వుందా అని ఆలోచించాలి. వర్షం లేదు, కరువు వచ్చింది అంటారు. ఫామిన్ రిలీఫ్ ఫండుకు-ఎంతమంది బిచ్చం ఎత్తలేదు, ఎంతమంది నాటకాలు ఆడలేదు, సినిమారంగంనుంచి ఎంత డబ్బు వచ్చింది, ధనికుల దగ్గరనుంచి ఎంత డబ్బు వచ్చింది-దానితో అప్పటికప్పుడువచ్చే అవసరాలను ఉపయోగిస్తున్నారు తప్ప బడ్జెటునుంచి ఒక రంగంనుంచి మరో రంగంలో ఖర్చుపెట్టే అంశం ఒక్కటికూడ లేదని మనవిచేస్తున్నాను. మంత్రులు, శాసనసభ, ప్రభుత్వంకూడ ఒకటే గుర్తించాలి. మనం ఇక్కడ వుండేది 5 సంవత్సరాలే. మన వ్యాయామంలో ఒక రంగంలో దీక్షతో శాశ్వతంగా ఒక వర్కు చేసి ఏ విధమైన కొరత ఆ రంగంలో లేకుండాచేసే మనస్థత్వం ఏర్పాటు చేసుకోవాలి. అట్లా చేస్తే మదరాసులోవలె అన్ని రంగాలలోకూడ అభివృద్ధి సాధించుకోవచ్చు. మదరాసులో వారు ఇన్ని సంవత్సరాలనుంచీ పారిశ్రామిక రంగంలో ప్రబ్రహ్మండమైన కృషిచేసి ప్రపంచాన్ని అధిగమించారు. ఈనాడు ఆహారం విషయంలో అటువంటి పథకం వేసుకుని వారు కృషి చేస్తున్నారు. మనం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడివున్నాము. మనకు పరిశ్రమలు వృద్ధి కావాలంటే అందుకు ముఖ్యమైన ఉక్కు పరిశ్రమను పెట్టాలని ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం మనలను చిన్న చూపు చూస్తోందని ప్రబ్రహ్మనందరెడ్డి గారు ఒక స్టేటుమెంటు చేశారు. దానిని చూచి అందరూ ఉద్రేకులై, విద్యార్థులు అంతా కలిసి ఆంధ్ర రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తేనే మనం బాగుపడడానికి అవకాశం వుంటుందని కంకణం కట్టుకుని ఉద్యమం లేవదీశారు. ఏమైనా పనులు సాధించాలంటే ఆందోళన కావాలి, విప్లవం కావాలి అని మంత్రులేకాదు చరిత్ర బోధిస్తోంది, రామాయణకాలంలో విప్లవం చెలరేగించిన చిన్న పిల్లలను లవకుశులను-ఏకైక నాయకుడైన శ్రీరాముని ఎదిరించి, నిందిస్తే ఆ చక్రవర్తి ఏమి చేశాడు ? అయ్యో, చిన్న పిల్లలు అని ఎక్కు పెట్టిన బాణమును నిలిపి శాంతంగా కనిపించాడు. కాని, మన హక్కుకోసం పరిశ్రమలను వృద్ధి చేసుకోవాలని, మన ప్రభుత్వం కూడ చేసుకోవాలని పెద్దల ఆదేశముతో, విద్యార్థులు ముందుకువచ్చి ఉద్రేకంతో చెలరేగితే నిలువునా నిక్కచ్చిగా కాల్చి చంపిన యీ ప్రభుత్వం పరిశ్రమలను ఎట్లా వృద్ధి చేస్తుంది అని మాకు నిరాశజనకంగా వుంది. మనకు కావలసినది ఆహారం, కొంప, గుడ్డ, ఈ మూడు సాధించడానికి మార్గము ఆలోచించి, దీక్షతో పని చేస్తే నాడే సాధించగలుగుతాము. మహాత్మాగాంధిగారు చెప్పినట్లుగా ప్రజాస్వామ్యములో, ప్రజా ప్రభుత్వములో ఆహార సమస్య, ఆర్థిక సమస్య తీర్చి తరువాత వెనుకబడిన హరిజన, గిరిజన అభివృద్ధిని కాంక్షించాలి. వారికి సరైన మార్గాలు చూపెట్టాలి. ఇప్పటికి 20 సంవత్సరాలు గడిచాయి. 50 లక్షల ఎకరాల భూమిని 17 లక్షల కుటుంబాలకు పంచుతామని ఆనాడు ఇచ్చిన రిపోర్టు చదువుతుంటే నోరు ఊరుతుంది. ఈనాడు ఎంతమంది హరిజనులకు భూమి పంచారో చెప్పగలరా? నిరాధారంగావున్న వేద హరిజనమనికైనా ఎక్కడైనా ఒక్క ఎకరం బంజరుభూమి అయినా యిచ్చినట్లు రిపోర్టు వుంటే చెప్పండి.

హరిజనుడు అప్లయి చేస్తాడు. ఆ రెవిన్యూ ఇన్స్పెక్టరు ఆ వూరిలోవున్న రైతులకు ఇంటిమేషను యిస్తారు. 5 ఎకరాలకోసం ఒక హరిజనుడు అప్లయి చేశాడు, నీవు ఒక అబ్జక్షను పిటిషను పెట్టు అని చెబుతాడు. అతని దగ్గర వందరూపాయలు కొల్టేస్తారు. ఇతనికి అబ్జక్షను వచ్చింది, నీకేమీ లేదు అంటారు. ఇతని దగ్గర వంద రూపాయలు తీసుకుంటారు. కోర్టుకు పోతుంది. ఇట్లా 5, 6 సంవత్సరాలు గడచిన తరువాత ఒకటి రెండు ఎకరాలు దక్కుతుంది. వీరు ఖర్చు చేసిన డబ్బుతో 4 ఎకరాలు కొనడానికి అవకాశం వుంటుంది. ఇట్లా ప్రతి గ్రామంలోకూడా జరుగుతోంది. శాసనసభ్యులైనా, పంచాయతీ ప్రసిడెంటు అయినా, ఏ నాయకులైనా గాంధిగారు చెప్పిన విధానం అనుసరించి వేద హరిజనులకు, గిరిజనులకు భూములు పంచే విధానంలో న్యాయంగా ప్రయత్నం చేసి యిచ్చారా, గుండెమీద చేయి వేసుకొని చెప్పమని అడుగుతున్నాను. ప్రభుత్వం సరిగా భూములను ఎందుకు పంచడం లేదు ? గృహ నివేశాలకు కాన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఎక్కడ ఏ ప్రాంతములో హరిజనులు యిళ్ళు వున్నాయి ? కొత్త ఎం. ఎల్. ఎ. క్వార్టర్సుకు, పాత ఎం. ఎల్. ఎ. క్వార్టర్సుకు ఇక్కడ ఎంత డిఫరెన్సు వుందో అట్లాగే యిటువంటి తేడాలు ప్రతి ప్రాంతములోకూడా వున్నాయి. మన దేశంలో మన ప్రభుత్వం ఆదర్శవంతం కావాలంటే ముఖ్యంగా హరిజన సమస్యలు తీర్చాలి. ఆ తరువాత పారిశ్రామికంగా బాగుపడడానికి అవకాశం వుంటుంది. గున్నయ్యగారు భూమిశిస్తు రద్దుచిస్తే ఆస్తి హక్కు పోతుందనడం చాల విస్మయం కలిగించింది. భూమి శిస్తు పోయినంతమాత్రాన ఆస్తి హక్కు పోదు. గున్నయ్య గారు వేద హరిజనులకు మసీపోతుందంటున్నారు. అసలు వేదవారికి ఎంతమందికి భూములు వున్నాయి. పది రూపాయల లోపు శిస్తుకట్టే వారు 40 లక్షలమంది వుంటారని రెవిన్యూమంత్రిగారన్నారు. కాని, అటువంటి వారు 4 వేల మందికూడ వుండడమనేది పెద్ద సందేహం. భూమిశిస్తు పూర్తిగా రద్దు చేయాలని మేము చెప్పడంలేదు కాని అందరికీ అంటుబాటులో వుండేటట్లు చేయాలి. ప్రొహిబిషను చట్టాన్ని రద్దు చేసి దాని ద్వారావచ్చే డబ్బువల్ల మనకు వున్న నష్టాన్ని పూరించుకోవాలి. మన ముందున్న బడ్జటును సరైన పంథాలో విమర్శించుకొని పనిచేసే రంగాలలో ఖర్చుచేసి అభివృద్ధి పరచాలో చూచి, ప్రజలు అవసరాలు గుర్తించి, ఎక్కువగా అవసరమైన పనులకు కేటాయించి, తణిమ్మాది అటూ ఇటూ సర్దడానికి చూడాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కె. మునుస్వామి:—పాతM.L.A. Quartersతో ఒక దానికి మరొక దానికి మధ్య మోకాలిబంటినీళ్ళు.

మిస్టర్ స్పీకర్:—రిపేరు చేయాలి అంటారు.

(శ్రీ) కె. మునుస్వామి:—దారి బాగుచేయించాలి.

(శ్రీ) ఆర్. మహానంద:—అధ్యక్షా, ఈ బడ్జెటు సామాన్య ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తయారు చేసినది కాదని మనవిచేస్తున్నాను. లోగడ రాష్ట్రంలోని జమీందారీ ప్రాంతాలను ప్రభుత్వం తీసుకున్న తరువాత ఆ

ప్రాంతాలు అభివృద్ధికి సరియైన కృషి జరుగలేదు. ప్రక్కన ఉండే రైతాంగారీ ప్రాంతాలలో మాదిరి తరతరాలుగా జమీందారీ పాలనలో ఉన్నా సీటి వసతులు, రోడ్లు, ఆసుపత్రులు మొదలైనవాటి విషయంలో ఎంతో వెనుకబడి ఉన్నారు. వాటిని జమీందారీ ప్రాంతాలతో సమానంగా తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగలేదని మనవిచేస్తున్నాను. దర్శి తాలూకాకు సంబంధించి 120 గ్రామాలలో 120 చెరువులు రెండు మూడు సార్లు నిండితేనే కాని అక్కడ సాగు కాదు, పంచాయితీ సమితి ద్వారా సంవత్సరానికి 10, 15 వేలు ఇస్తున్నారే కాని 120 చెరువులకు 10 వేలు, 20 వేలు ఏమి సరిపోతుంది? భూములు బాగున్నాయా, కట్టలు బాగున్నాయా! ఏమీ బాగులేనపుడు అన్నీ బాగు చేస్తేనే కాని ఆయకట్టు సాగు కావడానికి అవకాశాలు లేవు. ఇటువంటి వెనుకబడిన ప్రాంతాలకు సదుపాయం కలిగించడానికి మైనర్ ఇరిగేషన్ క్రింద పెచ్చు మొత్తాలు కేటాయించారా అంటే ఈ బడ్జెటు ఏమీ లేక పోగా లోగడ కూడా ఏమీ లేదు. నాగార్జున సాగర్ కుడి కాలువ మాకు వస్తుంది. ఈ పరిస్థితి బాగు అవుతుందని మేము అనుకుంటే కుడి కాలువ సైలేవెలులో పేయడంవల్ల లక్ష ఎకరాలు వరకు సాగు అవుతుందని మేము అనుకుంటే ఈ రోజున లోలేవెలు చేయడం వల్ల 20 గ్రామాలకు లాభం లేకపోగా 40 వేల ఎకరాలకు వచ్చే నీటి సదుపాయం లేకుండా పోతుంది. మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము. క్రొత్త డివిజన్లు ఏర్పాటు చేసారు. 15, 16 రోజులుగా లెవెల్సు చేస్తున్నారు. నేను అక్కడ కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి వచ్చినందువల్ల కొంత ప్రచారం జరుగుతోంది. మేము నెగ్గితేనే నాగార్జున సాగర్ రెండవదశ నిర్మాణం, లేకపోతే దర్శితాలూకాలో లక్ష ఎకరాలు సాగు కావని లోగడ చెబుతూ వచ్చారు. ఇపుడు 20 గ్రామాలకు వచ్చే లాభం కూడా లేకుండా పోతుంది అంటే కాంగ్రెసు అభ్యర్థిని ఓడించడంవల్లనే అని చెబుతున్నారంటే ఎంత వరకు నిజమని అడుగుతున్నాను. ఆ ప్రాంతాలకు పెచ్చు లాభం కలుగడానికి అవకాశం ఉన్నది. నాగార్జున సాగర్ కుడి వాలువవల్ల తప్ప అక్కడ సీటి వసతి కలుగడానికి అవకాశం లేదు. కనుక దీని విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధవహించి సైలెవెలులోనే కాలువ ఉండేటట్లు చేయాలి. ఖోస్లా సూచనలు మేరకు టన్నెలు కట్టాము; అనకట్ట కట్టాము. ఇటువంటపుడు ఏదో నాలుగైదు కోట్లు savings ఉంటుందని 20 గ్రామాల ప్రజలకు ఉపయోగం లేకుండా చేయడం న్యాయం కాదు. మా ఒక్క తాలూకాలోనే కాక వినుకొండ, మార్కాపురం తాలూకాలో కూడా affect అవుతాయి. త్రిపురాంతకం నుంచి వెళ్ళే కాలువలు తంగిరాల నుంచి వెళ్తే ఎంతలో లెవెలు అవుతుందో ఆలోచించండి. దుర్భరమైన కామానికి గురి అయే గ్రామాలు అవి. రావణాసురుడు కుర్చుణకు అరడాం ఇచ్చిన ప్రాంతాలని చెప్పుకునే అక్కడ లాభం లేకుండా చేయడం చాలా అన్యాయం. మా ప్రాంతాలవారికి ఇక ఎలాంటి మోహం లేదని మనవి చేస్తున్నాను. మా తాలూకాలో 500 మోట బావులున్నాయి. మోట తీట ఉంటే ఎప్పటికి తీరుబడి ఉండదు అంటారు. ఇటువంటి నేర్పర్యం నుంచి వారిని గట్టించాలంటే ఎలక్ట్రిసిటీ కావాలికదా. దర్శితాలూకాలో 150 గ్రామాలలో

ఒక్క గ్రామానికి ఎలక్ట్రిసిటీ సప్లై అయినది. ఇది ఎంత అవమానకరమైన విషయమో, ఎంత నిర్లక్ష్యమో ఆలోచించి చూడండి. ఎన్నికల సమయంలో జనవరిలో పది గ్రామాలకు ఎలక్ట్రిసిటీ వస్తుందని మూడు స్కీములకు శంకుస్థాపన చేసారు. సిమెంటు స్తంభాలు అక్కడ చేర్చారు. ఇపుడు ఏమంటున్నారంటే ఆ నాడు శాంక్షన్ చేసారు కాని బడ్జెటులో ప్రొవిజన్ లేనందువల్ల నిలుపుదల చేసారు అని వ్రాత మూలకంగా ఒంగోలు నుంచి నాకు తెలియజేసారు. చీఫ్ ఇంజనీరుగారికి మీ అభిప్రాయాలను వ్యక్తపరచండి అని అన్నారు. ఏ పార్టీకి సంబంధించిన వారు వచ్చినా సామాన్య ప్రజలను అభివృద్ధి చేయాలికదా.

మిస్టర్ స్పీకర్:—మీ భయం ఏమిటి ? కాంగ్రెసు కాన్‌డిడేటును ఓడించారు కాబట్టి వారు చెప్పినవి implementation కావనా !

(శ్రీ ఆర్. మహానంద:—కాంగ్రెసును ఓడించారు కాబట్టి మీకేమీవీరావనే apprehension కలిగిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:—ఎలక్షన్ ముందు కాంగ్రెసువారు చెప్పినవి implement చేయాలని కోరండి.

(శ్రీ ఆర్. మహానంద:—వారు చెప్పినవి పూర్తి చేయాలని కోరుతున్నాను. బడ్జెటులో ప్రొవిజన్ చూపించి అమలుచేయాలని కోరుతున్నాను. Taken over estates లో సర్వే. సెటిల్మెంటులు చేయడంలో రైతులకు చాలా అన్యాయం జరిగింది. ఒకనిపేర ఉన్నది మరొకరిపేర పడింది. పట్టాభూమి అయితే అనాధీనంగానో పోరంబోకుగానో సర్వే చేశాయి. దీనితో సర్వే డిపార్టుమెంటువారికి అనేక అర్జీలు పెట్టుకుని పరిష్కరించుకోవలసిన పరిస్థితులు వస్తున్నాయి. రైతులు ఎంతో కష్టనష్టాలకు గురిఅయి కోర్టులకు వాపలసిన స్థితి పడుతోంది. సర్వే సెటిల్మెంటులలో ఒరిగిన అన్యాయాన్ని అరికట్టడానికి సెటిల్మెంటు డిపార్టుమెంటు చేతనే ఇవన్నీ పరిష్కరింపజేయాలి. పొదిలి తాలూకాలో దొంతలపాడు కరణంతో ఒక సాయెబు దున్నుతూంటే, జీతగాడుగా ఉంటూ దున్నుతూంటే, వాది అని జీతగాడు చెప్పినందువల్ల కరణంగారితోట సాయెబు వేర పడిందంటే ఏమి చెప్పాలి. దానిని మార్చడానికి నాది కాదని సాయెబును వ్రాసి ఇవ్వమని అడిగితే నాకు భాగం ఇస్తే వ్రాసి ఇస్తాను అంటున్నాడు. ఇటువంటివి అనేకం జరిగాయి. Classification of land లో అనాధీనం, పోరంబోకు అవడంవల్ల పందల కేసులు సెటిల్మెంటు డిపార్టుమెంటులో ఉన్నాయి. ఇవి పరిష్కారం కావడానికి అవకాశం లేదు. రైతులు చాలా దూరం పోయి ప్రయత్నం చేయలంటే బాధగా ఉన్నది. సెక్షన్ 11 క్రింద టయింలేదనేది కాకుండా రివెన్యూ డిపార్టుమెంటు ద్వారా తహసిల్దారులు పరిష్కారం చేసే పద్ధతి కలిగించాలని మనవి చేస్తున్నాను. సెక్షన్ 8 (2) (డి) ని సరిగా సవరించవలసిందిగా ఎస్టేటు అబాలిషన్ యాక్టు క్రింద జిరాయితీ విషయమై కోస్తాత్రియం గ్రామాలలో ఇబ్బందిగా ఉన్నది. సమగ్రమైన సవరణ తెచ్చి ఏ గ్రామాలకు వర్తించేది సమగ్రమైన లిస్టు ప్రకటించకపోతే చాలా కష్టాలు

పడుతున్నారు చెల్లాయిపాలెం రైతులు సుప్రీంకోర్టు వరకు పోయి తీర్పు తెచ్చుకున్నారు ఎంతమందికి ఆటువంటి అవకాశంఉంటుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో నెల్లూరుజిల్లాలో దక్షిణాన ఉన్న తాలూకాలకు మోక్షం లేదు. సోమశిల ప్రాజెక్టు కావాలనే ఆందోళన చాలా రోజులనుండి జరుగుతోంది. మద్రాసుగవర్నమెంటు మద్రాసుకు నీరు కావాలని అంటున్నారు. ముఖ్యమంత్రి గారికి తెలుసును, అవకాశం ఉంటే ఖర్చు వారేమైనా భరిస్తే సోమశిలప్రాజెక్టు మనకు వచ్చేటట్లు చూడాలి. సబ్సిడీ బాపుల క్రింద రైతులకు సహాయం చేశారు. రైతులకు తెలియక కొన్ని పొరపాట్లు జరిగితే వారు మొత్తాన్ని penal interest తో వసూలు చేస్తున్నారు. దరఖాస్తులు పెట్టేటప్పుడు ఇచ్చిన సర్వే నెంబరు, బావి త్రవ్వించిన తరువాత అక్కడ సర్వేనెంబరు తేడా ఉంటే చెప్పిన చోట త్రవ్వలేదు కాబట్టి పూర్తి డబ్బు ఇవ్వాలి అంటున్నారు. తాను పట్టా భూమిలో త్రవ్వుకుంటూ ఏ నాలుగవ వంతో అనాధీనంలో కలిస్తే అనాధీనం కాబట్టి గవర్నమెంటుకు పుక్కువుంది కాబట్టి పూర్తి డబ్బు కట్టవలసిందే అని చెబుతున్నారు. రైతు రు 750లు కాని రు 2000లు కాని ఖర్చుచేసి బావిత్రవ్వి నీరు పుష్కలంగా ఉంటే loose soil, revetment లేదు కాబట్టి డబ్బు ఇవ్వాలి అంటున్నారు. ఈ విధంగా చాలా ఇబ్బందిగా ఉంటున్నది.

అలా కాకుండా గవర్నమెంటు దగ్గర నుండి తీసుకున్నదానికి రెట్టింపు ఖర్చుపెట్టి శక్తినంతా వినియోగించిన రైతులపైన యీ విధముగా అనుమానపడి డబ్బు వసూలు చేసే పద్ధతి వల్ల కష్టమని మనవి చేస్తున్నాను. అదే కాకుండా మా తాలూకాలో మంచినీటి వసతిలేదు. ఫ్లోరినువల్ల వచ్చే జబ్బుకు 20 గ్రామాలు గురిఅవుతున్న విషయం 37 సంవత్సరాల నుంచి మదరాసు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మనవి చేసినాము. అప్పటి మంత్రిగారైన డాక్టరు రాజన్ గారికి చూపించాము. ఫ్లోరిను ఉంది. మనుష్యులను గిండీ యినిస్టిట్యూటు రా పరీక్ష చేశారు. ఆ నీరు త్రాగిన మనుష్యులు వికలాంగులవుతారు. నల్లపడిపోతారు ఇంకొక దారుణమైన విషయమేమిటంటే ఆ గ్రామాల పేరు చెబితేనే అక్కడ వారికి యెవ్వరూ తమ పిల్లలను యివ్వడం లేదు. ఆ విధంగా అందరూ బ్రహ్మచారులుగా ఉండిపోయే పరిస్థితి ఉన్నది. అక్కడవారు విమానం చూడాలంటే వెల్లకిలా పడుకుని చూడవలసినదేగాని తలయెత్తి చూడలేరు. అదంతా ఆ నీటిలోని ఫ్లోరిను ప్రభావమే. నీరు సమృద్ధిగా లభించే ప్రాంతాలకే పంపులు యిస్తున్నారుగాని త్రాగే నీటికి యిబ్బందిపడుతున్న ఆ 20 గ్రామాలకు మంచిపీటి వసతి కలుగజేయ మని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బంజరు భూముల పంపకం విషయంలో జమీందారీ ప్రాంతంలో యిద్దివరకు 10-5 రూపాయలు 50, వంద యెకరాలు ఆక్రమించుకొని పట్టాలు పుచ్చుకున్నారు. సెటిల్మెంటుకు పోయి వారివి తప్పించి రద్దుచేయించే శక్తి తేదు. అందుచేత మొట్టమొదట పెచ్చుఉన్న భూమిని తీసుకుంటే పంపకానికి భూమి లభిస్తుంది. దానిని ఆసెస్డు పేస్టుగా యిచ్చే పరిస్థితులు యేర్పాటుచేయాలని కోరుతున్నాను. యెలక్ట్రిసిటీ విషయంలో చిన్న మనవిచేస్తున్నాను. 1967-68 సంవత్సరం బడ్జెటులో 34లక్షలు

గుంటూరు జిల్లాకు కేటాయించారు నెల్లూరు జిల్లాకు 18 లక్షలు మాత్రమే యిచ్చారు. అది చాలదు. జమీందారీ ప్రాంతంలో ఉన్న 840 గ్రామాలకు వెంకటగిరి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి రావాలంటే ఆ డబ్బు చాలదు. వెనుకబడిన జమీందారీ ప్రాంతానికి తగినంత డబ్బు కేటాయించవలసినదిగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ ముగిస్తున్నాను.

(శ్రీ) కె. అంజనరెడ్డి (హిందూపూరు):— అధ్యక్షా, ఇంతవరకు ముఖ్యమంత్రిగారు 22 వ తేదీన సమర్పించిన బడ్జెటు వచ్చిన తరువాత నిజంగా సోషలిజము తీసుకురావాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదనేటటువంటిది బడ్జెటు చదివిన తరువాత అర్థమైనది. దేశంలో యెప్పుడూ లేనా యీ అసమానత అనేటటువంటి దానిని తొలగించాలన్నప్పుడు సోషలిజమే శరణ్యము అనేటటువంటి పరిస్థితులలో బడ్జెటునుబట్టి బడ్జెటులో అనుసరించిన విధానాలను బట్టి సోషలిజము అనేటటువంటిది బోధపడుతుంది. కాని బడ్జెటు చూసిన తరువాత యిందులో యింతకు క్రితంఉన్న పన్నులు, ఉన్నటువంటి బాధలు పరిష్కరించడానికి అవకాశం లేకపోవడం కాక మరింత మరికొన్ని పన్నులు పడే విధానం, బాధ మరింత అధికం అయే అవకాశం ఉంది. పరిస్థితులు మరింత దారుణంగా కావడానికి అవకాశం యిందులో ఉంది. అది కాకుండా క్రితం చేసినటువంటి పనిని, అప్పులు తీర్చడానికి యిప్పుడు యేదో కొన్ని లోమ్స సేకరించడం, వాటిని తీర్చడానికి ఉపయోగించడం అనే పద్ధతిలో లెక్కల గారడి మాదిరిగా ఉంది గాని ప్రజల సమస్యలను తుణ్ణంగా అర్థంచేసుకొని పరిష్కారం చేయడానికి సోషలిస్టు పద్ధతి అనుసరించే బడ్జెటుగా యిది యెంతమాత్రము లేదు. అంతేకాకుండా అంతక్రితం సమావేశంలో చెప్పినట్లు రాయలసీమ ప్రాంతం ఋణ ప్రాంతం. ఋణమానికి ప్రతీసారి కూడా గురి అవుతున్నది. అటువంటి ప్రాంతాన్ని అభివృద్ధిచేయడం కోసం శాశ్వత కరువు నివారణకోసం పథకం తయారుచేసి అమలుపరచాలి. ఋణమంవచ్చినప్పుడుదిక్కులేనంత మొత్తం ఖర్చుపెట్టి వృధాచేసే దానికంటె పథకాన్ని చేపట్టి కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ధనాన్ని సేకరించి పథకం అమలుపరి రాయలసీమ ఋణ ప్రాంతం కాకుండా చేయడానికి ప్రయత్నం చేసేటటువంటిది యే మాత్రం యీ బడ్జెటులో కనిపించడం లేదు. అంతే కాకుండా రాయలసీమ ఋణమ నివారణ చేయడానికి చాలా కార్యాలు చేపట్టవలసిన అవకాశం ఉంది. అది బావులపైన ఆధారపడిన ప్రాంతం. ఆ ప్రాంతంలో బావులక్రింద నీరు తీసి పండించడానికి అవకాశం ఉన్నది. అక్కడ యెలక్ట్రిసిటీ చాలా అవసరం. కాని యెలక్ట్రిసిటికి కేటాయించినది చాలా తక్కువగా ఉన్నది. ఆహారం విషయంలో చూస్తే యీ రోజు ఆంధ్రరాష్ట్రం ధాన్యాగారం, దేశానికి కావలసిన ఆహారాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంది అంటే మన పరిస్థితి యెట్లాఉంది అంటే ఫీఠిలో పల్లకీలమోత, యింటిలో యీగల మోత అన్నట్లున్నది. ఇతర రాష్ట్రాలకు కాస్త యెక్కువగా ధాన్యం నవ్వయి చేస్తున్నాము, మెప్పులు పొందుతున్నాము, కాని స్వరాష్ట్రంలో చూస్తే ఆకలితో అలమటించిపోతున్న ప్రజలకు తిండి దొరకని ప్రాంతాలు రాయలసీమలో ఉన్నాయి. అందుచేత యితర రాష్ట్రాల మెప్పులు పొందడానికి

అధికంగా సరఫరా చేసే విధానం సక్రమమైనదికాదు. మన ప్రాంతంలో సబ్సిడీ రేట్లుకి యిచ్చి యేరకంగా మదరాసు గవర్నమెంటు యిస్తున్నదో ఆపద్ధతిలో నైనా సరే, మన రాష్ట్రంలో యెగుమతులను తగ్గించి అయినా సరే మన ప్రాంతంలో అందరికి అన్నం పెట్టే పద్ధతి అనుసరించాలని యీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఇంతవరకు శ్రీ గున్నయ్యగారు ఒక విషయం చెప్పారు. ఇంతవరకు వేసిన పన్నులు చాలవు. అధికంగా పన్నులు వేయాలని శ్రీ గున్నయ్యగారు చెప్పారు. నేను వారితో పూర్తిగా యేకీభవిస్తున్నాను. యేదో కాస్త కాస్త కొద్ది కొద్దిగా ఒకమనిషికి స్లో పాయిజనింగు యించెడును యిచ్చినట్లు కొద్ది కొద్దిగా యిచ్చే మనస్తత్వం తెచ్చుకొట్టేదానికంటె యెంత వేయాలని అనుకున్నారో అన్నిరకాలపన్నులు రైతాంగం మీద వేసి రైతాంగంలో చలనం అయినా కలిగించి విప్లవాన్ని తెచ్చే పద్ధతి అనుసరిస్తే మంచిది. ఆరకమైన పని చేస్తే మంచిది. శ్రీ గున్నయ్యగారు అన్నట్లు వేల రెట్లు పెంచి అయినా ఆరకంగా వేసి స్థబ్దత లేకుండా ప్రజానీకంలో చేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నాను.

Mr. Speaker :— Does the hon. Member belong to Congress or is he independent ?

Sri K. Anjana Reddy :— Independent.

Mr. Speaker :—Does he not want them to come to power again.

Sri K. Anjana Reddy :-No, Sir. అధ్యక్షా, రాయలసీమలో ప్రత్యేకంగా నీటి ఒనరులులేవు కాబట్టి పరిశ్రమలు యెక్కువగా పెట్టాలని పరిశ్రమలు పెట్టడం ద్వారా అక్కడఉండే నిరుద్యోగసమస్య నివారణకు తోడ్పడుతుందని యిదివరకు సలహాలుయిచ్చాము. ఇప్పటికి ఆరకమైన పద్ధతిలో సూచనలు యేమాత్రం బడ్జెటులో కనిపించడం లేదు. రాయలసీమ క్యారను ల్యాండుగా ఉండిపోయేపరిస్థితిలో నిరుద్యోగం పెరిగిపోవడానికి అవకాశం ఉంటుంది. ఇకముందయినా రాయలసీమ అభివృద్ధికోసం ఆలోచించాలి. రాయలసీమ ప్రాంతంలో అధికంగా మినరల్సు దొరుకుతాయి, వాటిని పరిశోధన చేయించి పరిశ్రమలను పెట్టి పనిని కల్పించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఆహార సమస్య విషయంలో సరఫరా విషయంలో కూడా క్రితం సమావేశంలో మంత్రిగారు వాగ్దానంచేసినట్లు ఆములుజరపడం లేదు. రాయలసీమ ప్రాంతానికి యెక్కువ ఆహారం సరఫరా చేయాలి. ఆ border లో పెట్టిన check posts సక్రమముగా లేవు. ఒకకాలంలో ఒకగ్రామమునుంచి ఇంకొక గ్రామానికి ధాన్యమును తీసుకొనిపోయే అవకాశము లేకుండా మధ్యకొన్ని check posts వున్నవి. వాటివిషయములో తెల్పాము, వాటిపైన చర్యతీసుకోకుండా ఆ check posts మధ్యలో పెట్టారు border లోపెట్టి మరింత కట్టుదిట్టముగా అయినాసరే ఇతరరాష్ట్రాలకు ధాన్యము పోకుండా చేయవచ్చు. కానిరాష్ట్రములోవున్న ఒకకాలంలోని ఒక గ్రామమునుంచి ఇంకొక గ్రామానికి పోకుండా ఎన్నోచిక్కులు కల్గిస్తున్నాయి. వాటిని పరిశీలనచేసి న్యాయము చేకూర్చాలని కోరుతున్నాను. క్రితము సమావేశములో electricity ని subsidised rates తో రైతులకు ఇవ్వాలని

అన్నాము. ఆరేట్సువున్నా సంతోషపడే వారము. కాని డబ్బులేదు అనే సాకుతో యూనిట్ 8 పైసలు వున్నదానిని 12 పైసలకు పెంచారు. సుమారు 50.60 అడుగులలోతునుంచి నీటిని పరిస్థితిలో electricity ఎక్కువ ఖర్చు అయ్యే పరిస్థితివుంది. ఈరేట్సు పెంచడమువల్ల రాయలసీమ ప్రాంతపు రైతులకు చాలబాధలకు గురిఅయ్యే అవకాశమువుంది. వ్యవసాయరంగములో ప్రత్యేకముగా commercial crops కాకుండా అధికాహారోత్పత్తికి ఖర్చుపెట్టే వాటిల్లో పాతరేటునే వుంచి ఆహారధాన్యాలను అధికముగా పండించడానికి అవకాశము కల్పించాలని కోరుతున్నాను. ఇంతక్రితము బడ్జెటు తాత్కాలికముగా ఇచ్చినది అయినా ఇప్పుడు యిచ్చిన బడ్జెటును చూస్తే నిర్మాణాత్మకముగా ఒక్కొక్కరంగములోను ఖర్చుపెట్టిన పద్ధతి ఉత్పత్తి సాధనాలపైన ఉత్పత్తికోసము ఖర్చుపెట్టడానికంటె ఆపెట్టినరంగాన్ని నడిపించడానికివున్న staff పైన ఎక్కువఖర్చు పెట్టే పరిస్థితి కన్పిస్తున్నది. రెవెన్యూ పద్దును తీసుకొన్నప్పుడు రెవెన్యూద్వారా వచ్చేడబ్బు 11 కోట్ల చిల్లర అయినప్పుడు—ఈబడ్జెటులో దానిని blank గా వరిలి వేశారు. రెవెన్యూ ఎస్టాబ్లిష్‌మెంటు కొరకు ఖర్చు పెడుతున్నది 13 కోట్లచిల్లర అని అదే పద్దులో నేవుంది. ఈసంవత్సరం ఏమీ ఆదాయము లేనప్పుడు దానికి ఖర్చుపెట్టే పద్ధతిలో కాకుండా మరొకవిధంగా ఉద్యోగస్థులను ఉపయోగించు కొనడానికి ప్రయత్నము చేయాలి. తాలూకాలో రెండు ప్రభుత్వాలు పనిచేస్తూ వుంటాయి. Community development scheme ది ఒక ప్రభుత్వము అటు తాలూకాలేవేల్‌లో తాహశీల్దారుది ఒకప్రభుత్వము, ఇద్దరూ పనులు చేసేటప్పుడు అధికారాలలో వ్యత్యాసము ఘర్షణ జరుగుతాయి. ఒక పనిని ఇద్దరూ నిర్వహించేటప్పుడు సకాలములో సక్రమముగా జరిగే అవకాశములేదు. వృధాఖర్చు అవుతోంది. కాబట్టి దానిని పరిశీలనచేసి ఆఖర్చును తగ్గించి ప్రజోపయోగముగా వుండేడానికి ఖర్చుచేయాలని మనవి చేస్తున్నాను.

POINT OF INFORMATION

re : Donation of his eyes to the Eye Bank by the late Sri Mehdi Nawaz Jung and his funeral procession.

Mr. Speaker :- I may inform the House that the late Sri Mehdi Nawz Jung had donated his eyes to the Eye Bank during his life time. I may also inform the House that the funeral procession of Sri Mehdi Nawaz Jung has already started. The funeral procession will end at Darool Shaffa near Hyderabad Municipal Corporation for burial.

The House now stands adjourned and will meet again at 4 PM this afternoon.

The House then adjourned to till Four of the Clock.

The House re-assembled after lunch at Four of the clock.

[Mr. Deputy Speaker in the Chair.]

Government Motion.

re : AMENDMENT TO THE FIRST AND SECOND SCHEDULES TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT, 1963.

Mr. Deputy Speaker : I request the Chief Minister to move t he Government motion.

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to move :—

"That the following draft order which the Government propose to make in exercise of the powers conferred by Section 17 of the Andhre Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963) for the purpose of amending the first and second schedules to the Act be approved".

DRAFT MOTION

I rise to move that the following draft order which the Government propose to make in exercise of the powers conferred by section 17 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963), for the purpose of amending the First and Second Schedules to the Act, be approved.

DRAFT ORDER

In exercise of the powers conferred by section 17 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963), the Governor of Andhra Pradesh hereby makes the following amendments to the First and Second Schedules to the said Act.

AMENDMENTS

In the said Act,

I in the First Schedule, (1) for item 1, and the entries relating thereto the following shall be substituted, namely :-

(1)	(2) Rs. Ps.
"1. Motor cycles, including motor scooters and cycles with attachment for propelling the same by mechanical power not exceeding 406 kgs. in weight, unladen.	
(a) Bicycles below 350 c.c. if not used for drawing a trailer or side car.	18-00
(b) Bicycles below 350 c. c. if used for drawing a trailer or side car and bicycles of and above 350 c.c. whether used for drawing a trailer or a side car or not	24-00
(c) Tricycles	24-00"

2. In item 4,-

(i) in sub-item (iii)

(a) in clause (a), the brackets and the letter "(a)", and the word "seated" shall be omitted;

(b) clause (b) and the entries relating thereto shall be omitted;

(ii) in sub-item (iv)

(a) in clause (a), the brackets and the letter "(a)" and the word 'seated' shall be omitted;

(b) clause (b) and the entries relating thereto shall be omitted;

(3) for item 7 and the entries relating thereto, the following shall be substituted namely :-

"7.	Motor Vehicles other than those liable to tax under the foregoing provisions of this Schedule :	
(a)	weighing not more than 762 kgs. unladen	42-00
(b)	weighing more than 762 kgs. but not more than 1,524 kgs. unladen	60-00
(c)	weighing more than 1,524 kgs. but not more than 2,286 kgs. unladen	78-00
(d)	weighing more than 2,286 kgs. but not more than 3,048 kgs. unladen	96-00
(e)	weighing more than 3,048 kgs. unladen	120-00
(f)	Additional tax payable in respect of such vehicles used for drawing trailers—	
	(i) for each trailer not exceeding 1,016kgs. in weight unladen	24-00
	(ii) for each trailer exceeding 1,016 kgs. in weight unladen	48-00

Provided that two or more vehicles shall not be chargeable under this clause in respect of the same trailer"

II. In the second Schedule, for items 1 and 5 and the entries relating thereto, the following shall respectively be substituted, namely :-

(1)	(2)	(3)
" Motor cycles whether used for drawing a trailer or side car or not including motor scooters and cycles with attachment for propelling the same by mechanical power.	4-00	12-00
5. Motor Vehicles other than those liable to tax under the foregoing provisions of this Schedule.		
(a) weighing not more than 762 kgs. unladen	6-00	20-00
(b) weighing more than 762 kgs. but not more than 2,286 kgs. unladen	10-00	30-00

(c) weighing more than 2 286 kgs. unladen	14-00	42-00
(d) Additional tax payable in respect of such vehicles used for drawing trailers–		
(i) for each trailer not exceeding 1,016 kgs. in weight unladen	4-00	10-00
(ii) for each trailer exceeding 1,016 kgs. in weight unladen.	8-00	20-00

Provided that two or more vehicles shall not be chargeable under this clause in respect of the same trailer".

Sri Chowdary Satyanarayana (Pondur) :- On a point of Order Sir. నిన్న ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించి నేను తమార్పణ చెప్పుకొన్నట్లు ఆంధ్రప్రభలో వ్రాశారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- ఆ పేపర్ మీద ప్రివిలేజ్ మోషన్ వ్రాసి ఇస్తే సమాచారం తెలుసుకొందాము.

(శ్రీ సి. వి. కె రావు :- ముఖ్యమంత్రిగారు తీసుకువస్తున్న మోషన్ మన నియమాల ప్రకారం ప్రవేశపెట్టటానికి వీలులేదని నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లెయిజ్ చేస్తున్నాను. రూల్ 43 క్రింద పైప్‌లైన్ నిర్ధారణ చేయబడింది. ఈ నాడు మధ్యలో ముఖ్యమంత్రిగారు ఈ మోషన్ తీసుకు రావడానికి వీలులేదు. అంతేగాక మన రూల్స్‌లో పేజి 2లో 'ఇ' క్రింద ఇలా వుంది.

"Motion" means any subject-matter brought before the Assembly for consideration subject to these rules. రూల్ 95, పేజి 2లో ఇలా వుంది "Rule 95. Discussion on a matter of public interest by motion." "It shall raise substantially one definite issue". 95 (ఎ) క్రింద ఇది ఒక డెఫినెట్ ఇస్యూ కాదు. అనేక టాపిక్స్ వున్నాయి. తరువాత It shall be restricted to recent occurrence కాదు. బౌన్డ్ ముందు వీ ప్రతిపాదన తీసుకువచ్చినా మోషన్ క్రింద వస్తుంది. ఇంగ్లీషులో మోషన్ అంటాము. తెలుగులో ప్రతిపాదన అంటాము. అది మన బౌన్డ్ ముందుకు తీసుకువచ్చినవారు కొన్ని నియమాలకు బద్ధమై వుండాలి. ఆ నియమాలు దీనికి వర్తించడంలేదు.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఇది money bill క్రిందకు వస్తుంది. డబ్బుకు సంబంధించినది. ప్రజలపై వన్నులు వేస్తున్నారు ఇది బిల్లుకాదు. Motion కాదు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయించిన హద్దులు దాటి పోయింది. కనుక దీనిపై చర్చించడానికి వీలులేదని నా point of order .

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది ఎట్లా మోషన్ కాదు ? స్పీకర్ గారు admit చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—స్పీకర్ admit చేశారు. ఏ రూలు క్రింద చేశారని అని అడుగుతున్నారా ?

Sri K. Brahmananda Reddy:— It shall raise substantially one definite issue. The one definite issue is the raising of tax.

Sri C. V. K. Rao :— He is raising a number of taxes on a number of vehicles. Therefore, it is not one issue. If he raises tax only on scooters, I can understand.

Sri K. Brahmananda Reddy:—The Subject-matter is the same. The subject-matter is entry 57 of Seventh Schedule, List II, Taxes on Vehicles.

Sri C. V. K. Rao : With due respect, I request the hon. Chief Minister to refer to Chapter XV dealing with motions, Rules 95 and 96.

Sri K. Brahmananda Reddy —: Under Section 17, sub-section (1), Government may, by order, amend the schedules. Under sub-section (2), a draft of any order proposed to be made under sub-section (1) shall be laid on the Table of the Legislative Assembly of the State and the order shall not be made, unless the Assembly approves the draft either without any modification or addition or with any modification or addition, and upon such approval, the order may be made in the form in which it has been so approved, and such order, on being so made, shall be published in the Andhra Pradesh Gazette. It relates to one item only, that is, entry 57 in 7th Schedule List II. దీనికి ఏ మాత్రం ఆక్షేపణ ఉండకూడదు.

(శ్రీ) సి. వి. కె. రావు :— నా ఉద్దేశ్యంలో ముఖ్యమంత్రి గారు (subvert) చేస్తున్నారు. ఇదిగతములో Pass చేసిన Act, మన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ రూల్సు ప్రకారం ఏదో ఒక రూలు క్రింద రావాలి.

Sir, Under Article 208 of the Constitution, we framed Rules of procedure to regulate the conduct of business in the Legislative Assembly. We must go by these rules only and we cannot violate these rules.

Mr. Deputy Speaker:— It is an enabling provision.

Sri K. Brahmananda Reddy:— I raise a point of order; on the point of order, I would say that once the Speaker has admitted the motion, the question of admissiblity does not arise.

Sri C. V. K. Rao:— That you have to decide, Sir. Is it fair for the Leader of the House to interrupt me. This is the place of the Speaker to decide.

Mr. Deputy Speaker:— Under Section 96-B. the Speaker shall decide on the admissibility of a motion and may disallow any motion or a part thereof: The Speaker has allowed it.

Sri C. V. K. Rao:—The whole question is, is this a 'motion', as defined under our Rules.? I shall also submit certain amendments to the same, Sir

Mr. Deputy Speaker:— Notice of amendment shall be given in writing, not by way of a motion.

Sri C. V. K. Rao:— Rule 95 refers to discussion on a matter o public interest by motion. He says it is a matter of public interesn But it is only a matter of interest for the Treasury Benches.

(Sri V. B. Raju rose in his seat)

Sri C. V. K. Rao:— The whole question is, Government comes before the House for taxing people with heavy amounts. They cannot violate the rules and at the same time put a burden on the people. So, representing a section of the House in this House, I consider that the motion brought by the Chief Minister is not a motion.

Mr. Deputy Speaker:— The contention of the hon. Member is that it is not a matter of public interest.

Sri C. V. K. Rao:— Yes, Sir. Secondly, notice of motion, he has given. I do not question. But Rule 96-A refers to conditions of admissibility of a motion.

Mr. Deputy Speaker:— When the Speaker has allowed the motion, the question of admissibility does not arise now.

Sri C. V. K. Rao:— But, Sir, it does not debar me from raising it.

Mr. Deputy Speaker:— He cannot question the Speaker's authority to admit.

